ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఆగస్టు 27, 2025 | సంపుటి - 21 | సంచిక 343 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలుశిక్ష

### ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజా రమణి తీర్పు వెలువరించారు. 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2లో..

## సెలవు..

వినాయక చవితి పర్వదినం సందర్భంగా నేడు నినాదం కార్యాలయానికి సెలవు. కావున గురువారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం












పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు, నినాదం కుటుంబ సభ్యులకు
వినాయక చవితి పర్వదిన
శుభాకాంక్షలు..

- ఎడిటర్, నినాదం

## స్థానిక ఎన్నికలపై

# కసరత్తు

- ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్
- 28లోపు ముసాయిదా జాబితా ప్రకటన

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 2



## బీహార్‌లో రాహుల్
## ఓటర్ అధికార యాత్ర

### పాల్గొన్న సీఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు

**పాట్నా, నినాదం:**

బీహార్‌లోని సుపాల్‌లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో మంగళవారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు.

### మసీదుల్లో ప్రార్థనలు చేస్తూ
## ఓట్లడిగే బిచ్చగాళ్లు మీరే



- హిందువుల వల్లే భారీ మెజార్టీతో గెలిచా
- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్నరు..
- ధర్మ పరిరక్షణ కోసం పోరాడే పార్టీ బీజేపి
- వార్డు సభ్యుడిగా కూడా గెలవలేని మహేశ్‌గౌడ్
- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- పీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్ 2

## అక్రమార్జనపై ఉద్యోగుల మక్కువ

- ఏసీబీ కేసులకు చిక్కని వారెందరో
- పట్టుబడుతున్నా కానరాని మార్పు


**హైదరాబాద్, నినాదం:**

ప్రభుత్వ శాఖల్లో అవినీతి వేళ్లానుకుంది. రెవెన్యూశాఖలో పాసుపుస్తకాలు మొదలుకొని ఇతర అన్ని సేవలకు ఉద్యోగులు, అధికారులు లంచం తీసుకుంటున్నారని ఎంతోమంది బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవలి కాలంలో తెలంగాణలో దాడులు పెరిగాయి. ఫిర్యాదు రావడమే ఆలస్యం ..ఎసిబి స్పందించి వలపన్నుతోంది.











# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

**పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు**

**పాట్నా, నినాదం:**

బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

# 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ

## కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించి నట్లు– తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు– నిర్వహించే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

# పోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

**హత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలుశిక్ష**


**నల్గొండ, నినాదం:**

బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు. పదేండ్ల పాటు– సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్ ఛార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు– రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

ఆ క్రమంలో నోటిపై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడిరచింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మధ్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ– జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ–లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండిరగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ–. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ– ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

# ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి




## తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం

## వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు

## గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ

**గాంధీనగర్, నినాదం:**

భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు– విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పూర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ–విటారా తో పాటు– హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ–విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తోషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ–విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తోషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడిరచారు. మారుతీ సుజుకీ ఇ–విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61 ఔెఠ బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ–విటారా తయారీకి రూ.2,100 కోట్లు– వెచ్చించినట్లు– మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు– తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు– వివరించారు. ప్రతి 5–10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు–లోకి తేనున్నట్లు– చెప్పారు.

# కాశ్మీర్‌లో మరోమారు భారీ వర్షాలు

## క్లౌడ్ బరస్ట్‌తో నలుగురు మృతి

## వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

## కొండచరియలు విరిగి ఐదుగురు దుర్మరణం

**శ్రీనగర్, నినాదం:**

జమ్మూకశ్మీర్ ను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. స్థానికంగా ఆకస్మిక వరదలు విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే డోడా జిల్లాలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా నలుగురు మృతి చెందారు. కరువా, కిశ్త్‌వాడ్‌లోనూ ఇటువంటి విపత్తులు సంభవించాయి. జమ్మూ రీజియన్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. కరువా, సాంబా, డోడా, జమ్మూ, రాంబన్, కిశ్త్‌వాడ్ జిల్లాల పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్కర వాతావరణ పరిస్థితుల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలకు తోడు రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్, కేలా మోర్, బ్యాటరీ చెష్మా వద్ద కొండచరియలు విరిగిపడటంతో.. ముందు జాగ్రత్త చర్యగా జమ్మూ–శ్రీనగర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నిలిపేశారు. వరదల ధాటికి కిశ్త్‌వాడ్, డొడా, రాజౌరీ జిల్లాల్లో పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. చీనాబ్, తావి, రావి తదితర నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఈ నెల 27వరకు క్లౌడ్ బరస్ట్‌లు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాల్లో సహాయక బృందాలను అప్రమత్తం చేసినట్లు– తెలిపారు. జమ్మూకశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంగలు పొంగుతున్నాయి. తావి, రావి వంటి ప్రధాన నదులు ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. దోడా జిల్లాలో మంగళవారం నాడు మెరుపు వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పదికి పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. జమ్మూలోని కథువా, సాంబ, దోడా, జమ్మూ, రాంబాన్, కిష్ట్వార్ జిల్లాలతో సహా పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. కథువా జిల్లాలో గత 24 గంటల్లో అత్యధికంగా 155.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దోడాలోని బదెర్వాహ్‌లో 99.9 మి.మీ., జమ్మూలో 81.5 మి.మీ., కాత్రాలో 68.9 మి.మీ. వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది.



ఎత్తైన ప్రాంతాల్లో క్రౌడ్‌బరస్ట్‌లు, మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కశ్మీర్‌లోని సదరన్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతుండగా, జీలం నదిలో ప్రవాహం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఫ్లడ్ అలర్ట్ ప్రకటించలేదు. సెంట్రల్ కశ్మీర్‌లో చెదురుమదురు వర్షాలు పడుతుండగా, నార్త్ కశ్మీర్‌లో ఓ మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పలు నదుల్లో నీటిమట్టం పెరుగుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. హెల్ప్‌లైన్ మెంబర్లను జారీ చేసింది.

## వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

భారీ వర్షాలు మాతా వైష్ణోదేవి యాత్రకు ఆటంకంగా నిలిచాయి. సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వైష్ణోదేవి యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. తొలుత తీవ్రమైన వర్షపాతం కారణంగా హిమకోటి మార్గాన్ని మూసివేశారని, వాతావరణ పరిస్థితిలో మార్పులేకపోవడంతో కొద్ది గంటల సేపు యాత్రను సస్పెండ్ చేయాలని శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ బోర్డు నిర్ణయించిందని అధికారులు తెలిపారు. జమ్మూకశ్మీర్ రాష్ట్రంపై వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్రంగా కష్టాలు పడుతున్నారు. మంగళవారం కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడు తున్నాయి. ప్రసిద్ధ వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గంలోనూ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా.. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు

# గవర్నర్లకు విచక్షణాధికారం

## ఆర్థిక బిల్లులను కూడా అడ్డుకోవచ్చు

## ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

**న్యూఢిల్లీ, నినాదం:**



గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడిరది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# అక్రమార్జనపై ఉద్యోగుల మక్కువ

## ఎసిబి కేసులకు చిక్కని వారెందరో

## పట్టుబడుతున్నా కానరాని మార్పు

**హైదరాబాద్, నినాదం:**

ప్రభుత్వ శాఖల్లో అవినీతి వేళ్లానుకుంది. రెవెన్యూశాఖలో పాసుపుస్తకాలు మొదలు కొని ఇతర అన్ని సేవలకు ఉద్యోగులు, అధికారులు లంచం తీసుకుంటున్నారని ఎంతోమంది బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవలి కాలంలో తెలంగాణలో దాడులు పెరిగాయి. ఫిర్యాదు రావడమే ఆలస్యం ..ఎసిబి స్పందించి వల పన్నుతోంది. ఎందరో చిక్కుతున్నారు. మరెందరో తప్పించుకుంటున్నారు. ప్రజల పన్నులతో జీతాలు పొందుతున్న ఉద్యోగులు ప్రజలకు పనులు చేసి పెట్టకుండా లంచాలు మేస్తున్నారు. రెరా అధికారి బాలకృష్ణ మొదలు అనేకమంది పట్టుబడ్డారు. నీటిపారుదల శాఖలో తిమింగలాలు పట్టుబడ్డాయి. వందలకోట్లు అప్పనంగా సంపాదించినా నాయకులు, ఉద్యోగులు అక్రమాస్తులపై మక్కువ వదలడంలేదు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా ఎసిబి కేసులు నిత్యం నమోదవుతూనే ఉన్నాయి. రాజకీయ నాయకులు, అధికారులు బినామీల పేరుతో ఆస్తులు కూడగడుతున్నారు. పాలకులు, ఉన్నతాధికారులు ఈ విషయాలను పెద్దగా పట్టించుకోక పోవడం గమనార్హం. రాజకీయ నాయకులు కూడా ఆస్తుల వివరాలు ప్రకటించాల్సి ఉన్నా కొందరు మాత్రమే వెల్లడిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ నాయకులు వారితోపాటు వారి కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలు నామినేషన్ సమయంలో అఫిడవిట్‌లో వివరించాల్సి ఉంటుంది. పలు పార్టీల్లో ఉన్న కొందరు రాజకీయ నేతలు ప్రజాప్రతినిధులు ఎన్నికైన తర్వాత అక్రమార్జనతో కోట్లకు పడుగలెత్తారు. గుత్తేదారుల నుంచి పర్సెంటేజీలు మొదలుకొని ప్రభుత్వ, ఆస్తులను ఆక్రమించుకొనే వరకు మరీ అక్రమ సంపాదనకు తెగబడుతున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి రిజిస్ట్రేషన్‌కు మామూళ్లు వసూలు చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇది నిజమని తెలిసినా వారిని ఎవరూ అడ్డుకోవడం లేదు. నిషేధిత ఆస్తులు సైతం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి కొందరు కోట్లు సంపాదించిన ఉదంతాలు ఉన్నాయి. ఈ శాఖలో ఉద్యోగుల బదిలీల్లోనూ అక్రమాలకు పాల్పడిన ఉదంతం మనకు తెలిసిందే. నీటిపారుదలశాఖ, రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, నగర పాలకసంస్థ, పురపాలకలు, విద్యుత్‌శాఖ పరిధిలో జరిగే ప్రతి పనుల్లో అధికారులు, ఉన్నతాధికారులు, నేతలకు పర్సెంటేజీలు అందుతాయనేది బహిరంగ రహస్యమే. పోలీసుశాఖ లో నెలసరి మద్యం మామూళ్లు, కేసుల వ్యవహారాల్లో వసూళ్ల దందా మామూలై పోయిందని బాధితులు వాపోతున్నారు. ఇలా ప్రతిశాఖలోనూ అవినీతి, అక్రమాల పలు పంథాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు, ఉన్నతాధికారులు కోట్లకు కోట్లు సంపాదిస్తున్నారు. అక్రమాస్తులు కూడగడితే శిక్ష తప్పదని కోర్టు మరోమారు రుజువు చేసినా అక్రమార్కులు తమ చేతులు తడపనిదే పనులు చేయడం లేదు. మద్య నిషేధ, అబ్కారీశాఖలో కానిస్టేబుళ్లు మొదలు కొని ఉన్నతాధికారుల వరకు నెలసరి మామూళ్లు పుచ్చుకుంటున్నారు. అక్రమార్కులు ఎంతటి వారైనా శిక్ష తప్పదని రుజువు చేస్తున్నా ఉద్యోగుల తీరు మారడం లేదు. ఇకపోతే నాయకులు కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడుతున్నారు. ఇలా అక్రమంగా సంపాదించే ప్రతిఒక్కరూ ఆలోచించాల్సిన తరుణమిది. ఇలా అక్రమాస్తుల కేసుల్లో పట్టుబడిన వారు ప్రతి జిల్లాలోనూ ఉన్నారు. వీరి కేసులు ప్రస్తుతం న్యాయస్థానాల పరిధుల్లో ఉన్నాయి. ప్రసుతం కేసులన్నీ కోర్టు విచారణలో ఉన్నాయి. పలువురు అవినీతి ఉన్నతాధికారుల పైన గతంలోనూ కేసులు నమోదయ్యాయి. అయితే అక్రమాస్తుల సంపాదనకు నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. నిబంధనలు పాటించకుండా స్థిర,చరాస్తులు కొన్నట్లయితే అక్రమ ఆస్తులుగా పరిగణిస్తారు. అయితే ప్రభుత్వ ఉద్యోగంలో చేరేటప్పుడు ఎవరూ స్థిర, చరాస్తుల వివరాలు ఇవ్వడం లేదు. కొత్తగా సంపాదించిన ఆస్తుల వివరాలు ఏ ఉద్యోగి వెల్లడిరచడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల్లో ఆన్‌లైన్ విధానం అమలు పరచడం ద్వారా అవినీతి తగ్గించే యత్నం చేస్తోంది. అయితే ఎంతవరకు సత్ఫలితం ఇస్తుందో చూడాలి.

# మసీదుల్లో ప్రార్థనలు చేస్తూ ఓట్లడిగే బిచ్చగాళ్లు మీరే

**హిందువుల వల్లే భారీ మెజార్టీతో గెలిచా**

**పీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్**

**కరీంనగర్, ఆగస్టు 26(నినాదం):**

దొంగ ఓట్లతో బీజేపీ నేతలు గెలిచారంటూ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టండి. ఆ దొంగ ఓట్లను తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికల్లో వెళ్లండి. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. దీనికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమా 'అంటూ సవాల్ విసిరారు. పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల 25 వేల భారీ మెజారిటీతో గెలిపిస్తే దొంగ ఓట్లంటూ కరీంనగర్ ప్రజలను కాంగ్రెస్ అవమానిస్తోందని మండిపడ్డారు. ఈ దేశంలో 20 నెలల పాలనలో పంచాయతీలకు నయాపైసా ఇయ్యని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమేనని విమర్శించారు. పంచాయతీలకు అప్పుడైనా, ఇప్పుడైనా నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. ఆ కేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించుకుంటున్నారే తప్ప ఎన్నికలు జరపాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేనేలేదని అన్నారు. కరీంనగర్ వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మీడియా ప్రతినిధులు కలిసి మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా స్పందిస్తూ మహేశ్ గౌడ్ పైనా, కాంగ్రెస్ నేతలపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహేశ్ గౌడ్ పై నాకు వ్యక్తిగత కక్ష లేదు. ఆయన ఏం మాట్లాడారో ఆయనకే తెలియనట్లుంది. ఒక్కసారైనా వార్డు మెంబర్ గానో, ప్రజాప్రతినిధిగానో గెలిచి ఉంటే ఓట్ల చోరీ సంగతి తెలిసేది. ఆయన ఒక్కసారి కూడా వార్డు మెంబర్ గా కూడా గెలవని వ్యక్తి. ఓట్ల చోరీ సంగతి ఆయనకేం తెలుసు కరీంనగర్ లో ఒక ఓటు వేసి జగిత్యాలలో మరో ఓటు చొప్పదండిలో ఇంకో ఓటు వేయడం సాధ్యమైతదా? ఆయన ఎట్లా మాట్లాడతారు. నన్ను కరీంనగర్ ప్రజలు 2 లక్షల 25 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించారు. ఆయనేమో దొంగ ఓట్లతో గెలిచారని చెప్పి కరీంనగర్ ప్రజలను అవమానిస్తున్నారు. నేను సవాల్ చేస్తున్నా. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా. దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టి వాటిని తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్దాం. ఒకవేళ కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. కాంగ్రెస్ నేతలు ఊళ్లలోకి పోతే రాళ్లతో కొట్టేంత కోపంతో జనం ఉన్నారు. మహేశ్ గౌడ్ ను చూస్తే గజిని సినిమా గుర్తుకొస్తుంది. హీరోకు 15 నిమిషాలకు మించి ఏదీ గుర్తుండదు. మహేశ్ గౌడ్ కూడా గజనీ లెక్క తయారైండు. ఆయనే నన్ను బీసీ అన్నడు. బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి



తొలగించారని మాట్లాడిండు. ఇప్పుడు మళ్లీ ఆయనే నన్ను దేశ్ ముఖ్ అని అంటున్నడు. ఆయన ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బీసీ అంటూ బీసీ నాయకుడినే విమర్శిస్తారు. బీసీ రిజర్వేషన్ల అని చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తారు. బీసీని ఉప రాష్ట్రపతి చేస్తే ఆయనను ఓడగొట్టాలని చూస్తరు. ఓడిపోతారని తెలిసి రెడ్డి అభ్యర్థిని ఉపరాష్ట్రపతి బరిలో దింపుతున్నారు. చివరకు ఆ సామాజికవర్గం వాళ్లు కూడా కాంగ్రెస్ ను తిడుతున్నరు.కరీంనగర్ లో చాలా మంది మైనారిటీ ఇండ్లలో వందల కొద్ది దొంగ ఓట్లున్నాయి. వాటిని తొలగించాలని మాజీ మేయర్ సునీల్ రావు ఫిర్యాదు చేశారు. మైనారిటీ ఓట్లు ఏ పార్టీలకు పడతాయో మీకు తెలుసు. ఆ దొంగ ఓట్లు వేసుకున్నా గెలవలేకపోయిన పార్టీ కాంగ్రెస్. దొంగ ఓట్లతో గెలవాలనుకుంటే 8 ఎంపీ సీట్లు మాత్రమే బీజేపీ ఎందుకు గెలుస్తుంది. మొత్తం ఎంపీ స్థానాలను గెలుచుకునే వాళ్లం కదా కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎట్లా అధికారంలోకి వస్తుంది గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 8 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి నేను దొంగ ఓట్లతో గెలిచి ఉంటే ఎన్నికలైపోయిన వెంటనే ఎలక్షన్ కమిషన్ కు ఎందుకు ఫిర్యాదు చేయలేదు ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడితే ఎట్లా నాకు తెలిసినంత వరకు ఆయనకు మహేశ్ గౌడ్ భద్రత ఇవ్వడం లేదట. బండి సంజయ్ ను తిడితే బీజేపీ నాయకులు ధర్నాలు చేసి అడ్డుకుంటారు. ఆందోళనలు చేస్తారు కాబట్టి అప్పుడైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనకు భద్రతను పెంచుతుందనే ఉద్దేశంతోనే ఆయన మాట్లాడినట్లు కన్పిస్తోందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు
# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 26 (నినాదం) :** ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల 3 కేసులు నమోదైన నేపథ్యంలో సంబంధిత ప్రాంతాల్లో యాంటీ లార్వా ఇతర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. రాట్ పరీక్షలను నిర్వహించి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. డెంగ్యూ కు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీల సంఖ్య పెంచాలని సిబ్బందిని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**సంస్కృతి సాంప్రదాయాలను పండుగ విశిష్టతలను చిన్నారులకు అవగాహన**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ టి వి ఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీ, సత్యసాయి విద్యానికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ పాఠశాలల్లో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండుగల విశిష్టతలను, భారతీయ సంప్రదాయ సంస్కృతులను గురించి బాల్యం నుండే విద్యార్థులకు తెలియజేయడం టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రత్యేకత. వినాయక చవితి ప్రాముఖ్యతను, మన పండుగల విశిష్టతలను, సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే విధంగా వినాయక చవితి పండగ ఏర్పాట్లు చేసి బొజ్జ గణపయ్యకు ఇష్టమైన పండ్లు, ఉండ్రాళ్ళు, పాయసం వంటి నైవేద్యాలను గణపతికి సమర్పించి పూజించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయరాజ్, అధ్యాపక బృందం నర్సరీ విద్యార్థులు యూకేజీ చదివే చిన్నారులు పాల్గొని ఆనందించారు. అనంతరం టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డిలు వినాయక చతుర్థి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



HFS Hiranandani Financial Services

హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, డలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారిమన్ పాయింట్, ముంబయి-400021. [illegible] ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, ఫోన్ నెం. (022) 25763623. CIN No.: U65999MH2017PTC291060

**స్వాధీనతా ప్రకటన**

రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు) అనుబంధం-IV

[illegible]


| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనపు తేది |
|---|---|---|---|---|
| 1. | LAN: 4375034101012973 [illegible] క్ర.సం. 1, 2, 3 & 4 కొరకు చిరునామా: ప్లాట్ నంబర్ 8-13-8/9/పి మరియు 8-13-8/11, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, రాజేంద్ర నగర్, కెవి రంగారెడ్డి, తెలంగాణ-500077 మరియు క్ర.సం. 1, 2 & 3 కొరకు ఇ.నెం. 8-12-182/ఏ, కస్తూరి నివాస్, రాజేంద్ర నగర్, టిఎన్‌జిఓస్ కాలనీ, కె వి రంగారెడ్డి, తెలంగాణ- 500077 మరియు క్ర.సం. 4 కొరకు ప్లాట్ నెం. 180, గణేష్ నగర్, కాటేదాన్, రాజేంద్రనగర్, హైదరాబాద్, తెలంగాణ-500005. | [illegible] 56.01 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 182/ఏ/భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 182/ఏ, దక్షిణం: ప్లాట్ నెం. 182/ఏ, తూర్పు: ప్లాట్ నెం. 178, పడమర: ప్లాట్ నెం. 182/ఏ/పి మరియు 20' వెడల్పు రోడ్డు. వీటితో పాటు శాశ్వతముగా భూమిపై అటాచ్‌చేసిన ఏవైనాగాని లేదా ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్మాణములతో అటాచ్‌చేసిన ఏవైనాగాని అదనము. | 18.06.2025 రూ. 33,18,006/- [illegible] లక్షల పద్దెనిమిది వేల ఆరు మాత్రమే) | 23.08.2025. |

ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ
తేది: 27.08.2025
సం/-
హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

# మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 26 (నినాదం) :** మట్టిని దేవునిగా చేద్దాం, భక్తిని పూజగా అర్పిద్దామని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల భవన మూలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకొనేందుకు మట్టి గణపతులనే పూజిద్దాం అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని నిర్మూలించే దిశగా మట్టిచే చేయబడ్డ గణనాథులను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వినాయక చవితికి జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజకు వినియోగించుకోవాలని,



పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రజలకు ఈ భాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సమన్వయంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని, కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయకులను వినియోగించాలని అన్నారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకున్నట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎం వెంకట నర్సయ్య, ఏ ఇ ఎస్. ఆర్. మహేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రాణాలకు హాని ఉంది

**ఉరి తీయండి తల్లి తండ్రుల ఆవేదన**

**వికారాబాద్, ఆగస్టు 26 (నినాదం) :** ప్రేమించి పెద్దలను ఎదురించి ప్రేమ వివాహం చేసుకుని అభం శుభం తెలియని ఆడపడుచును అతికీ రాతకంగా హత్య చేసి మూడు ముక్కలుగా దేహాన్ని రంపంతో విడదీసి పారేసిన ఘటన యావత్ సమాజాన్ని ఉలిక్కి పాటుకు గురి చేసిన విషయం విధితమే. వికారాబాద్ జిల్లా పరిధిలో ని కామారెడ్డి గ్రామానికి చెందిన ఆడపడుచు స్వాతి (22) అదే గ్రామానికి చెందిన సామాల. మహేందర్ రెడ్డి (27) లు ప్రేమించుకుని జనవరి 20 ఆర్యా సమాజ్ లో ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు కూడ పెళ్ళి చేసి కొన్నాళ్ళు ఇంట్లో పెట్టుకున్నారు. అప్పటి నుండే స్వాతికి నరకం చూపండం మొదలైయిందని దీన్ని బట్టి ఆలోచిస్తే ఈ హత్య కు కుటుంబం మొత్తం ముందుగానే ప్రణాళిక రచించినట్లు అర్థమవుతుందని తల్లి తండ్రులు చెప్పారు. గతంలో కూడ ఆతహత్యకు ప్రేరేపించాడని ముందుగా నీటి గుంటలో పడాలాని, నేను తర్వాత పడి ఆత్మ హత్య చేసుకుందామని పుర్మాయించిచాడని వారు తెలిపారు విషయాన్ని పసిగట్టిన స్వాతి పారిపోవడంతో గండం గడిచిందని వారన్నారు. ఈ విధంగా ఎప్పటికప్పుడు స్వాతిని కాదతేర్చే ఎత్తుగడలు కొనసాగించి చివరకు అతి కిరాతకంగా నరికి చంపాడాని గారాల బిడ్డ మొహం చూడకుండా చేసిన నరరూప రాక్షాసుడిని బహిరంగంగా ఉరి తీయాల ని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ హత్య వెనకాల కటుంబ సభ్యులు, కొందరు బంధువుల హస్తం ఉన్నదని వారు ఆరోపించారు. అందరు కలిసి నమ్మించి తన బిడ్డను బలి తీసుకున్నారని శిక్ష ప్రతి ఒక్కరు అనిభవించాలని, స్వాతి హత్య చేసిన నరుపా రాక్షసుడు మహేందర్ రెడ్డి, తమ చిన్న కూతురును కూడ ట్రాప్ చేయాలని చూశాడని ఆమె స్నేహితుల సూచనతో తప్పించుకున్నదని చెప్పారు. ఇంతటి గోర పాపానిన్ని మూటకట్టుకున్న మానవ మృగాన్ని బతకనస్తే మరిన్ని ప్రాణాలకు ముప్పు తప్పదని కఠినంగా శిక్షించాలని ఉరి తీసి తమ కూతురు ఆత్మకు శాంతి చేకూర్చాలని తల్లీ తండ్రులు ప్రభుత్వాని న్యాయస్థానలను కోరుతున్నట్లు చెప్పారు.



**బాధిత కుటుంబానికి మద్దతు తెలిపిన దళిత సంఘాలు..**

స్వాతి హత్య పట్ల సపంధించిన నవాబుపేట మండల దళిత సంఘాలు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారు మాట్లాడుతూ మూడు రోజులుగా హత్యకు గురైన కుటుంబ సభ్యుల అర్థనాదాలు వర్ణనాతీత మై హృదయవిధారకమైన మిన్నంటే రోధనలు ఆడపిల్ల కన్న తల్లీ తండ్రుల కంటి మీద కునుకు లేకుండా చేశాయని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని వారు స్పష్టం చేశారు. బాధిత సామాజిక వర్గం వారు కూడ స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో కూడ ఓ దళిత బిడ్డ ఉసురు తీసిన ఘటన కూడ ఉన్నదని మానవత్వం మరిచిన మృగాలకు తగిన గుంపాఠం చెప్పాలని ఉరి తీయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు చంద్రశేఖర్, ఆనందం, జాన్, శివరాజు, రత్నం శ్యాంరావు, లక్ష్మణ్, పర్మయ్య, మాణిక్యం బిసి నాయకుడు మోహన చారీ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI
O.S.NO. 595 OF 2025

Between:
Lucky Rama Reddy and 2 others ...Plaintiffs
The Tahsildar, Uppal Mandal and others .... Defendants

To,
All Concerned

AND

Please take notice that the Plaintiffs herein have filed the above suit for declaration to declare them as the legal heirs of Late. Lucky Sripal Reddy for all that the open land bearing Plot No. 35/A northern part, admeasuring 183 Sq.yards or 152.98 Sq. Meter in Sy.No.32, Situated at Ward No.1, Block No.7, Jai Santosh Nagar, Habsiguda, Under GHMC Uppal Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District., and bounded by: NORTH: Plot No. 34, SOUTH: Plot No. 35/A, Southern Part, EAST: Plot No. 32 & Road, WEST: Neighbour's land., before the Hon'ble Principal Senior Civil Judge, Medchal-Malkajgiri District at Malkajgiri to declare them as legal heirs of the deceased Late. Lucky Sripal Reddy.
Therefore, the General Public are hereby informed that if any person or persons have got any objection or interest should appear and file the same before the above said Hon'ble Court on 06-10-2025 at 10:30AM through counsel or in person failing which the matter will decided on merits.

(BY ORDER OF THE COURT)
M. RAVI PRAKASH REDDY
Advocate
M/S. KOTA LAW ASSOCIATES
H.No. 40-254/1/1, Raghavendra Nagar, Moula-Ali, Hyderabad-40.
Cell No. 93980 41912.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

బషీర్‌బాగ్ బ్రాంచ్, 3-5-822 మరియు 3-5-822/బి, గ్రౌండ్ ఫ్లోర్, బషీర్‌బాగ్ మండి కింగ్ కోఠి మెయిర్ రోడ్, పిజి కాలేజ్ ఆఫ్ లా ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్-500063, టెలి: 040-23234673, 23237370, 23233508.
ఇ-మెయిల్: Bashirbagh.telangana@bankofindia.co.in

**స్వాధీనతా నోటీసు**
**రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: 09.06.2025 ప్రకారము రుణగ్రహీత/తనఖాదారు శ్రీ డా॥ యాదగిరి రెడ్డి వడ్డే, ఫ్లాట్ నెం. 104, 1వ అంతస్తు, సౌందర్య సదన్, ప్లాట్ నెం. 71 భాగము, సర్వే నెం. 66/3, డి.నెం. 3-11-331/2/104, శ్రీనివాస కాలనీ, మన్సూరాబాద్ (గ్రా॥), వార్డు నెం. 3, బ్లాక్ నెం. 8, సరూర్‌నగర్ (మం॥), రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500074, ఫ్లాట్ నెం. 169, 2వ అంతస్తు, శ్రీనివాస నగర్ కాలనీ, సరూర్‌నగర్, చింతలకుంట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500074, ఫోన్: 8341404474 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం రూ. 43,50,478.43 + నెలవారి వాయిదాలతో సాలుకు 9.70% వంతున చక్రవడ్డీతో దానిపై 10.05.2025 నుండి లెక్కించని వడ్డీ మరియు రుణగ్రహీత/తనఖాదారుచే తిరిగి చెల్లింపు వరకు బ్యాంకుచే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
సదరు రుణగ్రహీత/తనఖాదారు రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు 21 ఆగస్టు 2025న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/తనఖాదారును మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెందవలసిన బకాయి మొత్తము రూ. 43,50,478.43 + నెలవారి వాయిదాలతో సాలుకు 9.70% వంతున చక్రవడ్డీతో దానిపై 10.05.2025 నుండి లెక్కించని వడ్డీ మరియు రుణగ్రహీత/తనఖాదారుచే తిరిగి చెల్లింపు వరకు బ్యాంకుచే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 నందలి ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను/తనఖాదారులను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**
జిహెచ్‌ఎంసి క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, మన్సూరాబాద్ గ్రా॥, శ్రీనివాస కాలనీ వద్ద సర్వే నెం. 66/3లోని ప్లాట్ నెం. 71 భాగములోని 450 చ॥గ॥లలో 35.00 చ॥గ॥లు లేదా 29.26 చ॥మీ॥ల అవిభాజ్యవాటాతో కలిపి "సౌందర్య సదన్"లోని 810.00 చ॥అ॥ల (కామన్ ఏరియాలు, బాల్కనీలు మరియు కార్ పార్కింగ్‌తో కలుపుకొని) ప్లింత్ ఏరియా గల మొదటి అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 104 గల ఇంటి నెం. 3-11-331/2/104 (పిటిఐ నెం. 1030308086) యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 71 (దక్షిణ భాగము), తూర్పు: ప్లాట్ నెం. 5, పడమర: 30' వెడల్పు రోడ్డు. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 104 కొరకు సరిహద్దులు: ఉత్తరం: స్టైయిర్‌కేస్ మరియు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఫ్లాట్ నెం. 103, పడమర: ఖాళీ ప్రదేశం.
సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4830/2023 తేది: 11.08.2023, రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ సరూర్‌నగర్ వద్ద రిజిస్టర్డ్ చేయబడింది. EQM : 22.08.2023, MOD డాక్యుమెంట్ నెం. 5063/2023 తేది: 22.08.2023, ఎస్ఆర్ఓ సరూర్‌నగర్

తేది: 21.08.2025,
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ ఇండియా

# పేద ప్రజలపై భారంగా మారిన అధిక ఆస్తిపన్ను

**జంట సర్కిల్‌లో పక్క కమిషనర్లకు ప్రజల ఇబ్బందులు వివరిస్తున్న ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ కుత్బు ల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లను పిలిపించుకొని పేద ప్రజలపై ఆస్తిపన్ను రూపంలో ఆర్థిక భారాన్ని మోపవద్దని సూచించారు. జంట సర్కిళ్ల పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ వంటి బస్తీలు, స్లమ్ములు, 60 గజాల గృహవాసాలు ఉన్న పేద ప్రజానికం నివసించే ప్రాంతాల్లో గత మూడు సంవత్సరాల ఆస్తిపన్ను వసూళ్లు, పన్నుపై విధించిన పెనాల్టీలను రద్దు చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఎన్‌టిఆర్ నగర్ వంటి కాలనీల్లో ఇళ్లు చాలాకాలం క్రితమే నిర్మించబడ్డాయని, ప్రస్తుతం అక్కడ నివసిస్తున్న వారు పేద ప్రజలని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి పేద ప్రజలపై అధిక ఆస్తిపన్ను, పెనాల్టీల రూపంలో భారాన్ని మోపడం అన్యాయం అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుని వెంటనే తగిన చర్యలు తీసుకుని, అధిక ఆస్తిపన్ను, పెనాల్టీలను మాఫీ చేయాలని డిప్యూటీ కమిషనర్‌లకు వివరించారు. ఈ సమస్యపై న్యాయం జరిగేలా జీ.హెచ్.ఎం.సి కమిషనర్ శ్రీ కర్ణన్ తో చరవాణి ద్వారా మాట్లాడి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు కొలుకుల జగన్, విజయ్ శేఖర్ గౌడ్, మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, మన్నే రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మన్నే బాలేష్, సత్తి రెడ్డి, సిద్ధికి, గుబ్బాల లక్ష్మీనారాయణ, ఎన్‌టిఆర్ నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు బెదిరింపు కాల్

**నల్ల సతీష్ బీఆర్ఎస్ యూత్ లీడర్ పై కాంగ్రెస్ శ్రేణుల దాడి**



**కరీంనగర్, ఆగస్టు 26(నినాదం) :** చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు బెదిరింపు కాల్ వచ్చింది. ఆయనపై దాడి చేసి చంపుతామని, ఏ గ్రామానికి వెళ్లనివ్వమని, తాను సత్యం ఎమ్మెల్యే చొప్పదండి సోదరుడినని, హెచ్చరించాడు. మాజీ ఏంఎల్ఏ సుంకే రవిశంకర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఉన్నప్పుడు ఈ బెసరింపు కాల్ వచ్చింది .సుంకే రవిశంకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణ రావు తో కలిసి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడానికి వెళ్ళినారు. అక్కడ ఉండగానే రవిశంకర్ కు బెదిరింప కాల్ వచ్చింది. అంతకు ముందు,ఇల్లంతకుంట మండలం కు చెందిన బిఆర్ఎస్ యూత్ లీడర్ నల్ల సతీష్ పై కాంగ్రెస్ నాయకులు, యూనివర్సిటీ రోడ్డులో సతీష్ పై దాడి చేశారు. మాజీ ఎమ్మెల్యేకు అనుకూలంగా సోషల్ మీడి యాలో యాక్టివ్‌గాఉండటంతో, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు వ్యతిరేకంగా పోస్ట్ పెట్టడని సతీష్ పై కాంగ్రెస్ నా యకులు దాడి చేశారు. దీనికి సంపాందించి పోలీస్ స్టేషన్ లో ఫిరి యాది చేస్తుండగా బెదురింపు కాల్ వచ్చింది. దాడి చేసిన వారిపై, బెదిరింపు కాల్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సుంకే రవిశం కర్, జీవీ రామకృష్ణ రావు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐని కోరారు.

# పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం

**బండి సంజయ్‌ను విమర్శిస్తే సహించేది లేదు**
**బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు**

**జమ్మికుంట, ఆగస్టు 26 (నినాదం) :** టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రలో భాగంగా కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ను దొంగ ఓట్లతో గెలిచాడని వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అని జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులతో కలిసి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బండి సంజయ్ దొంగ ఓట్లతో గెలిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి దొంగ ఓట్లతోనే వచ్చిందా అని ప్రశ్నించారు. సామాన్య కార్పొరేటర్ నుండి మొదలుకొని కేంద్ర మంత్రి వరకు నిజాయితీతో గెలిచిన నాయకుడు బండి సంజయ్ అని వారు అన్నారు. బండి సంజయ్ ని విమర్శించే స్థాయి మీకు లేదని సంజయ్ కు వ్యతిరేకంగా మాట్లాడితే బిజెపి నాయకులకు చూస్తూ ఉండిపోరని వారు తెలిపారు. భేషరతుగా మహేష్ కుమార్ గౌడ్ బండి సంజయ్ కి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొంతర వేన రమేష్ యాదవ్ కైలాసకోటి గణేష్ పల్లపు రవి బచ్చు శివన్న మోతే స్వామి ఇటుకల స్వరూప రాకేష్ ఠాకూర్ మడం రాజు రాచపల్లి ప్రశాంత్ శ్రీపర్తి అఖిల్ మురికి మహేష్ అంశాన్ని సమ్మయ్య ముకుందా సుధాకర్ అప్పల రవీందర్ రామస్వామి బుడుగుల మహేందర్ గట్టు రాకేష్ ఆకుల పోచయ్య తదితరులు పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టి



బొమ్మ దహనం చేసి, నిరసన తెలిపారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్లో జనహిత పాదయాత్రలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గారు దొంగ ఓట్లతో గెలిచారని అనడం తన అవివేకానికి నిదర్శనం అని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కూడా దొంగ ఓట్ల ద్వారానే వచ్చిందో మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని, కరీంనగర్ ప్రజలకు అలాగే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో కైలాసకొటి గణేష్, పల్లపు రవి, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, రామస్వామి, ఉడుగుల మహేందర్, గట్టు రాకేశ్, ఆకుల పోచయ్య, శంకర్, సిరియాల విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ముల్కనూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పౌష్టికాహార కిట్ల పంపిణీ



**భీమదేవరపల్లి ఆగస్టు 26 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య , జిల్లా క్షయ నివారణ అధికారిని డా.హిమ బిందు చొరవతో హనుమకొండ జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాల సహకారంతో జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మంగళ వారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆరోగ్యకేంద్ర వైద్యాధి కారి డా. ప్రదీప్ రెడ్డి , నర్సింగ్ ఆఫీసర్ మల్లీశ్వరి, ఫార్మసీ ఆఫీసర్ జ్యోతి, సూపర్వైజర్స్ రాజయ్య, రత్న భారతి , రాజు, సురేందర్, మహేందర్, సిస్టర్స్ వనజ సత్యవేద లు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత, కాలుష్య రహిత సమాజం కోసం పాటు పడుతున్న (ASEZWAO) స్వచ్ఛంద సంస్థ దక్షిణ కొరియా ప్రతినిధులు మంగళ వారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను కలిసా రు. పికెట్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశమై నగరంలో నిర్వహించే కార్యక్రమాని కి సహకారం కోరారు. వారు చేస్తున్న సమాజ సేవకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు26,(నినాదం)



## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
# మట్టి వినాయాకులనే పూజిద్దాం

**నిఖిల కన్స్ట్రక్షన్స్ యాజమాన్యం శ్రీనివాస్ చౌదరి**

**చేవెళ్ళ ఆగస్టు 26( నినాదం):** పర్యావరణాన్ని కాపాడేందుకు అందరం మట్టి వినాయకులను పూజిద్దామని మోకిలకు చెందిన నిఖిల కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ యాజమాన్యం వారు శ్రీనివాస్ చౌదరి, మహేష్ రెడ్డి అన్నారు. మంగ ళవారం చేవెళ్ళ నియోజకవర్గం శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ పాఠశాలలో విద్యార్థులకు మట్టి వినాయకులను ఎన్ సిడి యాజమాన్యం పంపిణీ చేశారు. రసాయనాలతో కూడిన విగ్రహాలు పర్యావరణానికి హాని కల్గిస్తా యన్నారు. సహజ సిద్ధమైన మట్టితో కూడిన విగ్రహాలను పూజిద్దామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి, శ్రీనివాస్ చౌదరి, మహేష్, కృష్ణయ్య, రఘునందన్ రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, యాదయ్య, జగదాంబ, శ్రీను, జంగయ్య, రాధా, ఇందిరాబా బాయ్, స్వప్న ఉన్నారు.

# రైతులకు ఆధునిక డ్రోన్ స్ప్రేయింగ్ అవగాహన

**మహేశ్వరం, ఆగస్టు 26 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా మహే శ్వరం నియోజకవర్గం కందకూరు మండలం, నీడ్నూర్ గ్రామంలో నేడు డ్రోన్ స్ప్రేయింగ్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులకు డ్రోన్ వినియోగం ద్వారా వ్యవసాయం మరింత సౌకర్యవంతం, సమర్థవంతం అవుతుంది అనే అంశంపై అవగాహన కల్పించబడింది. కేంద్రం ఆధ్వర్యంలో సీఆర్ఐడిఏ (సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్) మరియు కేవీకే రంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో కందకూరు మండలం వ్యవసాయ అధికారి వై. లావణ్య ముఖ్యం గా పాల్గొన్నారు. రైతులు డ్రోన్ స్ప్రేయింగ్ ద్వారా పొందే ప్రయోజనాలు సమానంగా ఎరువులు/పెస్టిసైడ్లు పడడం, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం కవర్ చేయడం, శ్రమ తగ్గడం, రసాయనాల ప్రభావం నుండి భద్రత, ఉత్పాదకత పెరుగుదల మరియు ఖర్చులు తగ్గించడం వివరిస్తూ ప్రత్యక్ష డ్రోన్ పిచికారీ ప్రదర్శన నిర్వహించబడింది.

**కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు:**

డా. చంద్రకాంత్ ఎం.హెచ్, హెడ్, కేవీకే, డా. ఎస్. విజయ్‌కుమార్, వ్యవసాయ ఇంజనీరింగ్, డా. టి.వి.రావు, ప్రధాన శాస్త్రవేత్త డా. భార్గవి, శాస్త్రవేత్త (అగ్రానమీ), డా. గౌతమ్ వీర్ చౌహాన్,



ఎస్ఎంఎస్ (అగ్రానమీ), శ్రీ జి. రాజు, టెక్నికల్ ఆఫీసర్ అదేవిధంగా యువ ప్రొఫెషనల్స్ శ్రీ డి. సునీత్, శ్రీ డి. సాయికుమార్ కూడా సక్రియంగా పాల్గొన్నారు. రైతుల్లో మొక్కజొన్న మరియు వరి పంటల పై డ్రోన్ పిచికారీ ప్రదర్శన జరిగింది. స్థానిక రైతులు శ్రీ మల్లేశ్, శ్రీ మత్యాస్ రెడ్డి, శ్రీ అంజయ్య, శ్రీ సామ్యూల్ రెడ్డి 30 మంది ఇతర రైతులు ప్రత్యక్ష ప్రదర్శనను పరిశీలించి, ఉపయోగాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక సాంకేతికత ఆధారిత వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా ఉత్పాదకత పెరుగుతుందని, ఖర్చులు తగ్గుతుందని రైతులకు స్పష్టమైన సందేశం ఇవ్వబడింది.

# ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



**మహేశ్వరం ఆగస్టు 26 (నినాదం) :** పేదల సేవలో తరించిన మానవతా మూర్తి జీవితాన్ని అభాగ్యుల కోసం త్యాగం చేసిన త్యాగమూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆ మహనీయురాలి సేవలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలు మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ సేవలో యువత ముందు రావాలని పిలుపునిచ్చారు. మదర్ థెరిస్సా చేసిన సేవలు మరుపు రానివి, మరువలేనివి, మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. పేదలకు, వృద్దులకు, పిల్లలకు పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సిలివేరు మాధవులు, సిరిగిరి సందీప్ చారి, కంటెకర్ వెంకటేష్, ఎరుకల భూమయ్య, నార్లకంటి లక్ష్మీనారాయణ, కావలి కుమార్, క్యామ మహేష్, షరీఫ్, దుడ్డు నాగరాజు, కేశని బాలకృష్ణ కేశని శ్రీకాంత్, కేశని శివలింగం మధు, సైదులు, శివ మహిళలు వృద్ధులు, యువజన నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

## వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి




**ఖమ్మం ప్రతినిధి, (నినాదం):** గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు.కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరీ కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్‌కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడపిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగనిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం 3సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది, బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు.జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగనిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అనీ పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏస్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్‌లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవ గాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమాన మేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గర్భిణీ లపై అంగన్వాడీ,ఆశాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5,6వ నెలల్లో అబార్షన్‌లకు అవకాశం ఉంటుం దని, వీరు పరీక్షలకు వచ్చేలాఫాలో అప్ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్, పీవో ఎంసీహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్సివి డా.పి.వెంకటరమణ, ఏడి కె.శ్రీనివాసరావు, డిఎంసి ఎస్టీ. సమీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై రైతులు ఆందోళన చెందవద్దు..





## కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు

### నిల్వలు, సరఫరాపై మంత్రి జూపల్లి సమీక్ష

**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 26 (నినాదం) :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు, సరఫరాపై ఐడీఓసీలో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, బండ్లకృష్ణ మోహన్‌రెడ్డి, పర్ణికరెడ్డి, మేఘారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, డా.రాజేష్‌రెడ్డి,డా.వంశీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. యూరియా విషయంలో కలెక్టర్లుజిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను రైతులకు వెంటనే అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.నకిలీవిత్తనాలు విక్రయించే వ్యాపారులు, అధిక ధరలకు విక్రయించే ఫెర్టిలైజర్స్ షాప్ డీలర్స్‌పై కేసులు నమోదు చేయా లని, వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు.కృత్రిమ కొరత సృష్టించే వారిపై, వదం తులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవా లన్నారు. కలెక్టర్లు ప్రెస్‌మీట్‌లు పెట్టి రైతులకు భరో సా కల్పించాలని, స్టాక్ వివరాలు వెల్లడించి, రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించాలి సూచించారు. ముఖ్యంగా ప్రైవేట్‌డీలర్‌ల వద్ద ఉన్న స్టాక్ సక్రమంగా సరఫరా అయ్యేలా ఆయా జిల్లా కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలని అన్నారు.యూరియా వ్యవసాయ సీజన్ ముగిసే వరకు ప్రతి ఎరువుల షాప్,పి. ఏ.సి.ఎస్, ఆగ్రో సేవా కేంద్రాల వద్ద ఒక్కొక్క షాప్‌కు ఒక అధికారిని నియమించాలని,వారికి బాధ్యతలు అప్పగించాలని, యూరియా ఇండెంట్ ఎంత వచ్చింది స్టాక్ లభ్యత ఎంత ఉంది,ఎంత సరఫరా చేశారు? తదితర విషయాలపై పక్కాగా మానిటర్ చేయాలని అన్నారు.రాబోయే రబీసీజన్‌కు సంబంధించి రైతులకు ఎంత యూరియా అవసరమో అంచనా వేసి, వాస్తవ లెక్కలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లాల వారీగా రాష్ట్ర ప్రభుత్వానికి ఇండెంట్ పంపాలని, ఆ ప్రతిపాదనలు బట్టి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రా నికి ఇండెంట్ పంపుతుందని వివరించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాష్ట్రాలకు యూరియా కేటాయింపుల కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటాయని, రాష్ట్రాల అవసరాలకు తగ్గట్లుగా యూరియా సరఫరా చేయాల్సిన కేంద్రం తెలంగాణకు సహకరించడం లేదన్నారు. కేంద్రం తెలంగాణకు ఖరీఫ్ సీజనుకు 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని, కానీ ఇప్పటివరకు కేవలం 6.6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియానే సరఫరా చేసిందని, ఇంకా 3 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉందని, దీంతో రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని మండిపడ్డారు.

సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని విమ ర్శించారు. యూరియా సరఫరా సరఫరాను పెంచేం దుకు ప్రభుత్వం అన్నిరకాలచర్యలు తీసుకుంటోందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

## మట్టి విగ్రహాలను కొలవండి..

# ప్రకృతిని కాపాడండి..

### ఎంపీ వద్దిరాజు పిలుపు




**ఖమ్మం ప్రతినిధి ఆగష్టు26:(నినాదం):** వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రతి ఇంట్లో మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవాలని రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఖమ్మంలోని పలువురు ఆధ్యాత్మిక, రాజకీయ ప్రముఖులకు రవిచంద్ర మట్టి విగ్రహాల కిట్లను పంపారు. వాటిని బుర్హాన్ పురంలోని ఆయన క్యాంపు కార్యాలయ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఔత్సాహిక యువకులు "మోక్ష స్పిర్చువాలిటి" పేరుతో రూపొందించిన కిట్లో 9 రకాల పూజా సామాగ్రితో పాటు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహం ఉంచిన ఈ కిట్లను పంచడం ద్వారా ఆధ్యాత్మిక, పర్యావరణ ప్రాధాన్యత తెలిపినట్లు అవుతుందని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ, ఎంపీ కార్యాలయ ఇంచార్జి సయ్యద్ ఇస్మాయిల్, వద్దిరాజు యూత్ నాయకులు సుంకర చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### సిఐ సాగర్



**వైరా, ఆగస్టు 26 (నినాదం):** మొల్ల స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పూజించండి అనే ప్రచార పత్రాలను వైరా సి.ఐ సాగర్ చేత ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మట్టి గణపతి విశిష్టతలని తెలియచేసి పర్యావరణ ని పరిరక్షించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మొల్ల మాంబ కుమ్మర సంగం నాయకులు గుమ్మడిదల వెంకట నారా యణ, సంగెపు వెంకటేశ్వర్లు,గుడిమెట్ల రవి,విలాసాగరం నరేష్, దరిపల్లి మధు, మల్లికార్జున్,వెలిశాల కరీం,వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో వ్యక్తి ప్రాణాలు కాపాడిన వైద్యాధికారి

### పలువురి ప్రశంసలు





**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 26 (నినాదం):** రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో పడి ఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడిన జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ ఈ సంఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చసుకుంది. వివరాల్లోకి వెళితే వెల్దండ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర నూతన భవనాన్ని పరిశీలించి వంగూరుకు వెళ్తున్న జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ వంగూరు సమీపంలోని శ్రీశైలం హైవే రోడ్డుపై రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో పడి ఉన్న. వ్యక్తిని గమనించి తన వాహనాన్ని నిలిపి వ్యక్తిని పరిశీలించి చూడగా పరిస్థితి విషమంగా ఉందని గమనించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వెంటనే సిపిఆర్ చేయడం ప్రారంభించారు. కొన్ని నిమిషాల తర్వాత అపస్మారకస్థితిలో ఉన్న వ్యక్తి శ్వాస తీసుకోవడం ప్రారంభించాడు. ప్రధమ చికిత్స అందించి వెంటనే 108 వాహనంలో కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికితరలించారు. అక్కడి వైద్యులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి అత్యవసర సేవలను అందించాలని వైద్యు లను ఆదేశించారు.నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ సేవా దృక్పథాన్ని సమయస్ఫూర్తిని వ్యక్తి ప్రాణాలు కాపాడినతీరును పలువురు ప్రశంసిం చారు.

## వినాయకుడి ఆశీస్సులు

# అందరికీ కలగాలి

### పర్యావరణ హిత వినాయక చవితి జరుపుకుందాం

### కలెక్టర్ బాదావత్ సంతోష్ శుభాకాంక్షలు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 26(నినాదం):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆది దేవుడైన శ్రీ గణనాథుడి పూజ ద్వారా ప్రతి ఇంటికి సుఖసం తోషాలు, శాంతి, ఐశ్వర్యం కలగాలని కోరుకుంటున్నాను. గణేశుడు జ్ఞానానికి, విజ్ఞానానికి, ఐశ్వర్యానికి ప్రతీక. మనం చేసే ప్రతికార్యం విజయవంతం కావాలంటే ముందుగా గణనాథుని స్మరించుకోవడంఅనాది సంప్రదాయం. వినాయక చవితి పర్వదినం మన కుటుంబాలకు, సమాజానికి కొత్త ఉత్సాహాన్ని, శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నాను అని, ఈ ఉత్స వాలను జరుపుకునేటప్పుడు పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడం మనందరి బాధ్యత. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, హానికర రంగులు వాడటం వలన జలమూలాలు కలుషితం అవుతాయి. కాబట్టి మట్టి విగ్రహాలను ప్రతిష్టించి, సహజ పదార్థాలతో పూజలు జరపడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పండుగ ఆనందం, భక్తి భావం, పర్యావరణ సమ తుల్యత, ఇవన్నీ కలగలిపేలా మనం ఉత్సవాలు జరుపుకో వాలి జిల్లా కలెక్టర్ అని సూచించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో, పరస్పర సహకారంతో, స్నేహభావంతో వినాయకచవితి ఉత్సవాలను జరుపుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గణనాథుడి కృపాకటాక్షాలతో నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ముంపు నుండి మణుగూరుని కాపాడండి

### పూడికతీత పనుల్లో భారీ అవినీతి!

### కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోండి : అక్షర మహిళా డిమాండ్



**మణుగూరు ఆగస్టు 26 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణాన్ని ముంపు భారీ నుంచి కాపాడాలని, ఇటీవల పూడిక తీత పనుల్లో భారీ అవినీతి జరిగినట్లు రేణుక చౌదరి అక్షర మహిళా సంఘం డిమాండ్ చేస్తుంది. మంగళవారం మణుగూరులో అక్షర మహిళా కార్యాలయంలో పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వాళ్ళు మాట్లాడుతూ.మణుగూరులో మెట్ల వాగు కట్టు వాగు కోడిపుంజుల వాగు భారీ వరదల తో ప్రతి ఏడాది ముంపు గురవుతుంది. దీనిపై స్థానిక సింగరేణి కాలరీస్ సంస్థ వరదల నుంచి మణుగూరు పట్టణాన్ని కాపాడేందుకు, మణుగూరు ని అనుసంధానం చేస్తూ ప్రవహించే మెట్ల వాగు కట్టు వాగు కోడిపుంజులు వాగు పూడికి తీత పనులకు గాను సింగరేణి సంస్థ భారీగా నిధులను కేటాయించింది అని వారు పేర్కొన్నారు. ఈ నిధులతో పనులను స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న ఓ ఒక కాంట్రాక్టు కు పనులను అప్పగించింది. పూడిక తీత పనుల్లో తూతూ మంత్రంగా పై భాగంలోనే పూడికను తొలగించి క్రింది భాగంలో పూడిక తీయకుండానే పనులు ముగించారని వారు ఆరోపించారు. అరకొరకుగా నిర్వహించిన పనులకు సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులతో కుమ్మక్కై బిల్లులను పెద్దఎత్తులో దండుకున్నట్లు ఆరోపించారు. దీంతో చిన్న వర్షానికి ఈ మూడు వాగులు పొంగి మణుగూరు పట్టణాన్ని ముంచేస్తున్నాయి. ఇదే విషయాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ కు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందించిన చర్యలు చేపట్టకపోవడంతో జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని వారి పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తులో నిధులు స్వాహా చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా మేము రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. 2024 ఆగస్టు 31 తారీఖున ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ఈ మూడు వాగులు పొంగి మణుగూరు పట్టణాన్ని ముంచేశాయి. దీంతో మణుగూరు పట్టణంలో వినాయక నగర్ గాంధీనగర్ సుందరయ్య నగర్ మేధర బస్తీ సాకల ఐలమ్మ నగర్ మౌనిక రెస్టారెంట్ ప్రాంతాల్లో భారీ వరదలు చేరడంతో ముంపు గురై భారీ నష్టం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని సింగరేణి సంస్థ భారీగా నిధులు కేటాయిస్తే కాంట్రాక్టర్ పూడికతీత పనులు పేరుతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడడం జరిగిందని కాంట్రాక్టర్ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, కోరి శ్యామల, రెడ్డి బోయిన రేణుక, షబానా తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు ఎమ్మెల్యే ధన్‌పాల్ ఆర్థికసాయం



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 26 (నినాదం) :** ధన్ పాల్ లక్ష్మీ బాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూర్ గణేష్ మండపాలకు రెండోరోజు మంగళవారం అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆర్థిక సహకారం కార్యక్రమాన్ని కొనసాగించారు. రెండోరోజు కూడా భారీగా మండపం నిర్వాహకులు రావడంతో వారికి ఇబ్బంది లేకుండా పది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ బాల గంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ మహారాజ్‌లను స్ఫూర్తిగా తీసుకొని హిందువులలో ఐక్యమత్యం పెంపొందించడానికి గత పదేళ్లుగా ధన్‌పాల్ లక్ష్మీబాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ పేరు మీద ఇందూర్ నగర గణేష్ మండపాలకు తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. సెక్యులర్ ముసుగులో హిందువుల ఐక్యతను విడగొట్టే కుట్రలు జరుగుతున్నాయని అందులో భాగంగానే మార్వాడి గో బ్యాక్ తీసుకొచ్చారని అన్నారు.హిందూ దేవీ, దేవతల గుడులపైన హిందూ ఆడబిడ్డల పైన జరుగుతున్నా దాడులను హిందువులు సంఘటితం అయ్యి ఎదుర్కోవాలని సూచించారు. ఈ సంవత్సరం ఈకార్యక్రమాన్ని రెండు రోజులు నిర్వహించడం జరిగిందని తెలియజేసారు. రెండు రోజుల్లో దాదాపు ఏడు వందల మండపలకు సహకారం అందించడం జరిగిందన్నారు. హిందూ ధర్మ రక్షణ మన సంస్కృతి సంప్రదాయాల పరి రక్షణ కోసం హిందువుల్లో ఐక్యత పెంపొందించే ప్రతి కార్యక్రమానికి తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయనితెలియజేసారు.గణపతి నవ రాత్రులను యువత భక్తిశ్రద్ధలతో నియమ,నిష్ఠలతో జరుపుకోవాలని విగ్రహ ప్రతిష్ఠపన నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవంచానియా సంఘ టనలు జరుగకుండా కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహారించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు హిందూ బంధువులందరు వీలైనంత వరకు మట్టి గణపతులను ఉపయోగించి పర్యావ రణాన్ని కాపాడాలని సూచిస్తూ ఇందూర్ అర్బన్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనపాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా ట్రస్ట్ సభ్యులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 26 (నినాదం):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికాలను ఆదేశించారు. మంగళవారం బిజినపల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ లబ్ధిదారు బీసం కృష్ణవేణి ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏ దశలో ఉన్నాయో ఇప్పటి వరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరిగాయని, జరిగినంత వరకు లబ్ధిదారుల అకౌంట్లలో డబ్బులు జమఅయ్యాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కావాల్సిన సిమెంటు, ఇటుక, స్టీల్ కూడా తక్కువ ధరలకు ఇచ్చేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూడా ప్రభుత్వమే ఇస్తుందని అన్నారు. మేస్త్రీలు కూడా నిర్ణయించిన ధర ప్రకారం ఇల్లు కట్టాలని, ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు మేస్త్రి లకు ఎక్కువ ధర డబ్బులు ఇవ్వకూడదన్నారు. ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంద న్నారు. మంజూరైన ఇళ్లు బేస్‌మెంట్ లెవల్‌కు చేరిన వెంటనే లక్షరూపాయలు నేరుగా లబ్ధిదారి ఖాతాలో జమ అవుతుం దన్నారు. ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బిజినపల్లి తహసిల్దార్ మున్నూరుద్దీన్ ఎంపీడీవో కాంతయ్య పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసిన ఎన్‌జిఎస్ విద్యార్థులు

## 5 బంగారు, 3రజత, రెండు కాంస్య పతకాలు అండర్ 16 బాలికల ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 26 (నినాదం) :** నగరంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు సిహెచ్ ఉదయ్ 60 మీటర్ల పరుగు గోల్డ్ మెడల్ కార్తీక జావ్లిన్ త్రో గోల్డ్ మెడల్, అన్విత 60 మీటర్స్ పరుగు గోల్డ్ మెడల్, అద్వైత లాంగ్ జంప్ గోల్డ్ మెడల్ అతుల్ పటేల్ బ్యాక్ త్రో గోల్డ్ మెడల్, క్రాంతి 600 మీటర్స్ సిల్వర్ మేడల్ లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ 60 మీటర్స్ పరుగు లో బ్రాంజ్ మెడల్, సుశాంత్ జావలిన్ త్రో బ్రాంజ్ మెడల్ లు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సాధించారని పాఠశాల చైర్మన్ కె సంతోష్ కుమార్ కరస్పాండెంట్ శ్రీదేవిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల తరఫున అభినందన సభను ఏర్పాటుచేసి క్రీడాకారులను అభినందించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత రెండు నెల లలో నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల తరఫున విద్యార్థులు పాల్గొని రెండు ఛాంపియన్షిప్ లు సాధించడం, నలుగురు విద్యార్థులు ఉదయ్, కార్తీక, అన్విత అద్వైత లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని కొనియాడారు. పాఠశాలలో విద్యార్థులకు చదువు తో పాటు ప్రత్యేకమైన క్రీడా ప్రణాళికను రూపొందించి, విద్యార్థులకు వివిధ క్రీడా అంశాలలో తర్ఫీదును ఇస్తున్నామని వారు తెలిపారు. గత సంవత్సర మా పాఠశాల తరఫున జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొన్న అంజలి జాతీయస్థాయి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. మెడల్ సాధించిన క్రీడాకారులకు శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఏదైనా ఒక ఆటను ఎంచుకొని వ్యాయామ ఉపాధ్యాయులు ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చూసి పాటిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారని హితవు చెప్పారు. నవంబర్ నెల లో ఇందోర్ స్టేడియం నిర్మాణం పూర్తవుతుందని విద్యార్థులు దీనిని సైతం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో హెచ్ఆర్ డైరెక్టర్ లత ప్రిన్సిపల్ ఆంథోనీ వైస్ ప్రిన్సిపల్ సరిత ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 26 (నినాదం):** మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం టేకులపల్లి లోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళాప్రాంగణంను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు.మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తివిద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటీషియన్,మగ్గంవర్క్స్,తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్ లను పరిశీలించారు.గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రం గంలో వినూత్న పద్ధతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు.కలెక్టర్ మాట్లాడుతూ 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు పెరుగుతుందన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. వ్యవసా య రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, సంవ త్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలు దొరక డం లేదని, వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతూందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు.నానో యూరియా వాడ కం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని, రాబోయే రోజుల్లోడ్రోన్ వినియోగం పెరుగుతుందన్నారు. టీవి, సెల్‌ఫోన్‌లాగా డ్రోన్ కూడా రాబోయే రోజు ల్లో సర్వసాధారణం అవుతుందన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్య త్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.వ్యాపారరంగంలో లాభా ర్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని, కష్ట మర్లలో నమ్మకం కలిగించాలని, వ్యాపారం చేసే సమయం లో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని, ఆదిశగా మన నైపుణ్యతను పెంచుకోవా లని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, సిబ్బంది సరస్వతి, స్పం దన,మల్లిక,విజయ్‌కుమార్,సుధీర్, సుకన్య, మౌనిక, లాలయ్య, జయ, శారద, అనిత, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ



**దమ్మపేట,ఆగష్టు26(నినాదం):** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో నాయుడుపేట రింగ్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను మంగళవారం పంపిణీ చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మట్టి గణపతి విగ్రహాలను వాడడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందా మని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని, ఇంటింటా మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలని కోరారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ బాల శ్రీధర్, యువ నాయకులు కర్లపూడి బాలు, సీనియర్ నాయకులు దొడ్డా భాస్కరరావు, యూత్ అధ్యక్షులు ఎస్కే కె కాసిం, భూబత్తుల శివ నాగరాజు, దొడ్డా నరేష్, మాదాల నాగబాబు, భక్తులు తదీతరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దిన

# గురువు రుణం తీర్చలేనిది

### రాజనర్సయ్య ఫిట్‌నెస్, క్రమశిక్షణ ప్రతిఒక్కరికీ ఆదర్శం

### ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్



**ఖమ్మం, ఆగస్టు 26(నినాదం):** ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దిన గురువులరుణంఎప్పటికీతీర్చలేనిదని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ అన్నారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ డోలీ రాజనర్సయ్య 86వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఖమ్మం ఖానాపురం హవేలీ మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఎస్పీ రమేష్ మాట్లాడుతూ... నిరంతరం ప్రజలతో కలిసి ఉంటే వృద్ధాప్య ఛాయలు రావు అంటూ రిటైర్డ్ తర్వాత కూడా వ్యాయామం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు దరిదాపుల్లోకి కూడా రావని ఇప్పటి తరానికి గురువర్యులు 86 ఏళ్ల డోలి రాజనర్సయ్య ఆదర్శంగా నిలుస్తున్నారని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ పేర్కొన్నారు. తన గురువు అయిన రాజనర్సయ్య ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని, నిత్యం వాకింగ్ చేస్తూ ఫిట్నెస్‌గా ఉంటున్నారన్నారు. తాను ములుగు జిల్లా వెంకటాపురంలో రాజనర్సయ్య వద్ద చదువుకున్నానని గుర్తు చేసుకున్నారు. తమలాంటి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దినందుకు గురువును ఆయన కొనియాడారు. డోలీ రాజనర్సయ్య ఫిట్‌నెస్, క్రమశిక్షణ ప్రతి ఒక్కరిరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో సీనియర్ వాకర్ ఆలేటి శ్రీనివాసరావుతో పాటు సుమారు 100 మంది వాకర్స్ పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్‌బండ్ వద్ద మొక్కలు నాటారు.

# మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి

**రైతులు,ప్రజలకు రుణాల విషయంలో**
**తీరు మార్చుకోవాలి**
**స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీట్‌లో సీఎం చంద్రబాబు**




**అమరావతి, ఆగస్ట్26(నినాదం):** రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకు వచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాల యంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ ఎంఈ పార్కుల ఏర్పాటు అంశంపై చర్చించారు. మారుతున్న ప్రపం చానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రోటీన్‌గా మారుతున్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించే తాను ఆలోచన చేస్తున్నట్లు- తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. సిఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**HINDUJA HOUSING FINANCE**

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ అలీఫా బేగం షేక్ (రుణగ్రహీత), 2. శ్రీ మస్తాన్ వలీ షేక్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం:28-90/3, చెరువు బజార్, నందిగామ, కృష్ణ, ఆంధ్ర ప్రదేశ్- 521175. రుణ ఖాతా నెం.లు AP/VWD/IBPT/A000000059. | 14/05/2025 Rs. 21,11,073/- | 26-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: అన్ని అనుబంధాలు మరియు 60 చ.అ.ల విస్తీర్ణము గల స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియా మరియు 258 చ.అ.ల విస్తీర్ణము గల కామన్ ఏరియా మరియు 592 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "ట్రెండ్ సెట్ టవర్స్" అపార్ట్‌మెంట్‌లోని బ్లాక్ డి, 2వ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ నెం. 202తో పాటు 175.32 చ.గ.లలో 17 చ.గ.లు లేదా 14.21 చ.మీ.ల విస్తీర్ణము గల సైట్ యొక్క అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: జాయింట్ కారిడార్. | | |
| 2 | 1. శ్రీ బాలయ్య కుర్రా (రుణగ్రహీత), 2. శ్రీమతి శ్రీలక్ష్మి కుర్రా (1వ సహ-రుణగ్రహీత) 3. శ్రీమతి పుల్లమ్మ కుర్రా (2వ సహ-రుణగ్రహీత). అందరి నివాసం: డోర్ నెం: 4-637, ఉడా కాలనీ, నౌలూర్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్- 522503. రుణ ఖాతా నెం.లు AP/VWD/VJDA/A000000243. | 14/05/2025 Rs. 7,60,513/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: అన్ని అనుభోగ హక్కులతో పాటు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, నవులూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, డోర్ నెం. 4-573లో ఉన్న ప్లాట్ నెం.119, వార్డు నెం.4, ఆర్.ఎస్.నెం.లు 99/2 భాగములోని గ్రౌండ్‌తో పాటు 72.6 చ.గ.లు లేదా 60.98 చ.మీ.ల విస్తీర్ణము గల ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 177, దక్షిణం: ప్లాట్ నెం.118, పశ్చిమం: బజార్, ఉత్తరం: ప్లాట్ నెం. 120. | | |
| 3 | 1. శ్రీ చింతపల్లి కలయన్ చినతపల్లి (రుణగ్రహీత), 2. శ్రీమతి గౌస్య చినతపల్లి (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 3-122-1, చిన్న గార్లపాడు, ఎస్‌సి కాలనీ, చెర్చ్ వీధి చిన్నగారాలపాడు, అంబేద్కర్ విగ్రహం దగ్గర, రూరల్, తుమ్మలచెరువు, ఆంధ్రప్రదేశ్, భారతదేశం- 522437. రుణ ఖాతా నెం.లు AP/GNT/GNTR/A000000448. | 14/05/2025 Rs. 4,00,567/- | 26-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: గుంటూరు జిల్లా, ప్రస్తుత పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్‌డి పిడుగురాళ్ల ఎస్ఆర్‌ఓ పరిధి, కారంపూడి మండలం, చినగార్లపాడు గ్రామపంచాయతీ ప్రాంతం, చినగార్లపాడు గ్రామం, డి.నెం. 201, డోర్ నెం.3-122-1, 96.8 చదరపు గజాల స్థలం. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పశ్చిమం: చింతపల్లి వినోద్ సైట్, ఉత్తరం: పూటుకూరి రాజేశ్వరి ఆస్తి. | | |
| 4 | 1. శ్రీ హనుమ కుమార్ గంగుల (రుణగ్రహీత), 2. శ్రీమతి యమునా రాణి గంగుల, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 1-141/177, కొత్త కాలనీ, వరగాని, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522235. రుణ ఖాతా నెం.లు AP/VWD/BENZ/A000000721. | 27-03-2025 Rs. 32,56,801/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు ఉప జిల్లా, పెదనందిపాడు మండలం, వరగాని గ్రామ పంచాయతీ ప్రాంతం, వరగాని గ్రామం, డి.నెం. 435/1ఎలో 135 చ.గ.ల స్థలం మరియు డోర్ నెం. 1-141/77తో ఆర్‌సిసి భవనం (గ్రౌండ్ ఫ్లోర్ 1000 చ.అ.లు + మొదటి అంతస్తు 1000 చ.అ.లు) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 9 అడుగుల వెడల్పు, జాయింట్ గల్లీ - 22.6 అడుగులు, దక్షిణం: బొడ్డు సుగుణరావు మరియు ఇతరులు స్థలం - 54.0 అడుగులు, పశ్చిమం: బొడ్డు రత్తయ్య ఇల్లు - 22.6 అడుగులు, ఉత్తరం: బొడ్డు చిన కోటేశ్వరరావు స్థలం- 54.0 అడుగులు. | | |
| 5 | 1. కంకిపాటి శ్రీధర్ (రుణగ్రహీత), 2. శ్రీమతి కాకిపాటి గంగా భవాని (1వ సహ రుణగ్రహీత), 3. శ్రీమతి కంకిపాటి అనంతలక్ష్మి (2వ సహ రుణగ్రహీత) 4. శ్రీ కనియోపాటి రామకృష్ణ (3వ సహ రుణగ్రహీత). అందరి నివాసం: డి.నెం. 4-84, పెదపూడి, పెద్దాడ, రూరల్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్- 533344. రుణ ఖాతా నెం.లు AP/RJM/KKND/A000000126. | 14/05/2025 Rs. 13,20,808/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మండలం, బిక్కవోలు ఎస్ఆర్‌ఓ, పెద్దాడ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, 4వ బ్లాక్‌లోని 159.26 చదరపు గజాల ఖాళీ స్థలం, డి.నెం. 4-84 టెర్రస్డ్ ఆర్‌సిసి భవనం. సరిహద్దులు: తూర్పు: 32.06 అడుగులు: ఇమ్మంది రామకృష్ణ ఇంటి గోడకు ఆనుకుని ఉన్న 1 అడుగు స్థలం, పశ్చిమం: 31.09 అడుగులు: బొట్ట కృష్ణ కాంపౌండ్ వాల్, ఉత్తరం: 44.09 అడుగులు: రాజవీధి, దక్షిణం: 44.06 అడుగులు: రాజవీధి. విస్తీర్ణం: 159.26 చ.గ.ల టెర్రస్డ్ ఆర్‌సిసి భవనం. | | |
| 6 | 1. శ్రీమతి సురేఖ చిలక, (రుణగ్రహీత), 2. శ్రీ దేవదానం చిలక తండ్రి అబ్రహం, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం. 6-77, సేకూరు గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్- 522212. రుణ ఖాతా నెం.లు AP-GNT-GNTR-A000000203. | 03-01-2025 Rs. 7,67,922/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: గుంటూరు జిల్లా, తెనాలి ఉప జిల్లా, చేబ్రోలు మండలం, సేకూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, సేకూరు గ్రామం, డి.నెం. 407/2, డోర్ నెం. 10-97, అస్సెస్‌మెంట్ నెం. 1013, 147.3 చ.గ.లు 127 చ.మీ.ల విస్తీర్ణం గల ఆర్‌సిసి దాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 9 అడుగుల వెడల్పు మార్గం-34', దక్షిణం: పంచాయతీ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ ఆస్తి యొక్క వర్షపు నీటి ప్రవాహానికి మిగిలి ఉన్న స్థలం- 39', పశ్చిమం: ఆస్తి చిలక కిషోర్ బాబుకు చెందినది- 34', ఉత్తరం: ఆస్తి చొప్పర సుధీర్‌కు చెందినది- 39'. పైన పేర్కొన్న సరిహద్దులలో 147.3 చ.గ.లు లేదా 27 చ.మీ.ల స్థలం ఆర్‌సిసి దాబా ఇల్లు. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నం. 1451/2022 తేదీ 29.11.2022 ఎస్ఆర్‌ఓ అమృతలూరు. | | |
| 7 | 1. శ్రీ వెంకటేశ్వర్లు నాయక్ భూక్య (రుణగ్రహీత), 2. శ్రీమతి సుశీల భూక్య (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం 2-131, తాడువోయ్, విల్లా, తాడువోయ్, బేతానియా ప్రార్థన మందిర్ సమీపంలో, రూరల్, సత్తెనపల్లె, ఆంధ్రప్రదేశ్, భారతదేశం- 522409. రుణ ఖాతా నెం.లు AP/GNT/GNTR/A000000275. | 04-03-2025 Rs. 7,79,253/- | 26-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: పల్నాడు జిల్లా - నరసరావుపేట (ఆర్.డి) - క్రోసూర్ (ఎస్.డి) అచ్చంపేట మండలం - తాడువాయి గ్రామపంచాయత్ తాడువాయి గ్రామం - డిస్ట్రిక్ట్ నెం. 53- డోర్ నెం. 2-131 అసెస్‌మెంట్ నెం. 331- 364.4 చదరపు గజాల విస్తీర్ణంలో, 440 చదరపు అడుగుల ఆర్.సి.సి. భవనంతో కూడిన స్థలం, అన్ని కట్టడాలు మరియు ఫిట్టింగ్‌లతో కలుపుకొని యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయితీ బజార్, దక్షిణం: భుక్య బాలాజీ నాయక్ ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: భుక్య మంత్రి నాయక్ సైట్. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 1949/2023, తేదీ: 24.05.2023, ఎస్ఆర్‌ఓ క్రోసూర్. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 27-08-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# బంగాళాఖాతంలో బలపడనున్న అల్పపీడనం

**తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరికలు**



**అమరావతి, ఆగస్ట్26(నినాదం):** వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల వెంబడి అల్పపీడనం ఏర్పడిందని.. ఇది రాబోయే రెండు రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు (ఐ।శా శ) కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. మరోవైపు.. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు- భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసరాల్లో ఒడిశా వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంలో ఉపరితల ఆవర్తనం కొనసాగిందని.. దీని ప్రభావంతో మంగళవారం ఉదయం అదే ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తువరకు కొనసాగుతూ.. ఎత్తు పెరిగే కొద్ది నైరుతి దిక్కుకు వాలి ఉందని తెలిపారు. ఈ అల్పపీడనం రాగల రెండు రోజుల్లో వాయువ్యదిశలో కదిలి మరింత బలపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రుతుపవన ద్రోణి ఈరోజు గంగానగర్, శిరసా, ఆగ్రా, బండ, సిద్ధి, సంబల్పూర్, వాయువ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఉన్న అల్పపీడన ప్రాంతం కేంద్రం, ఆ తర్వాత తూర్పు ఆగ్నేయ దిశలో తూర్పు, మధ్య బంగాళాఖాతం వరకు సగటు- సముద్రం మట్టం నుంచి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రేపు(బుధవారం), ఎల్లుండి(గురువారం) రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వివరించారు. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు.

# చంద్రబాబుతోనే విద్యారంగం అభివృద్ధి



**అమరావతి, ఆగస్ట్26 (నినాదం):** డీఎస్సీ విజయ వంతంపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కసారి కూడా నిర్వహించలేదన్నారు. సీఎం చంద్రబాబు తోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని కొల్లు స్పష్టంచేశారు. ఐదేళ్లలో జగన్ ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా మోసం చేశారు. కూటమి తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టి యువతకు అండగా నిలిచింది. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలన్నీ పక్కాగా అమలు చేశాం. నమ్మి ఓట్లు వేసిన యువతకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ంది. అత్యు త్తమ విద్యా ప్రమాణాల్లో ఏపీని అగ్రగామిగా మార్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యంతో స్కూళ్లలో హాజరుశాతం పెరుగుతోంది. డీఎస్సీ విజయ వంతం చేసినందుకు డీఎస్సీ అభ్యర్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విద్యారంగం అభివృద్ధికి మంత్రి లోకేశ్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు.

## తడిసి ముద్దయిన శ్రీకాకుళం

**శ్రీకాకుళం, ఆగస్ట్26(నినాదం):** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం సాయంత్రం నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో లోతట్టు- ప్రాంతాలు జలమయం అయ్యాయి. నరసన్నపేట సమీపంలోని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్లు నీటిలో మునిగాయి. నరసన్నపేట, జలుమూరు మండలాల మధ్య గొట్టిపల్లి రహదారిపై భారీగా వర్షపు నీరు చేరింది. ఎచ్చెర్ల ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లో వర్షం కురుస్తోంది. చాలా చోట్ల పంటపొలాలు నీటి మునిగాయి. శ్రీకాకుళం ఈనాడు యూనిట్ కార్యాలయం వద్ద జాతీయ రహదారిపై భారీగా నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## వినాయక మండపం వద్ద విషాదం

**లైటింగ్ డెకరేషన్‌లో షాక్‌తో యువకుడు మృతి**

**అనంతపురం, ఆగస్ట్26(నినాదం):** చవితికి ముందే విషాదం చెలరేగింది. వినాయక మండపానికి డెకరేషన్ చేస్తూ కరెంట్ షాక్ తగిలి యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండలం పరిధిలోని కోమటికుంట్లలో సోమవారం రత్రి జరిగింది. సుమారు రాత్రి 10:30 గంటల సమయంలో, మండల పరిధిలోని కోమటికుంట్ల గ్రామం రామాలయం వద్ద వినాయక మండపానికి పసుపులేటి రాజేష్ (18) డెకరేషన్ లైట్స్ అమర్చుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయాడు. వెంటనే అతడిని అక్కడున్న వారు చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరిశీలించి అతను మృతిచెందినట్లు- నిర్ధారించారు. ప్రస్తుతం యువకుడి మృతదేహాన్ని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పసుపులేటి.సాయినాథ్, సుజాతల కుమారుడు పసుపులేటి.రాజేష్. ఇతడు తాడిపత్రి ప్రైవేట్ కాలేజీ లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. రాజేష్‌కు ఒక అన్న, ఒక చెల్లెలు ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆమె ఓ అవినీతి అనకొండ

**తాటకిలా అందరినీ తొక్కి పెట్టారు**
**డబ్బు సంపాదనే ధ్యేయంగా పరిపాలన**
**మంత్రులను కూడా లెక్కచేయని వైనం**
**ఓ ఐఎఎస్ అధికారి అంటూ భూమన వీడియో విడుదల**




**తిరుపతి, ఆగస్ట్26(నినాదం):** వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో అవినీతికి పాల్పడి అరెస్టు అయిన ఓ మహిళా అధికారిణపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యాలు చేశారు. ఆమె అవినీతిలో అనకొండ లాంటిదని తీవ్ర విమర్శలు గుప్పించారు. తిరుపతిలో టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై మంత్రి నారాయణ చేసిన కామెంట్స్ నేపథ్యంలో భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేశారు. సదరు అవినీతి అధికారి గతంలో మంత్రులను సైతం పూచికపుల్లలా చూసింద న్నారు. కనీసం తన శాఖకు సంబంధించిన మంత్రులను కూడా లెక్క చేయదంటూ ఆమె తీరును తప్పుపట్టారు. ఆమెకు డబ్బులు సంపాదించడమే తప్ప ఎలాంటి నైతిక విలువలు లేని అధికారని, తాటకి లాగా కింది స్థాయి అధికారుల పట్ల వ్యవహరించారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో తాము రోడ్లు వేస్తున్న సమయంలో అ అధికారి టీడీఆర్ బాండ్ల ద్వారా వందల కోట్లు కొట్టేయాలనే ప్లాన్ వేస్తే దానిని తాము అడ్డుకున్నామని, ఇది తట్టుకోలేక ఆమె నెల్లూరు జిల్లా నేతలకు తాము రెండు వేల కోట్లు దోచుకున్నా మంటూ ప్రచారం చేయించిందన్నారు. ఆ అధికారి గత 35 ఏళ్లుగా ఎక్కడ పనిచేసినా అవినీతికి పాల్పడుతూ వందల కోట్లు దోచుకుందని ఆరోపించారు. మీ అవినీతి గురించి మాకు బాగా తెలుసు అని అత్యున్నత న్యాయస్థానం సైతం ఆమె గురించి వెటకారంగా చెప్పిందన్నారు. రోజా ఆమె ధరించే చీర లక్షన్నర రూపాయలు అని.. 50 లక్షల రూపాయలకంటే విలువైన విగ్గులు ఆవిడకు 11 ఉన్నాయి అని.. ఒక్కో రోజు ఒక్కో విగ్గుతో దర్శనమిస్తుంటారంటూ భూమన సంచలన వ్యాఖ్యలు చూశారు. వైకాపా హయాంలో ఆ అధికారిణి పురపాలక శాఖ బాధ్యతలను పర్యవేక్షించారు. తన శాఖ మంత్రులను సైతం లెక్కచేయలేదు. డబ్బు సంపాదించడమే తప్ప.. ఏ నైతిక విలువలూ లేని మనిషి. ఒక్క మాటలో చెప్పాలంటే ఓ తాటకిలా కింది అధికారుల పట్ల ఆమె వ్యవహరించారని భూమన తీవ్ర విమర్శలు చేశారు.

**విశాఖలో రెండు యుద్ధనౌకలు..**

## జాతికి అంకితం

**ఆపరేషన్ సిందూర్ ముగియలేదన్న రాజ్‌నాథ్**



**విశాఖపట్నం, ఆగస్ట్26(నినాదం):** ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియ లేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. పాక్ ఉల్లంఘనలరకు పాల్పడితే మరోమారు బుద్ధి చెప్పడానికి సైనిక బలగాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి', 'హిమగిరి'లను విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థం ఈ నౌకల సొంతం అని తెలిపారు. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

**ఐపిఎస్ సంజయ్‌కు..**

## ఏసీబీ కోర్టు రిమాండ్

**పివి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు**

**విజయవాడ, ఆగస్ట్26(నినాదం):** ఐపీఎస్ అధికారి సంజయ్‌కు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల 9 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. నాలుగు వారాల్లో లొంగిపోవాలని సంజయ్‌ను గతంలో సుప్రీంకోర్టు ఆదేశించింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో మంగళవారం ఆయన ఏసీబీ కోర్టులో లొంగిపోయారు. అగ్నిమాపక, సీఐడీ డీజీగా ఉన్నప్పుడు సంజయ్ అవకతవకలకు పాల్పడ్డారంటూ గతంలో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను వచ్చే ఏడాది ఫిబ్రవరి 24 వరకు పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లారన్న అభియోగాలు నిరూపణ కావడంతో ఆయన్ను ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరో రెండు రోజుల్లో సస్పెన్షన్ గడువు ముగియనుండటంతో రివ్యూ కమిటీ- సమీక్ష నిర్వహించింది. అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగంపై సునీల్‌కుమార్‌పై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. మరోవైపు గతంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసులోనూ గుంటూరు నగరపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సస్పెన్షన్ ఎత్తివేస్తే సాక్ష్యాధారాలు, దర్యాప్తును ప్రభావితం చేస్తారని రివ్యూ కమిటీ- నివేదించింది. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున సస్పెన్షన్ పొడిగించాలని సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సస్పెన్షన్ ఆదేశాలను పొడిగిస్తూ సీఎస్ విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

# పర్యావరణహిత గణేశ్ విగ్రహాల తయారీ




**ఎకోఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదు**
**వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు నమోదు**
**అభినందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ, ఆగస్ట్26(నినాదం):** ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో రెండు ప్రపంచ రికార్డులు సొంతం చేసుకున్న ఎన్‌టీఆర్ జిల్లా కొత్త ఉత్సాహంతో ముందుకు కదిలి పర్యావరణహిత గణేష్ చతుర్థిని జరుపుకునేలా ప్రజలను ప్రోత్సహిం చేందుకు సరికొత్త ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. అయిదువేల పర్యావరణహిత మట్టి ప్రతిమల తయారీని లక్ష్యంగా నిర్దేశించుకోగా 7,730 ప్రతిమల తయారీతో రికార్డును కైవసం చేసుకుంది. గతంలో మహారాష్ట్రలో 4,464 ఎకోఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదుకాగా.. మంగళవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నం కొత్త రికార్డును లిఖించినట్లు- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారత దక్షిణాది జాయింట్ సెక్రటరీ డా. యు.ఇలియాజర్ ప్రకటించారు. ఈ రికార్డు సాధనకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు- పేర్కొని రికార్డు సాధించినందుకు సర్టిఫికెట్‌ను, పతకాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు అందజేశారు. మెగా ఈవెంట్ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పర్యావరణంపట్ల బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. గణేష్ ఉత్సవాల్లో ప్రతి అంశానికీ ఓ ప్రత్యేకత ఉందని.. ప్రజలు ఒకవైపు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూనే మరోవైపు పండగలను పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మండపాల ఏర్పాటుకు ఉచితంగా అనుమతులతో పాటు- ఉచితంగా కరెంటును రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతోందని.. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు పండగ పవిత్రతను కాపాడుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలని.. ఇందుకు స్వీయ క్రమశిక్షణ అవసరమని సూచించారు. గణేష్ విగ్రహాల తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు ఉపయోగించడం వల్ల ప్రకృతి వనరులు కాలుష్యానికి గురవుతాయని.. కేన్సర్ కేసులు పెరగడానికి కాలుష్యం కూడా కారణమని పేర్కొన్నారు. ఓ గొప్ప అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేసిన వినూత్న ప్రయత్నం రికార్డు సాధనకు తోడ్పడిందని.. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు- మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ అంటేనే వైబ్రెంట్ నగరమని.. చెత్త రహిత నగరం కేటగిరీలో నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ లభించిందని.. ప్రజా చైతన్యం, సమష్టి కృషివల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. పర్యావరణ, ఆధ్యాత్మిక శోభతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకుందామని.. మండపాల వద్ద స్వచ్ఛతకు ప్రాధన్యమివ్వాలని సూచించారు. త్వరలో జరిగే విజయవాడ ఉత్సవ్‌ను ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్టుగా ఇతర జిల్లాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా నిర్వహించనున్నట్లు- వివరించారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇది పర్యావరణంపట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చే ఓ గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపట్ల ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాల్సిన అవసరముందని.. పర్యావరణ పరిరక్షణతో నగరాన్ని, రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ ఇంతమంది ప్రకృతి ప్రేమికులు ఒక్కచోట చేరి పర్యావరణ పరిరక్షణపై ప్రజలను జాగృతం చేయడం ఆనందం కలిగిస్తోందని పేర్కొన్నారు. విశాఖపట్నం, విజయవాడలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సమష్టిగా కృషిచేస్తున్నామని అన్నారు. నగరంలోని ఆటోనగర్‌లో కూడా కాలుష్యాన్ని తగ్గించేందుకు గౌరవ ప్రజాప్రతినిధుల సహకారంతో కృషిచేయనున్నట్లు- తెలిపారు. కృష్ణమ్మ కాలుష్యానికి గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతా లక్ష్యాలను చేరుకునేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను పూజించి ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండగను జరుపుకునేలా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు- తెలిపారు. 20 పాఠశాలలు, కళాశాలలతో పాటు- దాదాపు 20 వరకు వివిధ అసోసియేషన్ల భాగస్వామ్యంతో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), వీఎంసీ సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు- వెల్లడించారు. సీడ్ గణేష్.. క్లే గణేష్ ప్రతిమలతో రికార్డును సొంతం చేసుకున్నట్లు- తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు- పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు మంజూరు చేయడం జరుగుతోందని.. ఇందుకు ప్రత్యేక యాప్ అందుబాటులో ఉన్నట్లు- తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పండగ జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పీసీబీ ఈఈ ఇ.శ్రీనివాసరావు, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.



# ప్రకృతి ప్రేమే.. వినాయక పూజ !

సంపాదకీయం

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి.ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది.ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరొటి ఉండదు.

# బిజెపిలో కొత్తతరానికి ప్రాధాన్యం

## రాంమాధవ్‌కు అవకాశ దక్కేనా?

భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్ధాంతపరమైన నిబద్ధతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాటపడుతున్నారు. అధికారం చేపట్టిన గత పదకొండేళ్లుగా మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వంయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి.

న్యూఢిల్లీ, నినాదం:



ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక చేశారు. ఇదో రకంగా ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో జరిగిన వ్యవహారంగా చూడాలి. అలాగే ఇప్పుడు బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి కట్టబెడతార్నది చూడాలి. మోడీ అనుయాయులకా లేక, పార్టీని నమ్ముకున్న వారికా అన్నది తెలియాలి. ఇష్టపికే అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్న నడ్డా స్థానంలో ఎవరన్నది తేలడం లేదు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కారణంగా నడ్డాను కొనసాగించారు. రాధాకృష్ణన్ లాగా ఇప్పుడు కొత్త తరం ఎవరైనా వస్తారా అన్న చర్చ సాగుతోంది. తెరవెనక్కి పోయిన రాంమాధవ్ లాంటి వారిని మళ్లీ ముందుకు తీసుకుని వస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆయన సమకాలీన వ్యవస్తలపై బాగా పట్టు ఉండడంతో పాటు, ఆర్‌ఎస్‌ఎస్ మనిషి. అయితే ఏదైనా మోడీ ద్వయంను కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురళీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన లేకుండా అయ్యారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్ను సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కూడా కేంద్ర పార్టీలో ప్రమేయం లేకుండా పోయింది. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. దేవేంద్ర ఫడ్నవీస్‌కు స్థానం కల్పించడం మహారాష్ట్ర ప్రాధాన్యత తెలియచెబుతోంది. రాష్ట్ర స్థాయిని దాటి వేగంగా జాతీయ స్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని ఈ మార్పు చేర్పులతో స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. కర్ణాటక నుంచి యడియూరప్పను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. అలాగే, మధ్యప్రదేశ్ చౌహాన్‌ను తప్పించే క్రమంలో కేంద్రమంత్రి మంత్రి మండలిలోకి తీసుకున్నారు. పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపిలో యోగి ఆదిత్యనాథ్ విజయంతో, రేపు మోదీ వారసడుఉ అంటూ ప్రచారం సాగింది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడం మంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. ప్రతీ ఎన్నికనూ ఓ మహాయుద్ధంగా భావించే మోడీ ద్వయం ఇప్పుడు బిజెపి అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో ఎవరిని తెరపైకి తెస్తారన్నది చూడాలి.

# సవాళ్లకు సిద్ధంగా ఉన్నాం : ఆర్‌బిఐ

## భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు నేటి నుంచే అమల్లోకిరానున్న ట్రంప్ ఆదేశాలు

వాషింగ్టన్, నినాదం:



భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ– విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు–ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, –టె–క్స్–టైల్స్, దుస్తులు, ఎంఎస్ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు–ను 100 బేసిస్ పాయింట్లు– తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్ధే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

# యువతలో స్వాతంత్ర్య చైతన్యం

## వినాయక ఉత్సవాలతో ఐక్యత ఫలించిన తిలక్ ప్రయత్నం

ముంబై:

స్వాతంత్రోద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకుని వచ్చేందుకు వినాయక నవరాత్రలను బాలగంగాధర్ తిలక్ బాగా ఉపయోగించుకున్నారు. ప్రజలను భక్తిభావంతో ఏకం చేసి బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపించారు. ఇందులో భాగంగా ఇంటికే పరిమితమైన గణపతి పూజను వీధివీధినా పూజలు అందుకునేలా చేశారు. ఇలా గణపతి నవరాత్రులుగా మలిచిన ఘనత లోకమాన్య బాలగంగాధర తిలక్‌కు దక్కింది. ఆనాడు ఉద్యమం కోసం ఉత్సవాల నిర్వహణ అవసరమయ్యింది. ఛత్రపతి శివాజీ పరిపాలనా సమయంలోనే మరాఠా రాజ్యంలో వినాయక ఉత్సవాలు ప్రారంభం అయ్యాయని కొందరు చరిత్రకారులు అంటారు. వినాయకుడిని పీష్వాలు తమ కులదేవుడిగా ఆరాధిస్తారు. కనుక 17వ శతాబ్దంలో శివాజీ చేతుల మీదుగా గణపతి నవరాత్రులు ప్రారంభమయ్యాయని కొందరి అభిప్రాయం. ఆయన స్ఫూర్తి కొనసాగింపుగా లోకమాన్య తిలక్ శివాజీ ఉత్సవాలు, గణేశ్ ఉత్సవాలను ప్రారంభించారని చారిత్రక అధ్యయనకారులు చెబుతారు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వ నిర్బంధాన్ని ధిక్కరిం చేందుకు, దైవభక్తికి,దేశభక్తిని జోడిరచిన అపురూప సందర్భం గణపతి నవరాత్రులు. వలస పాలనలో వివక్షకు గురవుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరిం చేందుకు తొమ్మిది రోజుల వేడుక నిర్వహించాలన్న ఆలోచన చేయడం ఆనాడు అవసరమయ్యింది. జాతీయోద్య మంలో భాగంగా మహారాష్ట్ర పుణెలో 1893లో లోకమాన్య తిలక్ గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు పిలుపునిచ్చారు. ఆ స్ఫూర్తి భాగ్యనగరానికీ వ్యాప్తి చెందింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు గణపతి ఉత్సవాలు ఘనంగా సాగుతూ వచ్చాయి. దేశభక్తి, స్వాతంత్ర్య కాంక్షను సామా న్యుల్లో రగిలించేందుకు, గమ్యం తెలియని బాటసారిలా అయోమయంలో ఉన్న యువతను ఒక సామాజిక లక్ష్యం దిశగా నడిపించేందుకు, 127 ఏళ్ల క్రితం మహారాష్ట్రలోని పుణె కేంద్రంగా సర్వ జనైక్య గణేశ్ ఉత్సవాలకు లోకమాన్య బాలగంగాధర తిలక్ పిలుపునిచ్చారు. గణపతి నవరాత్రులను సామాజిక వేదికలుగా మలిచారు. ఆ జాతియోద్యమ స్ఫూర్తి దేశవ్యాప్తంగా వ్యాపించింది. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన తిలక్ పిలుపుతో కొందరు భాగ్యనగరవాసులు ముందుకొచ్చారు. నగరంలో స్థిరపడిన కొందరు మహారాష్ట్రీయులు సామూహిక వినాయక పూజకు నాంది పలికారు. అలా హైదరాబాద్‌లోని గణపతి ఉత్సవాల శోభ ప్రారంభమయ్యింది. అప్పట్లో చెరువుల్లోని నల్ల మట్టినే వినాయక ప్రతిమల తయారీకి వాడేవారు. చవితినాడు మట్టిగణపయ్యను ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పాటు తొలి, మలి సంధ్యా సమయాల్లో పూజ కార్యక్రమాలు నిర్వహించేవారు. సాయంత్రం వేళల్లో 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు జానపద నృత్యాలు, గీతాలాపన, భక్తి కీర్తనలు, భజన, పారాయణం, పద్య, ఇతిహాస నాటకాలు, సంగీత కచేరీ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చేవారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వచ్చేవారు. ఆ పూజా కార్యక్రమాలు, కళా ప్రదర్శనలే దేశ సమైక్యతకు స్ఫూర్తిగా నిలిచేది. అలాంటి పరిస్థితులలోనూ నిజాం ప్రభుత్వం సమ్మతిం చేలా గణపతి నవరాత్రులు నగరంలో జరగడం విశేషం. భారత గుణవర్ధిని సంస్థ ఆధ్వర్యంలో ఏటా వినాయక నవరాత్రుల సందర్భంగా పదిరోజులపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహిస్తున్నారు. ఇరవై శతాబ్దం ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణేశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి. చార్మినార్ పరిసరాల్లోని దివాన్ దేవిడి ప్రాంతంలోని దీక్షిత్ వాడ, కోఠిలోని మహారాష్ట్ర గ్రంథ సంగ్రహా లయ్, సుల్తాన్ బజార్ మహారాష్ట్ర మండల్, కాచిగూడ,



హరిబౌలి, నాంపల్లి తదితర ప్రాంతాల్లో గణపతి నవరాత్రి సామూహిక ఉత్సవాలు మొదలయ్యాయి. పండుగ పది రోజులూ ఆ ప్రాంత వీధులన్నీ కోలా హలంగా ఉండేవి. ఆ ప్రాంతాలలో మహారాష్ట్రీయులు ఎక్కువ మంది ఉండేవారు. తొమ్మిది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు కుటుంబంతో సహా వెళ్లేవాళ్ళు. రెండు కళ్లు చాలవు అన్నంతగా సంబరాలు జరిగేవి. పదో రోజు తెల్లవారుజామున పిల్లలు, పెద్దలు అంతా కలిసి మట్టి గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్లి మూసీలో నిమజ్జనం చేసేవాళ్లు.



(ఆధ్యాత్మిక చింతన )

# ప్రకృతి పరిరక్షణ మన సంస్కృతి

భారతీయ ఆధ్యాత్మిక విధానం మొత్తం ప్రకృతి చుట్టూ అల్లుకుని ఉన్నవే. ప్రకృతి ఆరాధన అన్నది కేవలం భారతీయ సంస్కృతి లోనే చూస్తాం. మన పండగలు పబ్బాలు కూడా వీటిచుట్టే పరిభ్రమిస్తాయి. పంచభూతాలైన భూమి,నీరు,గాలి, అగ్ని,ఆకాశం చుట్టూ తిరుగుతూ వాటిని పూజించే దిశగా సాగుతాయి. మన జీవన విధానానికి అవసరమైన ప్రతి ఒక్కటీ ప్రకృతి ఒడి నుంచి లభించేదే. అందుకే ప్రకృతిని దైవంలా భావించి పూజిండం చేస్తాం. వాటిని కాపాడుకునే క్రమంలో పూజిస్తాం. మన ప్రతి పండగా వీటికి మూలంగా ఉంటోంది. వినాయక చవితితేనే తీసుకుంటే ప్రకృతిని పూజించేదిగా చూడాలి. పుట్టినప్పటి నుంచి మరణించేవరకూ షోడశ సంస్కరణల ద్వారా మనకు రుజువర్తనను అలవడేలా చేసింది. మన భారతదేశానికి ఉన్న గొప్ప ఆధ్యాత్మిక సంపదే మనలను వసుదైక కుటుంబ దిశగా నడిపించింది. మన ఐతిహ్యంలో మాత్రమే ఈ విధానం కనిపిస్తుంది. ఇలా నిత్యజీవితంలో మనం ఆచరించే మంచి అంతా ఆధ్యాత్మికత కిందకే వస్తుంది. చిన్నప్పటి నుంచే పిల్లలకు రామాయణ, మహాభారత, భాగవతాల్లోని ఘట్టాలను వినిపించడం ద్వారా.. పెద్దల నుంచి నేర్చుకున్న సంస్కారాన్ని మన పిల్లలకు నేర్పడం ద్వారా మనకున్న గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తున్నాం. భవిష్యత్ తరాలు కూడా మన ఆధ్యాత్మిక సంపద విలువ తెలుసుకుని, ఆచరణలో పెట్టి ఆ వారసత్వాన్ని కొనసాగించాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు సాగిస్తున్నాం. మనిషి తాను బతుకుతూ ఇతరులను బతికేలా చేస్తూ ముందుకు సాగాలన్న ఓ మంచి ఆచారాన్ని మన పెద్దలు మనకు నేర్పారు. భక్తి, పూజలు,పునస్కరాలు అన్నీ ఇందులో ఇమిడి ఉన్నవే. ఆధ్యాత్మికత అంటే అది కేవలం భక్తి అనో, మతానికి సంబంధించిన అంశమో కాదని గుర్తించాలి. ఎవరైనా దీనిని ఆచరించడం అంటే మంచిని స్వీకరించిడం అని గుర్తించాలి. మానవ జీవన విధానాన్ని ఒక ఉత్తమమైన మార్గంలో నడిపే మార్గమే మన ఆధ్యాత్మికత అని గుర్తించాలి. పెద్దలు ఏదో చెప్పారని చేసే పూజలు మనకు అర్థమయ్యాక తత్వం బోధపడుతుంది. ఆధ్యాత్మికత అంటే ముక్కు మూసుకుని జపం చేయడం కాదు. మనం మంచి అలవాట్లకు దగ్గర కావడం అన్నది గుర్తించాలి. మనసు నిండా కోరికలతో పూజలు, జపాలు, తపాలు, యజ్ఞాలు, యాగాలు చేయడం కూడా మంచిని కాపాడడం ఎంతమాత్రమూ కాదు. ద్దలను గౌరవించడం, తోటివారికి చేతనైనంత సాయం చేయడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, ఆకలిగొన్నవారికి అన్నం పెట్టడం, మనకన్నా బలహీనులను హింసించకుండా ఉండడం.. ఇదంతా ఓమంచి ఆచారంగా చూడాలి. ప్రపంచంలో చాలా దేశాలు ఇప్పుడు తామెంతగా అభివృద్ధి చెందినా భారతీ సాంస్కృతిక జీవనం వైపు మొగ్గుచూపుతున్నారు.భారతీయ జీవన విధానానికి, మన సంస్కృతికి చేతులెత్తి మొక్కుతున్నారు. మన ఆధ్యాత్మిక జీవనవిధానం గురించి తెలుసుకున్న ఎందరో పాశ్చాత్యులు భారతదేశానికి వచ్చి ఇక్కడి సంస్కృతీసంప్రదాయాల గురించి తెలుసు కుంటున్నారు. పరిశోధనలు చేస్తున్నారు. దీనికి కారణం మనకున్న గొప్ప ఆధ్యాత్మిక సంపద మరే మతానికి లేదా దేశానికి లేకపోవడమే అని గుర్తించాలి. వేదాలు, అష్టాదశ పురాణాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురణాలు.. ఇలా మన ఆధ్యాత్మిక సంపద ఎంతో ఘనమైనదని గుర్తించారు. సృష్టి అంతా నిండి ఉన్న చైతన్యం ఒక్కటేనని.. ఆ చైతన్యమే పరమాత్మ అని మన సంస్కృతి చెబుతుంది. అందుకే సృష్టిలో ప్రతిదీ మనకు పూజనీయమే. మనం పుట్టినప్పటి నుంచి చనిపోయేవరకూ సౌకర్యవంతంగా, సుఖంగా జీవించ డానికి అవసరమైన వనరులను ఎన్నింటినో ఈ ప్రకృతి అందిస్తుంది. అందుకే మనం ప్రకృతిని తల్లిగా భావించి పూజిస్తాం.

## నిషేధానికి గురైన
# తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'

తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడ వల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అను భవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసు లోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాధ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. ''జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయించాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగ లేదు. వెంకటగిరి జమీందార్లు. ''రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగల బెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నిం చడంతో అల్లర్లు చోటు చేసుకున్నాయి. అందుకే మద రాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశిం చారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930-32) బొల్లిని మునిస్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494



## ఆది దేవుడు వినాయకుడు!



### అంతు పట్టని వింత దేవుడు
### సంప్రదాయాలకు పెద్ద పండుగ
### నవ రాత్రులు ప్రత్యేక పూజలు
### మట్టి ప్రతిమలే మేలంటున్న నిపుణులు
### నేడు వినాయక చవితి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):

**పూజల్లో మొట్ట మొదటగా పూజించేది గణేశుడినే. మొదట మనం స్మరించేది కూడా ఆయ న్నే. పూర్ణకుంభం లాంటి ఆదేహం బానవంటి కడుపు, పరిపూర్ణమైన ఈ జగత్తుకు గుర్తు ఏనుగు తల, సన్ని కల్లు, సునిశిత పరిశీలనకు మేధస్సుకు సంకేతాలు. ఆ వక్రతుంటను ఓంకార ప్రణవ నాదానికి ప్రతీక. ఏనుగు లాంటి ఆకారాన్ని మోస్తున్నది.. ఒక చిన్న ఎలుక. అదే ఆత్మలోని చమత్కారం. ఆ పొట్టను చుట్టి ఉండే నాగుపాము శక్తికి సంకేతం. నాలు గు చేతులు మానవాతీత సామర్థ్యానికి సంకేతం. చేతిలో ఉన్న పాశ, అంకుశములు బుద్ధి, మనసులను సన్మార్గంలో నడిపించే సాధనాలకు ప్రతీకలుగా నిలుస్తాయి. మరో చేతి లో కనిపించే దంతం ఆయనదే. మరొక చేతిలో మోదకం (వెలక్కాయ) ఉంటుంది. ఇలా ఎన్నో ప్రత్యేకతలలు నిగూఢ సంకేతాలు కలిగిన అది నాయకుడే మన వినాయకుడు.**

**విఘ్నేశాధిపత్యం..**

దేవతలు పరమేశ్వరుడిని పూజించి విఘ్నాలకు ఒక అధిపతిని ఇమ్మని కోరతారు. తనకే ఆధిపత్యం ఇవ్వాలని కుమారస్వామి తండ్రిని వేడుకుంటాడు. దాంతో శివుడు మీ ఇద్దరిలో ముల్లోకాల్లోని పవిత్ర నదులన్నంటిలో స్నానం చేసి ముందుగా నావద్దకు ఎవరొస్తారో వారికి ఈ ఆధిపత్యం వస్తుందని చెబుతాడు. కుమారస్వామి చురుకుగా ఉండే తన నెమలి వాహనం పై వెళ్తాడు. గజాననుడు అదే తనుడయ్యాడు. తరుణోపాయం చెప్పమని తండ్రిని వేడుకోవడంతో వినాయకుని బుద్ధి సూక్ష్మతకు మురిసిపోయిన శివుడు ఫలదాయకమగు నారాయణ మంత్రాన్ని అనుగ్రహిస్తాడు. వినాయకుడు ఆ మంత్రం చదువుతూ తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తాడు. ఆ మంత్ర ప్రభావంతో కుమారస్వామి కంటే ముందు మూడు కోట్ల యాభై లక్షల నదులలో స్నానము ఆచరిస్తాడు. దీంతో వినాయకుడికే ఆధిపత్యాన్ని ఇవ్వాలని కుమారస్వామి ప్రాధేయడతాడు.

**సంప్రదాయాలను అతిపెద్ద పండుగ...**

మామూలుగా ఏ దేవుడినైనా పూలతో పూజిస్తాం.. కానీ వినాయకుడికి మాత్రం పూలతో పాటు పత్రాలతోనూ పూజలు చేస్తారు. గణేశుడికి అత్యంత ప్రీతికరమైన పిండి వంటకాలు, లడ్డు, పాలు వంటి వాటిని నైవేద్యంగా పెడతారు. మహానగరాల నుంచి మొదలు కొని పల్లె పల్లెనా విగ్రహాలు ఏర్పాటు చేస్తారు. ఇందుకోసం ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే రంగు రంగుల విగ్రహాలు ప్రతిష్ఠించకుండ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. దాంతో చాలా ప్రాంతాల్లో మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించుకుని పండుగను జరుపుకునేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారు. వినాయక చవితి రోజు నుంచి తొమ్మిది రోజులపాటు నవరా త్రి ఉత్సవాలను నిర్వహిస్తారు. వినాయక పూజా విధానం మన ఆచార సంప్రదాయాలు నేర్పేందుకు ఇది చక్కని అవకాశం. వివిధ రకాల ఆకులతో పూజించడం ప్రకృతి ప్రాధాన్యతను వివరించే వీలుంటుంది. వినాయక చవితి మన సంప్రదాయాలను అతిపెద్దదైన ముఖ్యమైన పండుగ. వినాయక చవితి పండుగ తర్వాతనే మిగతా పండుగలు ప్రారంభమవుతాయి. ఈ పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. రేపు శనివారం వినాయక చవితి జరుపుకునేందుకు ప్రజలు సన్నద్ధమవుతున్నారు.

**ప్రకృతి.. దైవత్వం..**

మట్టి గణపతినే పూజించాలి..ప్రకృతిలో దైవత్వం నిండి ఉంటుంది. ప్రకృతి నుంచి వచ్చే మట్టిలో దేవుడు కొలువుంటాడు. అలాంటి మట్టిని తాకిన, చేతులతో విగ్రహాన్ని చేసినా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. చెరువులోని ఒండ్రు మట్టి తగిలిన శరీరం, ప్రతిమను తయారు చేసినా చేతులు ఆరోగ్యంగా మారుతాయని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. నేచర్ క్యూర్ ఆసుపత్రుల్లో ప్రకృతి వైద్యంలో మట్టితోనే చికిత్స అందిస్తుంటారని వారు వివరిస్తుండడం విశేషం. మట్టితో చేసిన ప్రతిమలను చెరువుల్లో వేయడం వల్ల భూగర్భజలాలు శుద్ధి అవుతాయి. అందుకే ఆది దేవుడు గణపతి విగ్రహాలను మట్టితో చేసి చేసేవారు. ఆ విగ్రహాలు సుమారు 41 రోజుల వరకు నిలకడగా పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం. అదీగాక మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం, పూర్వం రోజుల్లో చెరువుల్లో దొరికే నల్ల రేగడి మట్టిని విగ్రహాల తయారీలో వినియోగించి అందమైన రూపంలో తయారు దృడంగా ఉండేవని పూర్వీకులు చెబుతున్నారు. ఊరంతా ఒకే మట్టి ప్రతిమను ప్రతిష్ఠించి 9 రోజుల పాటు పూజలు చేసేవారని పెద్దలు వివరిస్తున్నారు. ప్రకృతి హితంగా ఊరూర మట్టి విగ్రహాలను కలిపి చక్కని పర్యావరణాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉంది.

**మట్టి గణపతితోనే పరిపూర్ణం..**
**తొగిటి శివానందచారి వేద పండితులు**
**మహాముత్తారం(జయశంకర్ భూపాలపల్లి జిల్లా)**

మట్టి గణపతిని పూజిస్తే పరిపూర్ణఫలం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. వినాయక విగ్రహం పరిపుష్టిగా ఉండాలంటే విగ్రహం లోపల డొల్ల ఉండకుండా మానవశరీరం నిండుగా ఎలా ఉంటుందో విగ్రహం కూడా అలాగే ఉండాలి. మనం ప్రతిష్ఠించే విగ్రహాలు పరిపూర్ణంగా లేకపోతే వాటి ద్వారా పరిపూర్ణం లభించదు. మట్టి వినాయకున్ని చెరువులో నిమజ్జనం చేసిన అనంతరం ఆ విగ్రహం నీటిలో కరగడం వల్ల ఆ నీటి ఔషధగుణాలు వస్తాయిని, ఆ నీటితో స్నానం చేయడం వల్ల సర్వరోగాలు నయమవుతాయని పంటలు కూడా సమృద్ధిగా పండుతాయని నమ్మకం ఉంది.



## కండరాలకు సత్తువనిద్దాం

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకంగా శ్రమించడం చాలా అవసరం. అందుకోసమే చాలామంది జిమ్ లకు వెళ్తుంటారు. అలాంటివాళ్లకు కండరాల దృఢ త్వాన్ని పెంచే సప్లిమెంట్స్ అవసరం. అయితే అవి సహజసిద్ధమైనవై ఉండాలి. రోజువారీ ఆహారం ద్వారా లభించాలి. సంతులిత ఆహారం, తగినంత విశ్రాంతి, నియమబద్ధమైన వ్యాయామం వల్ల కండరాలు శక్తి మంతం అవుతాయి. క్రియాటిన్: కండరాలను బలంగా ఉంచడంలో క్రియాటిన్ కీలక పాత్ర పోషిస్తుంది. కోడి మాంసం, సాల్మన్, ట్యూనా, కాడ్ లాంటి చేపల్లో ఇది పుష్కలంగా ఉంటుంది. వెయిట్ లిఫ్టింగ్, స్ప్రింటింగ్ లాంటివి చేసేవారికి క్రియాటిన్ చాలా అవసరం. కండరాలు ఎక్కువ మొత్తంలో నీటిని నిల్వ చేసుకునేందుకు ఇది పయోగపడుతుంది. బీటెయిన్: ఇది బీట్‌రూ ట్, పాలకూర, కినోవా, మొరంగడ్డ, వీట్ బ్రాన్ మొదలైన వాటిలో పుష్కలంగా ఉంటుంది. ఈ బీటెయిన్ కండరాల పనితీరును మెరుగుపరుస్తుంది. వ్యాయామం చేసే సమ యంలో ఇది మజిల్ ఎండ్యూరెన్స్, హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

కార్నిటైన్: మైటోకాండ్రియా కణాలకు ఫ్యాటీ ఆమ్లాలను రవాణా చేసేదే కార్నిటైన్. ఇది ఎక్కువగా మాంసం (రెడ్‌మీట్), పౌల్ట్రీ, పాల పదార్థాలు, అవకాడో, ఆస్పారగస్ తదితర ఆహార పదార్థాల్లో ఉంటుంది. వ్యాయామం చేసే వాళ్లు వీటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుంది. ఇది కండరాల బలహీనతను తగ్గిస్తుంది. రక్త ప్రసరణను కూడా మెరుగుపరుస్తుంది. అమైనో ఆమ్లాలు: బ్రాంచ్డ్ చెయిన్ అమైనో యాసిడ్స్ (బీసీఏఏ)లో ల్యూసిన్, ఐసోల్యూసిన్, వాలిన్ వంటి అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి పాల పదార్థాలు, సోయాబీన్స్, లెంటిల్స్, గింజలు, విత్తనాలు, గుడ్లలో పుష్కలంగా ఉంటాయి. వ్యాయామం సమయంలో కండ రాలు ఈ అమైనో ఆమ్లాలను నేరుగా ఖర్చు చేస్తాయి. దానివల్ల మజిల్ బ్రేక్ డౌన్ జరగదు. ఈ బీసీఏఏలు అధిక వ్యాయామం సమయంలో ఏర్పడే కండరాల బలహీనతను తగ్గిస్తుంది. అలాగే కండరాలు దెబ్బతిన్నప్పుడు, ఇవి త్వరగా నయం చేస్తాయి.

నినాదం మార్కెట్



## ట్రంప్ టారిఫ్ ఆందోళనలు..
### భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. భారత్ ఎగుమతి చేసే వస్తువులపై అమెరికా అదనపు సుంకాలు బుధవారం నుంచి అమలు కానున్నాయి. ఇప్పటికే 25శాతం సుంకాలు అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అదనంగా 25శాతం సుంకాలు విధించగా.. బుధవారం (ఆగస్టు 27 నుంచి ) 50శాతానికి చేరనున్నాయి. ఈ క్రమంలో సుంకాల ఆందోళనల నేపథ్యంలో మార్కెట్లు ఒకశాతానికి పైగా పడిపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,377.39 వద్ద నష్టాల్లో మొదలైంది. సుంకాల ఆందోళన నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇంట్రాడేలో 81,450.28 పాయింట్ల గరిష్టాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,685.98 పాయింట్లకు పడిపోయింది. చివరకు 849.37 పాయింట్ల నష్టంతో 80,786.54 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 255.70 పాయింట్లు తగ్గి 24,712.05 వద్ద స్థిరపడింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి 13 పైసలు తగ్గి 87.69 వద్ద ముగిసింది. మార్కెట్లు దాదాపు 1,167 షేర్లు లాభపడగా.. 2,751 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్ నష్టపోగా.. ఐషర్ మోటార్స్, హెచ్‌యూఎల్, మారుతి సుజుకి, నెస్లే ఇండియా, ఐటీసీ లాభాల్లో ముగిశాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్నిరంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ, టెలికాం ఒకటి నుంచి రెండుశాతం వరకు తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.3శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.7 శాతం తగ్గాయి.

## టారిఫ్‌ల ముందు మార్కెట్లు ఢమాల్..

ట్రంప్ టారిఫ్‌ల డెడ్‌లైన్‌కు ముందు దేశీయ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. మరికొద్ది గంటల్లో భారత్‌పై అదనపు సుంకాలు అమల్లోకి రానుండటం, అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో సూచీలు మంగళవారం కుప్పకూలాయి. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 850 పాయింట్లు దిగజారగా.. నిఫ్టీ 24,700 స్థాయికి పడిపోయింది. టారిఫ్‌ల ఆందోళనలతో ఉదయం నుంచే సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. 81,377.39 పాయింట్ల వద్ద ట్రేడింగ్‌ను మొదలుపెట్టిన సెన్సెక్స్ ఆద్యంతం నష్టాల్లోనే సాగింది. ఒక దశలో 80,685.98 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ.. మార్కెట్ ముగిసే సమయానికి 849.37 పాయింట్లు దిగజారి 80,786.54 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 255.70 పాయింట్లు కోల్పోయి 24,712.05 వద్ద ముగిసింది.

# దూకుడుమీదున్న యాపిల్
### భారత్‌లో నాలుగో రిటైల్ స్టోర్ ప్రకటించిన టెక్ దిగ్గజం



దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ భారత్‌లో తన కార్యకలాపాలు మరింతగా విస్తరిస్తోంది. ఐ-ఫోన్లు, ఇతర ఉత్పత్తులకు భారత్ బెస్ట్ మార్కెట్‌గా నిలిచిన నేపథ్యంలో ఇండియాలో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. ఇక ఢిల్లీ, ముంబైలో రిటైల్ స్టోర్ల ను తెరిచిన సంస్థ.. మూడో స్టోర్‌ను బెంగళూరు లో ఓపెన్ చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2వ తేదీన బెంగళూరులో తొలి రిటైల్ స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు యాపిల్ గత వారం ప్రకటించింది. ఇప్పుడు భారత్‌లో నాలుగో రిటైల్ స్టోర్‌ను యాపిల్ తాజాగా ప్రకటించింది. పూణె లో కోరెగావ్ పార్క్ ప్రాంతంలో సెప్టెంబర్ 4న ప్రారంభించనున్నట్లు మంగళ వారం ప్రకటించింది.

**యాపిల్ కళ్లు చెదిరే డీల్**.. భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోన్న యాపిల్ సంస్థ.. బెంగళూరులో భారీ ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ ప్రకారం.. బెంగళూరు ( లో ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్ కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్‌లోని ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్ సంస్థ డీల్ కుదుర్చుకుంది. 9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం చొప్పున అద్దె పెంపుతో పార్కింగ్, మెయింటెనెన్స్ చార్జీలతో కలిపిమొత్తం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది. 2025 ఏప్రిల్ 3 నుంచి ఈ లీజు అమల్లోకి వచ్చింది. ఈ లీజు ఒప్పందంలో భాగంగా యాపిల్ రూ.31.57 కోట్లు డిపాజిట్ కూడా చేసింది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అతి పెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారుగా యాపిల్ నిలిచిన విషయం తెలిసిందే. సుమారు రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఫోన్లను ఎగుమతి చేసింది.

# పండగల వేళ.. ఉద్యోగాల కళ
### సీజనల్' నియామకాల్లో ఇ-కామర్స్ సంస్థలు

దేశంలో పండగల సీజన్ ప్రారంభం కానుంది. చాలామంది కొనుగోళ్లకు ఇదే సరైన సమయంగా చూస్తుంటారు. దీనికి అనుగుణంగా ఇటు దుకాణాలతో పాటు, ఇ-కామర్స్ సంస్థలూ సీజనల్ ఉద్యోగులను నియమించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. దసరా, దీపావళి సందర్భంగా ఆన్‌లైన్ షాపింగ్‌కు గిరాకీ పెరుగుతుందన్న విషయం తెలిసిందే. ఈ గిరాకీకి తగినట్లుగా ఇ-కామర్స్ సంస్థలు లక్షలాది తాత్కాలిక ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి. డెలివరీ (ఏజెంట్లు), వేర్‌హౌస్ (సహాయకులు), వినియోగదారుల సేవా కేంద్రం (సపోర్ట్ ఉద్యోగులు) తదితర విభాగాల్లో ఈ సీజనల్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారు. 2025లో ఈ ఉద్యోగాల సంఖ్య 15-20 శాతం పెరుగుతుందని అంచనా. అమెజాన్ ఈ పండగల సీజన్‌లో 1.5 లక్షల మందికి పైగా తాత్కాలిక ఉద్యోగులను తీసుకుంటున్నట్లు ప్రకటించింది. నీ ఫ్లిప్‌కార్ట్ కొత్తగా 2.2 లక్షల మందిని తీసుకుంటున్నట్లు వెల్లడించింది. మీషో, జియోమార్ట్‌లు దాదాపు 3 లక్షల మందికి పైగా ఉద్యోగులను తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోబోతున్నట్లు తెలిపాయి. ఇవే కాకుండా క్విక్ కామర్స్ విభాగంలోనూ ప్రస్తుతం డెలివరీ ఏజెంట్లకు గిరాకీ పెరిగింది. జెప్టో, బ్లింకిట్ వంటి కంపెనీలూ ఆర్డర్ల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి.

2025లో గిగ్ వర్కర్ల సంఖ్య 1.19 కోట్లకు చేరుకోవచ్చని అంచనా. గత ఏడాదితో పోలిస్తే ఇది 19.1 శాతం అధికమని నివేదికలు చెబుతున్నాయి. ఈ ఏడాది గిగ్ వర్కర్ల నియామకాల్లో కొత్త పోకడలు కనిపిస్తున్నాయి. రెండు, మూడో శ్రేణి నగరాలు, చిన్న పట్టణాల్లోనూ గిరాకీ పెరుగుతుండటంతో ఇ-కామర్స్ సంస్థలు అక్కడ తాత్కాలిక ఉద్యోగులను తీసుకుంటున్నాయి. డార్క్ స్టోర్, ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాల్లో పనిచేసేందుకు మహిళా ఉద్యోగులనూ తీసుకుంటున్నాయి. ముఖ్యంగా పండగల సీజన్‌లో మహిళలను నియమించుకోవడం పెరిగింది. ఇందులో కొంతమందిని సీజన్ తర్వాతా సంస్థలు కొనసాగిస్తున్నాయి.

ఇ-కామర్స్ సంస్థలకు కీలకమైన డెలివరీ సిబ్బంది కోసం అమెజాన్ సరికొత్త ఏర్పాటు చేసింది. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్) భాగస్వామ్యంతో దేశ వ్యాప్తంగా 40 ప్రాంతాల్లో కొత్త 'ఆశ్రయ్' కేంద్రాలను ప్రారంభించింది. డెలివరీ ఏజెంట్లు పనిచేసే సంస్థతో నిమిత్తం లేకుండా ఎవరైనా వీటిని వినియోగించుకోవచ్చు. ఇందులో వారికోసం పలు సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, విశ్రాంతి తీసుకునేందుకు వీలుంటుందని పేర్కొంది. ప్రస్తుతం 13 నగరాల్లో 65 కేంద్రాలున్నాయని, ఏడాది చివరికి వీటి సంఖ్య 100కు చేరుతుందని వెల్లడించింది.

# మళ్లీ పెరిగిన బంగారం ధర...
### వెండి ఒకే రోజు రూ.3వేలు జంప్..!



బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చా యి. ప్రపంచవ్యాప్తంగా బలమైన ట్రెండ్ నేపథ్యంలో ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మంగళవారం 24 క్యారెట్ల పసిడి ధర రూ.600 పెరిగి.. తులం ధర రూ.1,00,770కి చేరుకుంది. 22 క్యారెట్ల పుత్తడి ధర రూ.500 పెరిగి తులం ధర రూ.1,00,400కి చేరుకుంది. మరో వైపు వెండి రూ.3వేలు పెరిగి.. తులం ధర రూ.1,18, 000కి పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ లిసా కుక్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలగించడం ప్రభావం చూపిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. పెట్టుబడిదారులు సాం ప్రదాయ సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూప డంతో బంగారం ధరలు పెరిగాయి. ఈ నిర్ణయం సెంట్రల్ బ్యాంకు స్వతంత్రపై ఆందోళనలు రేకెత్తించింది. అలాగే, ట్రంప్ చర్యలు వడ్డీ రేట్లను త్వరగా తగ్గించడానికి ఫెడ్ నాయకత్వంపై అదనపు ఒత్తిడిని తీసుకువచ్చారు. ఇది బంగారానికి ప్రయో జనం చేకూర్చే చర్యగా సౌమిల్ గాంధీ పేర్కొ న్నారు. ప్రపంచవ్యాప్తంగా బంగారం 0.37 శాతం పెరిగి ఔన్స్‌కు 3,378.37 డాలర్లకు ఎగిసింది. మరోవైపు, స్పాట్ సిల్వర్ 0.21 శాతం తగ్గి ఔన్స్‌కు 38.48కి చేరుకుంది. అధ్యక్షుడు ట్రంప్ ఫెడ్ గవర్నర్ లిసా కుక్‌ను తొలగించిన తర్వాత యూఎస్ సెంట్రల్ బ్యాంక్ స్వతంత్రపై ఆందోళనల మధ్య డాలర్ మళ్లీ బలహీనపడడంతో స్పాట్ గోల్డ్ పెరిగిందని కోటక్ సెక్యూరిటీస్‌లోని ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కైనత్ చైన్వాలా తెలిపారు. సుంకాలపై అనిశ్చితి సైతం పెరుగుదలకు కారణమని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. ఆగస్టు 27 నుంచి భారతదేశంపై అదనంగా 25 శాతం సుంకం విధించాలన్న ట్రంప్ చర్యలు.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు శాంతి చర్చలలో ఏదైనా అర్థవంతమైన పురోగతిపై వ్యాపారులను సందిగ్ధంలో పడేస్తున్నాయి. మరో వైపు సెంట్రల్ బ్యాంకులు తమ బంగారం నిల్వలు పెంచుకుంటున్నాయి. ముఖ్యంగా చైనా, టర్కీ, బంగారు నిల్వలను భారీగా కొనుగోళ్లు చేయడంతో మార్కెట్‌లో ఊపు వస్తుందని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే 22 క్యారెట్ల పసిడి రూ.93,550 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.1,02,060 పలుకుతున్నది.

## వివో టీ సిరీస్ నుంచి మరో కొత్త ఫోన్.. టీ4 ప్రో ధర, ఫీచర్లివే!

ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ వివో తన T సిరీస్‌లో మరో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. వివో టీ4 ప్రో పేరిట దీన్ని లాంచ్ చేసింది. 50 ఎంపీ కెమెరా, 6,500 ఎంఏహెచ్ బ్యాటరీ, స్నాప్‌డ్రాగన్ ప్రాసెసర్‌తో ఈ మొబైల్‌ను తీసుకొచ్చారు. ముఖ్యంగా నాలుగేళ్ల ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్ల సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో వస్తోంది. ఇందులో 6.77 అంగుళాల ఫుల్ హెచ్‌డీప్లస్ క్వాడ్ కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. 120Hz రిఫ్రెష్‌రేటు, 5,000 నిట్స్ లోకల్, 1,500 నిట్స్ గ్లోబల్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. దీంట్లో స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 4 ప్రాసెసర్ అమర్చారు. ఇది ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్ 15తో పనిచేస్తుంది. ఫోన్ వెనకభాగంలో 50 ఎంపీ సోనీ IMX882 ప్రధాన కెమెరా, 50 ఎంపీ సోనీ IMX882 టెలిఫొటో కెమెరా, 2 ఎంపీ బొకే కెమెరా ఇచ్చారు. 32 ఎంపీ సెల్ఫీ కెమెరాతో తీసుకొచ్చారు. ఇది 6,500 ఎంఏహెచ్ సిలికాన్-కార్బన్ బ్యాటరీతో వస్తోంది. ఈ ఫోన్ 90W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. బ్లేజ్ గోల్డ్, నిట్రో బ్లూ కలర్స్‌లో లభిస్తుంది. ఇక ధర విషయానికొస్తే.. వివో టీ4 ప్రో మూడు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ + 128జీబీ వేరియంట్ ధర రూ.27,999గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీ + 256జీబీ వేరియంట్ ధర రూ.29,999 కాగా.. 12జీబీ+256జీబీ వేరియంట్ ధర రూ.31,999గా పేర్కొంది. వినియోగదారులు హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్, ఎస్‌బీఐ బ్యాంకులతో పాటు కొన్ని ఎంపిక చేసిన బ్యాంక్ కార్డ్‌లపై రూ.3 వేల వరకు రాయితీ పొందొచ్చని వివో తెలిపింది. అలాగే రూ.3వేల ఎక్స్ఛేంజ్ బోనస్‌ను పొందొచ్చు. ఆగస్టు 29 నుంచి దీని విక్రయాలు ప్రారంభం కానున్నాయి. వివో అధికారిక వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్‌తో పాటు కొన్ని ఎంపిక చేసిన రిటైల్ స్టోర్లలో కొనుగోలు చేయొచ్చు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఉమ్మడి రంగారెడ్డి-హైదరాబాద్-మెదక్

బుధవారం, తెలంగాణ
27 ఆగస్టు 2025
ninadam.in

# ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో.. జలాలు కలుషితం

## మట్టి వినాయక విగ్రహాలు పవిత్రం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు

### మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు26,(నినాదం):** విఘ్నాలు, సమస్యలు తొలగించి సకల శ్రేయస్సులు చేకూర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వల్ల జల వనరులు కాలుష్యం అవుతాయని. కాబట్టి ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం మట్టి గణపతి విగ్రహాలను, అవగాహన గోడ పత్రికలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది. మట్టి గణపతి ప్రతిమలను కలెక్టరేట్ సిబ్బందికి , ప్రజలకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి, బాలానగర్ జీడిమెట్ల ఏరియాలలో ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి జేఎల్బి హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏవో) రామ్మోహన్ , సహాయక పర్యావరణ శాస్త్రవేత్త (ఏ ఈ ఎస్) జి. లింగయ్య, డి రాకేష్ ప్రాజెక్ట్ అనలిస్ట్ పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం

### ఎమ్మెల్యే జిఎంఆర్

### మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 26 (నినాదం):** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ పార్క్ సమీపంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. ప్రజలకు వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలందరూ తప్పనిసరిగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా చెరువులను కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**జిన్నారం/పటాన్‌చెరు, ఆగస్టు 26 (నినాదం):** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ సర్కిల్ నుండి గోనెమ్మ దేవాలయం వరకు చేపడుతున్న రహదారి విస్తరణ, సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఉదయం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఒక కోటి 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని పాత కాలనీలో నూతన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## మౌలిక వసతులు కల్పించడంలో రాజీపడే ప్రసక్తే లేదు

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మౌలిక వసతులు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని, తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు అవసరాలకు తగ్గట్టు మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ.1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణం పనులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 1.50 ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినదన్నారు. ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం శరత్ రెడ్డి మేనేజర్ సునీత, ఇంజనీరింగ్ విభాగము అధికారులు ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ , ఎలక్ట్రికల్ ఏఈ రవిచంద్ర, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వినాయక చవితిని పర్యావరణహితంగా జరుపుకోవాలి

### కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



**నాచారం, ఆగస్టు 26 (నినాదం) :** వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణం పై ప్రజల్లో చైతన్యం కలిగించే చర్యలో భాగంగా మట్టి విగ్రహాలను నెలకొల్పి, కాలుష్య నియంత్రణకు పాటుపడాలన్నారు. మట్టి వినాయకులు ప్రతిష్టించి ఇళ్లల్లోనే పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య-పరిశ్రమ భాగస్వామ్యంతోనే నైపుణ్యం సాధ్యం

### గీతం ఫార్మసీ కార్యక్రమంలో నిపుణులు

### ఆ సంస్థల మధ్య అంతరం తగ్గాలని సూచన



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 26 (నినాదం):** భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఫార్మసీ నిపుణులను రూపొందించడంలో విద్యా-పరిశ్రమ భాగస్వామ్యాలు ఎంతో అవసరమని, వాటి మధ్య అంతరం తగ్గినప్పుడే నైపుణ్యం వెలికి వస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. భారతీయ సొసైటీ ఫర్ క్లినికల్ రీసెర్చ్ (ఐఎస్ సీఆర్) సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'ఫార్మకోవిజిలెన్స్(పీవీ)లో ఇటీవలి పరిణామాలు, కెరీర్ అవకాశాలు' అనే అంశంపై మంగళవారం పరిశ్రమ-విద్యా సంస్థల ముఖాముఖి నిర్వహించారు. జాతీయ ఫార్మకాలజీ దినోత్సవ వేడుకలలో భాగంగా, అభివృద్ధి చెందుతున్న ఫార్మకోవిజిలెన్స్ రంగం, దానిలో పెరుగుతున్న కెరీర్ సామర్థ్యాన్ని చర్చించడానికి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చింది. సాంకేతిక ఆవిష్కరణలు, నియంత్రణ, నవీకరణలపై ఫార్మకోవిజిలెన్స్ (భారతదేశం) సీనియర్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కందుల ప్రసంగించారు. ఫార్మకోవిజిలెన్స్ లో విశ్వవ్యాప్తంగా ఉన్న విభిన్న కెరీర్ అవకాశాలను ఓవియా మెడ్ సేఫ్ ఎండీ, ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ జె.విజయ్ వెంకట్రామన్ వివరించారు. ఇండియ్ సొసైటీ ఫర్ క్లినికల్ రీసెర్చ్ (ఐఎస్ సీఆర్) యొక్క చొరవలను, క్లినికల్ పరిశోధనలో వృత్తిపరమైన అవకాశాలను ఐఎస్ సీఆర్ పీవీ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ బబితా కిరోడియన్ విశదీకరించారు. క్లినికల్ పరిశోధనలో ఉన్న కష్టనష్టాలు, కెరీర్ అవకాశాలను క్లినిసోల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ముజీబుద్దీన్ వివరించారు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను ఆహ్వానించి, సత్కరించగా, కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ ప్రియా సింఘా, డాక్టర్ పూజా మిట్టల్ ల వందన సమర్పణతో ముగిసింది. విద్యా సంస్థ, పరిశ్రమ మధ్య వారధిని బలోపేతం చేయడం, ఔషధ భద్రత, ఆరోగ్య సంరక్షణలో తదుపరి తరం నాయకులకు మార్గనిర్దేశనం చేసిన ఈ కార్యక్రమంలో ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ విన్యాస్, డాక్టర్ సతీష్, డాక్టర్ రాకేష్ బారిక్, డాక్టర్ భాస్కర్, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల జారీలో.. జాప్యం చేయొద్దు

### బాచుపల్లి రెవెన్యూ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

### రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు26,(నినాదం):** సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులన పెండింగ్ లేకుండా నిబంధనల మేరకు జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు. వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా సత్వరమే జారీ చేయాలని ఆయన తెలిపారు. మంగళవారం బాచ్‌పల్లి మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ తహాశీల్లార్ కార్యాలయాన్ని ఆకస్మింకగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని కులం, లోకల్ (స్థానికత) సర్టిఫికెట్లు, ఆదాయం, ఇతరాత్ర సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తును పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిబ్బంది , శిక్షణ పొందిన సర్వేయర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఆర్‌డి ఓ శ్యామ్‌ప్రసాద్, ఆర్ఐ లు రేణుక, భానుచందర్, సర్వేయర్ సంధు , రెవెన్యూ సిబ్బంది ,త దితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని చిత్తారమ్మ దేవి నగర్ శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులకు ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్, ఫౌండర్ సొంటి రెడ్డి పున్నా రెడ్డి మట్టి గణపతి లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని పేర్కొన్నారు. రసాయన పదార్థాలతో చేసిన వినాయకులను పూజించడం వల్ల వాటిని నీటిలో నిమజ్జనం చేయడం వలన పర్యావరణం సమతుల్యత దెబ్బతింటుం దన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని మనమందరం మట్టి విగ్రహాలనే ఏర్పాటు చే చేసుకొని పూజించాలని దానివల్ల పర్యావరణం , విద్యార్థులకు సూచించారు. ఈ మట్టి విగ్రహాలను పెట్టడం వల్ల వాటి తయారీ లో ఎటువంటి రసాయనాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి హానికరమైనవి లేనందువల్ల పర్యావరణానికి మనమెంతో మేలు చేసిన వారం అవుతామని, జల కాలుష్యం నుండి పశువులను, పక్షులను కాపాడిన వారమవు తామని బోధించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చైతన్య రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీలు నిలబెట్టుకోని కాంగ్రెస్ పార్టీ

### తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు హేమలత

### 18000 ఫిక్స్ వేతనం, గ్రాడ్యుటి పెన్షన్, ఇన్సూరెన్స్, డిమాండ్స్‌తో ధర్నా



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు26,(నినాదం):** ఆశా వర్కర్ల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ హేమలత అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి, ఎం.రేవతి కళ్యాణి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆశా సమస్యలను పరిష్కరించాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆశ వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకొని కనీస వేతన జీవోను అమలు చేయనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశ వర్కర్లు సమ్మె చేస్తుంటే సమ్మెల దగ్గరకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం చేస్తాము ఆశ వర్కర్ల సమస్యలు లేకుండా చేస్తామని వాగ్దానాలు చేసినప్పటికీ అధికారంలో వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా ఆ యొక్క వాగ్దానాలు ఏమయ్యాయి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నాయకులకు ప్రశ్నించారు. ఆశ వర్కర్ల పైన ఏఎన్ఎంలు సుప్రవేజర్లు డాక్టర్ల వేధింపులు ఆపాలన్నారు. అర్హత కలిగినటువంటి ఆశ వర్కర్లను ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పనిచేయడం లేదని పారితోషకాలు తగ్గించాలని వ్యతిరేక విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పారితోషకాలు తగ్గించకుండా ఎదవిధిగా గతం చెల్లించినట్లుగా సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము పెంచిన పారితోషకాల చెల్లింపు ఫిక్స్ వేతనం 18000 ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించాలన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి కే. ఉన్ని కృష్ణమాట్లాడుతూ ఎన్నికల ముందు సమ్మెలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో పొందుపరిచిన హామీలను 2024 ఫిబ్రవరి 9న జులై 30 డిసెంబర్ 10న గత ఆరోగ్య శాఖ కమిషనర్ గారు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు గత సంవత్సరము డిసెంబర్ నెలలో ఇచ్చినటువంటి హామీ ప్రకారం ప్రతి ఆదివారం పండుగ సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు చెల్లించి ఇస్తున్న పారితోషకాలలో సగం పెన్షన్ నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు ఆశలకు యూనిఫార్మ్ ప్రభుత్వమే సరఫరా చేసి నాణ్యమైనటువంటి బట్టలను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పారితోషకం లేని పనులన్నింటినీ రాష్ట్రప్రభుత్వం పరిగణలోకి తీసుకురా పోకూడదన్నారు. ఇప్పటివరకు ఆసుపత్రులు లేని రాష్ట్రంలో జిల్లాలో కొన్ని ఆసుపత్రిలో ఆశలకు రెస్టు రూమ్లోనే ఏర్పాటు చేయటం లేదన్నారు తక్షణమే ఇప్పటికే కేటాయించిన ప్రాంతాలలో ఆశ వర్కర్లకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెల్త్ అధికారులకు డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల రక్షణ కల్పించి డ్యూటీ చేసే సందర్భాల్లో వెహికల్స్‌తో పాటు సిబ్బంది ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తక్షణమే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే. చలో హైదరాబాద్ కార్యక్రమానికి కూడా వెనుకాడమని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాధా కోమలత వాసంతి అనిత సబియా లత పద్మ లలిత కవిత యాదమ్మ పాల్గొన్నారు.

## మచ్చ చంద్రమౌళి గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 26 (నినాదం):** ఆలేరు నియోజకవర్గం చీకటిమామిడి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మచ్చ చంద్రమౌళి గౌడ్ 56 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి గౌడ్ సతీమణి మచ్చ శ్రీదేవితో కలిసి మచ్చ చంద్రమౌళి గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆ నిస్వార్ధ ప్రజా నాయకుడి దివ్య స్మృతికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తన నిస్వార్ధ జీవితాన్ని ప్రజా సంక్షేమం కోసం అంకితం చేసిన ప్రజా నాయకుడు మచ్చ చంద్రమౌళి గౌడ్ సేవలను గుర్తుచేశారు. తన రాజకీయ జీవితం ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, చీకటిమామిడి గ్రామ సర్పంచ్ గా ఎన్నో సేవలు అందించారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బీసీ సంఘం నాయకుడు హరిశంకర్ గౌడ్, అత్వెల్లి మల్లేశం గౌడ్, బాలప్ప, బండి శ్రీనివాస్ గౌడ్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం


### క్రాంతి కీన్ స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణి



**జవహర్ నగర్ ఆగస్టు 26 (నినాదం):** మట్టి గణపతి లను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని క్రాంతి కి ప్రిన్సిపాల్ కళ్యాణి అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని క్రాంతి కీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతులను మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పిద్దామని, ఈ వినాయక చవితి సంబరాలు అత్యంత వైభోగంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా జరుపుకుందామని తద్వారా భావితరాలకు మనమందరం మార్గదర్శకులం అవుదామని పిలుపునిచ్చారు. అనంతరం 800 మట్టి వినాయకులను మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సంతోష్, కవిత, సందీప్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహింద్రా యూనివర్శిటీలో డ్రగ్స్ ముఠాల హల్‌చల్

### ప్రత్యేక ఆపరేషన్‌తో గుట్టురట్టు చేసిన ఈగల్





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 26 (నినాదం):** హైదరాబాద్ మేడ్చల్ జిల్లాలో ఈగల్ టీం మరో డ్రగ్ రాకెట్ ను పట్టుకున్నది. మహింద్రా యూనివర్సిటీలో విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు చేస్తున్నట్లుగా గుర్తించారు. మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ రాకెట్ ను పోలీసులు అరెస్టు చేశారు. డ్రగ్స్ కట్టడి కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీం అంతర్రాష్ట్ర డ్రగ్స్ రాకెట్ ను ఛేదించి సరఫరాదారులను అరెస్టు చేశారు. సోమవారం ఆగస్టు 25న జీడిమెట్లలోని శివాలయం కాలనీలో జరిపిన దాడిలో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, 1.15 కిలోల గంజాయి, 47 గ్రాముల ఓజీ వీడ్, డ్రగ్ ప్యాకింగ్ మెటీరియల్, డిజిటల్ తూనిక యంత్రం, బహుళ స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 50 మంది విద్యార్థులపై విచారణ నిర్వహిస్తున్నారు.

**మల్నాడు రెస్టారెంట్ లింకులతోనే ఈ డ్రగ్స్ ముఠా గుట్టురట్టు...**

మల్నాడు రెస్టారెంట్ కేసు దర్యాప్తులో శ్రీ మారుతి కొరియర్స్ ద్వారా డ్రగ్ పార్సెళ్లు బుక్ అయినట్లు తేలింది. ఢిల్లీలోని నైజీరియన్ వ్యక్తి నుంచి వచ్చిన రెండు పార్సెళ్లను మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థి దినేష్ స్వీకరించాడు. మరో విద్యార్థి భాస్కర్ నైజీరియన్ "నిక్"కు రూ.17,000 చెల్లించాడు. వీరు నలుగురు స్నేహితులతో కలిసి క్వేక్ అరీనా పబ్లో నాలుగు ఎం డి ఎం ఏ మాత్రలు వినియోగించారు. ఈ నెట్వర్క్ ఢిల్లీ, బీదర్ నుంచి గంజాయి, సింథటిక్ డ్రగ్స్ను కొరియర్ ద్వారా సరఫరా చేసింది. నిందితులు డి టి డి సి, శ్రీ మారుతి కొరియర్స్ ద్వారా ఢిల్లీ నుంచి ఓజీ వీడ్, బీదర్ నుంచి గంజాయిని సరఫరా చేశారు. 28 గ్రాముల ఓజీ వీడ్ను రూ.30,000కు కొని, గ్రామును రూ.2,500కు అమ్మారు. యూపీఐ, నగదు ద్వారా చెల్లింపులు జరిగాయి. విద్యార్థులు భాస్కర్, దినేష్ "నిక్" నుంచి ఎం డి ఎం ఏ మాత్రలు కొనుగోలు చేశారు. ఈ వివరాలపై స్పష్టమైన సమాచారం తెలియడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసులు అరెస్ట్ చేసిన డ్రగ్స్ రాకెట్ విద్యార్థులను వినియోగదారులు, సరఫరాదారులుగా మార్చింది. యూనివర్సిటీ అధికారులు, కొరియర్ సంస్థల నిర్లక్ష్యం వల్ల కొరియర్లలో డ్రగ్స్ వస్తున్నాయి. ఈగల్ బృందం సైబరాబాద్ నార్కోటిక్ పిఎస్ పీస్లో ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చే శారు. గత ఏడాదిలో సింబయోసిస్, సి.బి.ఐ.టి . జేఎన్టీయూ సీబీ వంటి సంస్థలలో ఇలాంటి దాడులు జరిగాయి. ఈ డ్రగ్స్ టీంలో నలుగురు కీలక నిందితులు నెవెల్ తోంగ్ బ్రామ్ మణిపూర్, అంబటి గణేష్ అమ్మకాలు, బూసా శివకుమార్ బీదర్ నుంచి గంజాయి సరఫారా, ఆషార్ జావేద్ ఖాన్ క్యాంపస్‌లో పంపిణీ చేసే నలుగుర్ని అరెస్టు చేశారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, కొరియర్ సంస్థలు జాగ్రత్తగా ఉండాలి. డ్రగ్ సమాచారాన్ని ఈ నెంబర్కు (1908, 87126 71111) తెలియజేయాలని ఈగల్ టీం వివరించారు.

## నాగారం మున్సిపల్ పరిధిలో మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ

- నాగారం మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**కీసర, ఆగస్టు 26, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ రోడ్ నెంబర్ ఒకటి దగ్గర 500 వందల మట్టి వినాయకులు కాలనీ వాసులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, యువజన నాయకుడు రాహుల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజశేఖర్, నాగరాజు, త్యాగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### సీఐ రాంనర్సింహ రెడ్డి



**వెల్గటూర్, ఆగస్ట్25(నినాదం) :** రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ధర్మపురి సిఐ రాంనర్సింహ రెడ్డి మండల ప్రజలకు, మండపాల నిర్వాహకుల కు సూచించారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మండలంలోని గణేష్ మండప నిర్వాహకులతో సిఐ రామ్ నరసింహ రెడ్డి,ఎస్సై ఉమా సాగర్ తో కలిసి ఉత్సవాల నిర్వహణ,తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... మండపాల ఏర్పాటు విషయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని,నిర్వాహకులకు సంబంధించిన వివరాలు నమోదు చేయాలన్నారు.ఎవరికి ఇబ్బందులు కలగకుండా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన మహిళా కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, ఆగస్టు 26 (నినాదం) :** మానకొండూరు శాసనసభ్యులు డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వం పల్లిసత్యనారాయణ సహోదరుడు కవ్వంపల్లి రాజేశంఇటీవల మృతిచెందగా మంగళవా రం రాజేశం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు. ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు కోడం రజిత జమ్మికుంట మండల మహిళ అధ్యక్షురాలు తోట స్వప్న మంగళవారం మానకొండూరులోని ఎమ్మెల్యే నివాసంలో రాజేశం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేశం మృతి బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



**మల్యాల ,ఆగస్టు 26 (నినాదం):** కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని -విద్యా ర్థులకు కేంద్ర హోం శాఖ సహా య మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ప్రధాని మోడీ కి కానుకగా సైకిళ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా మంగళవారం మండలంలోని ముత్యంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పార్టీ మండల అధ్య క్షుడు గాజుల మల్లేశం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ కార్య క్రమం నిర్వహించారు. సందర్భంగా మొత్తం 11 గాను బాలురకు 7, బాలికలకు 4, విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోట్ల ప్రసాద్, కెల్లేటి రమేష్, రుత్త కిషన్, గౌతమ్, ప్రధానోపాధ్యాయులు రాజయ్య, పంచాయతి కార్యదర్శి స్వప్న, తదితరులు ఉన్నారు.

## వావిలాల పీహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు




**జమ్మికుంట, ఆగస్టు 26 (నినాదం) :** జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండలంలోని కోరపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో డాక్టర్ హిమబిందు, ఏఎన్ఎం రజిత ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని వారికి50 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. పలువురు జ్వర పీడితులకి రక్త నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చినవారికి అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధు మేహం పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. మండలంలోని నగరం గ్రామములో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, 48 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ముగ్గురు జ్వర పీడీతులను గుర్తించి, వారి రక్త పూతల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. అదేవిధంగా ఆర్ డి టి కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు చేశారు. జగ్గయ్యపల్లి గ్రామములో డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 57 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతుకులగూడెం లో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ చందన ఆధ్వర్యంలో సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 94 మందికి చిన్న చిన్న దగ్గు, జలుబు , జ్వరం ఉన్న వారికి పరీక్షలు చేసి, మందులు పంపిణీ పంపిణీ చేశారు. పట్టణ పరిధిలోని దుర్గా కాలనీలో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 63 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి , మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రజిత, ఆశావార్కర్స్ పి ఇందిరా, కళ్లేపల్లి సంధ్య, రాజేశ్వరి, అరుణ, సదానందం, అరుణ కుసుమకుమారి,దేవేందర్ రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం, ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్, ఏఎన్ఎంలు శ్యామల, రమ, సరళ, మంజుల,రజిత,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణి



**కరీంనగర్, ఆగస్టు 26(నినాదం) :** కరీంనగర్ పట్టణం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా భగవం తుని కృపతో పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఉద్దేశంతో మట్టి వినాయకుల ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్: చిట్టుమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి:కాచం రాజేశ్వర్,కోశాధికారి బొల్లం శ్రీనివాస్. సంకష్టకన్వీనర్/డైరెక్టర్:రాచమల్ల భద్రయ్య మరియు డైరెక్టర్స్:నల్ల మహేందర్, తొడుపు నూరి తిరుపతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి చింతల కిషన్ పటేల్ పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం



**కరీంనగర్, ఆగస్టు 26(నినాదం) :** టిపిసిసి అధ్య క్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వ ర్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో మహేష్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని అపహస్యం చేస్తూ కాంగ్రెస్ నాయకులు ఇష్టరాజ్యంగా మాట్లాడుతున్నారని ప్రజాస్వామ్యయుతంగా రెండుసార్లు కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బండి సంజయ్‌ని వార్డు మెంబరుగా కూడా గెలవని మహేష్ గౌడ్ విమర్శించడం సిగ్గు చేటని, ఆయన మాటలతో కరీంనగర్ ఓటర్లను అవమాన పరిచినట్లుగానే భావిస్తున్నామని, మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, కొయ్యడ కుమార్, కనకం సాగర్, మందడి జగ్గారెడ్డి, బిజిలి సారయ్య, పడాల వెంకటలక్ష్మి, పెసరి వీరార్జున్, రాజిరెడ్డి, చెర్ల శ్రీనివాస్, దాసరి సంపత్, గౌరవేని శ్రీనివాస్, జాన పట్ల రాజిరెడ్డి, ప్రశాంత్, రవి, అనీల్, సతీష్, నర్సయ్య లతపాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా వినాయక వ్రత ఉత్సవం



**కరీంనగర్, ఆగస్టు 26(నినాదం) :** విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు చాలా పవిత్రమైన ఆనందాన్ని కలిగిస్తాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజా నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పండుగ మాతవరణాన్ని తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి వినాయక వ్రత ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయ బద్ధంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేసి అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తల్లిదండ్రుల ప్రేమకు ప్రతీక, సోదర భావానికి నిర్వచనం అయిన విఘ్నేశ్వరుడిని అన్ని వేళల్లో పూజించడం చాలా శ్రేయస్కరమని, శుభఫలాలు ఇస్తాయని అభిప్రాయపడ్డారు విఘ్నేశ్వరుడు ముల్లోకాలకు అధిపతి అని ఏ పూజ ప్రారంభించిన గాని గణపతి పూజ ప్రారంభంలో నిర్వహించడం, మొట్టమొదటగా ఆరాధించడం గణపతి యొక్క విశిష్టతను మనకు తెలియజేస్తున్నదని తెలియజేశారు. వినాయకుని జన్మదిన ఈ వేడుకలను ఆకాశమే హద్దుగా అన్నట్టుగా మన దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం చాలా శోభయమానంగా కుటుంబ సభ్యుల నడుమ నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని చెప్పా రు. తొమ్మిది రోజులపాటు స్వామివారి ఉత్సవాలు వివిధ రకాల పూజలతో స్వామివారిని కొలుస్తూ వివిధ రకాల ద్రవ్యాలతో సైతం స్వామివారిని పూజించడం గొప్ప విషయం అని వారు తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు రాగానే యువతలో ఒక రకమైనటువంటి ఉత్సాహం ఏర్పడుతుందని ముఖ్యంగా యువత వేడుకలను చాలా ఐక్యతతో ప్రేమ - భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని చెప్పారు. మన దేశంలో ముంబైలో, మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో సైతం ఈ వేడుకలు ఆకాశమే హద్దుగా అన్నట్టుగా నిర్వహిస్తారని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు పయనించి సమాజానికి దిక్సూచి గా ఉండాలని వారు సూచించారు. విద్యాసంస్థల్లో ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ఈ సంవత్సరం సైతం విద్యార్థుల నడుమ ఉత్సవాలను చాలా శోభయమానంగా నిర్వహించడం భావిస్తున్నామని చెప్పారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గణేశుని చరిత్ర, నవరాత్రి ఉత్సవాల వైభవం నాటికలు చాలా ఆకట్టుకున్నాయి ప్రాంగణాన్ని శోభయమానంగా అలంకరించి పండుగ వాతావరణ అని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ చేసే ఆరోపణలన్నీ తొండి ఆరోపణలే

**సమాధానం చెప్పలేక పక్కదారి పట్టించడం బండికి వెన్నతో పెట్టిన విద్య**

**కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం**

**సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



**కరీంనగర్, ఆగస్టు 26(నినాదం) :** పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పక్కదారి పట్టిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ చేస్తున్న ఆరోపణలన్నీ తొండి ఆరోపణలే అని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.42 శాతం రిజర్వేషన్ లో మైనారిటీలకు పది శాతం అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఓట్ చోరీ జరుగుతుందంటే ఓటు వేసిన అందరినీ అవమానపరచినట్లని తప్పుడు ప్రచారం చేస్తున్నారని దేవు ళ్లపై వ్యాఖ్యలు చేయకున్నా చేసినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఈ విధంగా సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారం చేయడం పక్కదారి పట్టించడం బండి సంజయ్ కుమార్ కు వెన్నతో పెట్టిన విద్య అని నరేందర్ రెడ్డి ఆరోపించారు.ఒక బీసీ నాయకుడు 45 సంవత్స రాలుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ, రాష్ట్ర అధ్యక్షుడైన మహేష్ కుమార్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీని బిచ్చగాళ్ల పార్టీ అని మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దిష్టి బొమ్మలు ఫ్లెక్సీలు కాలపెట్టడం మేము మొదలు పెడితే మీరు తట్టుకోలేరని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇప్పటికైనా బండి సంజయ్ కుమార్ 42 శాతం రిజర్వేషన్,ఓట్ చోరీ ఈ రెండు అంశాలపై ప్రజలకు మీ వైఖరి స్పష్టం చేయాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఎండి తాజ్,జీడి రమేష్,పెద్దిగారి తిరుపతి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అస్థాపురం రమేష్,శభాన మహమ్మద్, ఊరడి లత,యనమల మంజుల,కిరణ్ రెడ్డి,మాసుం ఖాన్,తోట అంజయ్య,కొట్టే ప్రభాకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి,ఇమ్రాన్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదు

**డీజేలను వినియోగిస్తే కేసులు నమోదు చేస్తాం**

**డీజే ఆపరేటర్ల సమావేశంలో రూరల్ సీఐ లక్ష్మీనారాయణ**



**జమ్మికుంట, ఆగస్టు26(నినాదం) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎవరు కూడా డీజే సౌండ్ సిస్టం వాడటానికి వీలులేదని కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడ కూడా డీజే లకు అనుమతి లేదని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో డీజే ఆపరేటర్ల సమావేశంలో సిఐ మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని డీజే సౌండ్ లు పెట్టి ప్రజలకు భక్తులకు ఇబ్బంది కలిగించకూడదని అనుమతులు లేకుండా ఎవరైనా డీజే సౌండ్ ఏర్పాటు చేస్తే సీజ్ చేస్తామని సీఐ హెచ్చరించారు. ఎక్కడైనా డీజే వినియోగిస్తున్నారని సమాచారం అందితే కేసులు నమోదు చేస్తామని ఎవరు కూడా అనుమతులు లేకుండా డి జె సౌండ్ సిస్టం వినియోగించ కూడదని సిఐ తెలిపారు. ఎస్సై క్రాంతి కుమార్ ఇల్లంతకుంట మండల డీజే ఆపరేటర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజిద్దాం

**జమ్మికుంట మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి**



**జమ్మికుంట, ఆగస్టు 26 (నినాదం) :**జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి విగ్రహాలను పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీసం, క్రోమియం, పాదరసం వంటి మూలకాలు భూమిలో చేరడం వల్ల మానవుడు తీసుకొనే ఆహారం తో మనిషిలోకి విషరసాయానాలు చేరుతున్నాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే విగ్రహాలు నీటిలో కరగడానికి సంవత్సరాలు పడుతుందని అన్నారు. మట్టి తో తయారు చేసే విగ్రహాలు నీటిలో త్వరగా కరుగుతాయన్నారు. మట్టి గణపతులను వినియోగించే విధంగా ప్రజలు, ఆర్పీలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ లు భాస్కర్, వాణి, ఈ ఈ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, ఆర్పి లతో పరిశుద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి**

**మండపాల నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు పాటించాలి**

**హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్**



**జమ్మికుంట, ఆగస్టు 26 (నినాదం) :** సకల విఘ్నాలను తొల గించే ఆదిదేవుని పండుగ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాం క్షలు తెలిపిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరు సుఖ,సంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరు కుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండపాలు నిర్వహించే నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంతమైనవాతావరణంలో గణేష్ ఉత్స వాన్ని జరుపుకోవాలని కోరారు.ప్రభుత్వం ఈ సారి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందజేస్తుందని తెలిపారు.

## పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు




**కరీంనగర్, ఆగస్టు 26(నినాదం) :** స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థలలో విద్యార్థులందరూ ఘనంగా వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు . విద్యార్థులు మట్టి గణపతిని ఆట పాటలతో ఊరేగింపు గా తీసుకువచ్చి ప్రతిష్ఠించి పూజలు చేసి మంచి విద్యాబుద్ధులు ప్రసాదించమని వేడుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణనాథుని స్మరించుకుంటూ నృత్య,గానాలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మట్టి గణపతి తయారీ పోటీలను నిర్వహించి బహు మతులను ప్రధానం చేశారు. మట్టి గణపతిని పూజించండి. పర్యావరణాన్ని కాపాడండి అంటూ విద్యార్థులు నినాదాలు చేసి మట్టి గణపతి ప్రాముఖ్యత ని గూర్చి అందరికి వివరించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు,రమణ, వియయం. ప్రసాద్, హన్మంత రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శ్రీకర్, శర్మిష్ఠ, గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ**





**హుస్నాబాద్ ఆగస్టు 26 నినాదం :** హుస్నాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, వినతిపత్రం బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ తహశీల్దార్ కి అందజేశారు. ఈ సందర్భంగా గాదాసు రాంప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసి, గద్దెనెక్కి 20 నెలలు గడుస్తున్నా ఆరు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ హామీలు ఇచ్చి ప్రజలను నయావంచనకు గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు 2 వేల నుంచి 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వ్యవసాయ కూలీలకు రూ. 12వేల ఆర్థిక సాహాయం ఎక్కడ పోయిందని విమర్శించారు. విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు అందిస్తామని, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని తెలిపారు. ఇలా ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ప్రజలను నయావంచనకు గురి చేసిందని విమర్శించారు. వేంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వెల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, కార్యదర్శి బొప్పి శెట్టి సాయిరాం, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్ ఆశాడపు శ్రీనివాస్, లకవత్ శారద, నారోజు నరేష్, కాంసాని లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు బొనగిరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**గణేష్ మండప నిర్వాహకుల సమావేశంలో సీఐ రామకృష్ణ గౌడ్**




**జమ్మికుంట, ఆగస్టు 26 (నినాదం) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. మంగళవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకుల సమావేశంలో స్థానిక తహసీల్దార్ వెంకట్ రెడ్డి తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గణేష్ మండపాల వద్ద అనుభవజ్ఞులైన ఎలక్ట్రీషన్ల చేత వైరింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని నాణ్యమైన విద్యుత్ వైర్లను వాడుతూ షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ముఖ్యంగా మండపాలకు విద్యుత్ సరఫరా అందించే విద్యుత్ శాఖ అధికారులు మండప నిర్వాహకులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. ఎక్కడ కూడా డీజే సౌండ్ సిస్టం వాడొద్దని అనుమతులు లేకుండా డీజే లో వాడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నిమజ్జనం రోజున మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనకూడదని తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన భక్తులు నిమజ్జనాన్ని కూడా అంతే బాధ్యతతో భక్తితో నిమజ్జనం చేయాలని సిఐ తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో మండపాల వద్ద పార్టీలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని రెచ్చగొట్టే విధంగా పాటలను పెట్టొద్దని కేవలం భక్తి పాటలు మాత్రమే మండపాల వద్ద ప్లే చేయాలని తెలిపారు.

**పండగలను సోదర భావంతో జరుపుకోవాలి తహసిల్దార్ వెంకట్ రెడ్డి**

గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు ఈద్-ఉల్-నబీ పండగలను ప్రశాంతమైన వాతావరణంలో కుల మతాలకతీతంగా సోదర భావంతో నిర్వహించుకోవాలని తహసిల్దార్ వెంకటరెడ్డి మండల ప్రజలకు తెలిపారు. ప్రతి పండుగను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని శాంతిభద్రతలకు ఇబ్బందులు రాకుండా కలిసిమెలిసి పండగలను జరుపుకోవాలని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని దీనికి అన్ని పార్టీల నాయకులు సహాయ సహకారాలు అందించి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## టీజీబీ బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి

**బ్యాంకు ఎదుట బాధితుల నిరసన**

**న్యాయం చేయాలని డిమాండ్**



**మహాముత్తారం, ఆగస్టు 26 (నినాదం):**
బినామీ పేర్లతో అమాయకులను మోసం చేస్తున్న బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట బాధితులు నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే... జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన కొప్పుల చంద్రక్క తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాకు సెప్టెంబర్ 2023లో లోన్ సాంక్షన్ అయింది. డబ్బులు జమైన విషయం చంద్రక్కకు తెలియదు. తనకు తెలియకుండానే సెప్టెంబర్ 30,2023లో బ్యాంకు మేనేజర్ తన దగ్గర వ్యక్తి అయిన మధ్యవర్తికి ఒక లక్ష 48 వేల రూపాయలు ట్రాన్స్ఫర్ చేశారు. జులై 22, 2025న చంద్రక్క రైతుబంధు డబ్బుల కోసం బ్యాంకుకు వెళ్లగా తన ఖాతాలో 1 లక్ష 48 వేల రూపాయలు జమ అయ్యాయని మళ్లీ అవి బ్యాంకు మేనేజర్ వేరే వ్యక్తికి ట్రాన్స్ఫర్ చేశాడని తెలిసింది. తన ఖాతాలో అంత మొత్తం జమ అయిన విషయం తెలియదంటూ లబోదిబో మంది. చంద్రక్క అకౌంట్లో డబ్బులు జమ అయినా కారణంగా ఆమె రెన్యువల్ చేసి వడ్డీ కట్టాలని జులై 23న లోన్ మంజూరీ చేసిన బ్యాంకు మేనేజర్ చంద్రక్కను ఆశ్రయించారు. బ్యాంకు మేనేజర్ ఆమెపై వడ్డీ కట్టాలని ఒత్తిడి చేయగా తనకు అందులో ఒక రూపాయి కూడా తెలియదని ఆమె మేనేజర్ తో వాదించింది. అనంతరం బ్యాంకు మేనేజర్ ఆ డబ్బులకు ఆగస్టు 2025లో వడ్డీ కట్టుకున్నాడని వివరించింది. ఈమధ్య బ్యాంకు మేనేజర్ ట్రాన్స్ఫర్ అవుతున్నాడన్న విషయం తెలుసుకున్న చంద్రక్క విలేకరులను ఆశ్రయించి వివరాలు వెల్లడించింది. తనకు తెలియకుండా మధ్యవర్తుల ద్వారా బ్యాంకు మేనేజర్ తనను మోసం చేశాడని బినామీ పేర్లతో లక్షల ప్రభుత్వ సొమ్ముకు గండి కొడుతున్నట్లు ఆమె ఆరోపించారు. మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన మరో మహిళ తనకు అన్యాయం జరిగిందని బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. అమాయకుల ఖాతాల్లోని డబ్బులు తీసుకుంటూ మోసం చేస్తున్న బ్యాంకు మేనేజర్ పై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, మాజీ వార్డు సభ్యుడు రాజు నాయక్, సమ్మయ్యలు మద్దతు పలికారు.

## రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**హామీలే తప్ప అమలుకు నోచుకోలే**

**రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతుల కోసం ధర్నా చేసిన మాజీ మంత్రి రెడ్యానాయక్**



**డోర్నకల్/మరిపెడ ఆగస్టు 26 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చి న హామీలను ప్రజలకు అందిం చడంలో పూర్తి గా విఫలమైందని డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే రెడ్యానా యక్ అన్నారు.. తెలంగాణ రాష్ట్రం లో బీడు భూములను వ్యవసాయ భూములుగా మార్చి న ఘనత తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుం దన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రిత గృ హం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై వర్షాన్ని సైతం లెక్కచే యకుండా రైతుల కోసమై ధర్నా చేశారు.. పంటకు సరిపడా యూరి యాను రైతులకు అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమై య్యాయని,రైతులకు సరిపడా యూరియా అందించేంత వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందన్నారు.. తె లంగాణ రాష్ట్ర రైతులు పండిస్తున్న పంటలకు కనీసం యూరియాను కూడా అందించలేని పరిస్థితి లో కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులు పని చేస్తున్నారన్నారు. ఏది ఏమైనా ఎన్నికల్లో మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన విధంగానే కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వస్తే రైతులు రోడ్లపై పడే పరిస్థితి ఉందని చెప్పిన మాటను అక్షరాల నిజం చేస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వం పరిపాలిస్తుందన్నారు.. యూ రియా లేక రైతులు రోడ్డున పడి ఇబ్బందులు పడుతుంటే మరోవైపు కాంగ్రెస్ ప్రభు త్వం మా దృష్టికి రాలేదంటూ,చెప్పడం హాస్యాస్పదం గా ఉందన్నారు. కుర్చీకి కూర్చో వా లని ఒకే ఒక ఉద్దేశంతో 420 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చా రన్నారు. ప్రజల పక్షాన పోరాడ డానికి ఎల్లప్పుడూ ముందుంటా మని ఇది ఆరంభం మాత్రమేనని ఇచ్చిన హా మీలను అందించే వరకు ప్రజల తో ఉండి పోరాటం చేస్తామన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం,ఎద్దు ఏడ్చిన వ్యవసాయం చరిత్రలో బాగుప డిన దాఖలాలు లేవు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగు లుతుందని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందని,ఆరుగాలం కష్టించి పం డిస్తున్న పంటకు కనీసం యూ రియాను కూడా అందించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు.మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ముందు చూపుతో పాలించి,రైతులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా 24 గం టల ఉచిత కరెంటు, సకాలంలో రైతు బంధు,ప్రమాదవశాత్తు రైతుకు ఏమైనా జరిగితే రైతు బీమా, పం టకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు భరోసాగా నిలి చారన్నా రు..కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి రాగానే రైతులు రోడ్డున పడ్డార న్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని రైతు రుణమాఫీ ఆరాకొరగా చేసి చేతులు దులుపు కున్నారని,సన్నాలకు బోనస్ ఇస్తా నన్నాని చెబుతూ, వర్షాకాలం పంటకు అందించలేదని రైతు బంధును ఎగనామం పెట్టారన్నా రు. కొందరు రైతులకు బోనస్ పడక ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.. స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని మాత్రమే రైతు బంధును అందజేశా రని,లేకపోతే ఆ కాలం పంటకు కూడా ఎగనా మం పెట్టేవాళ్లన్నారు.డోర్నకల్ ని యోజకవర్గం మరిపెడ మున్సిపా లిటీ కేంద్రంలో రైతులు యూరి యా కోసం ఎండలో నిలబడి సొ మ్మసిల్లిపోతున్నా యూరియా లభిం చడం లేదన్నారు. ఎండను, వాన ను సైతం చూడ కుండా రైతులు యూరియా కోసం ఇంకా పోరా టం చేస్తూనే ఉన్నారన్నారు. కాళ్ళ చెప్పులను, పట్టా పాస్ బుక్కులు లైన్ లో పెట్టి యూరియా తీసుకునే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు లకు కల్పించిందన్నారు.యువ నా యకులు డి.ఎస్ రవిచంద్ర, బీఆ ర్ఎస్ నాయకులు గుగులోత్ వేంక న్నా, గుగులోత్ రాంబాబు నాయ క్, తేజావత్ రవీందర్ పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు 500 మట్టి విగ్రహాలు పంపిణీ



**కోదాడ,ఆగస్టు 26(నినాదం):**
మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన నివాసంలో 500 మట్టి విగ్రహాలను పట్టణ ప్రజలకు పంపిణీ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలో మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు అన్ని జాగ్రత్తలు పాటించి పూజలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ టిపిరిశెట్టి రాజు కాజా గౌడ్, ఒంటి పులి రమా శ్రీనివాస్ ,ఎర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రావిళ్ళ కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్ ,నెమ్మాది దేవమణి ప్రకాష్ బాబు ,మేకపోతుల సత్యనారాయణ, గంధం పాండు ,ఆర్ వెంకటేశ్వరరావు , రమేష్, వెంకటేశ్వరరావు , నాగిరెడ్డి, విజయ, చామర్తి, బ్రహ్మం, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులు అన్ని రంగాల్లో ముందుండాలి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 26 (నినాదం)** గౌడ కులస్తులు అన్ని రంగాల్లో ముందుండాలని వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో కొత్తకోట మండల గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు విద్యా, రాజకీయ, సామాజిక రంగాల్లో ప్రముఖ పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌరవాధ్యక్షులు, మాజీ జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సలహాదారులు మాలపల్లి రామన్ గౌడ్, నరసింహ గౌడ్, మహదేవన్ గౌడ్ ల ఆధ్వర్యంలో మండల కమిటీని ఏర్పాటు చేశారు. కొత్తకోట మండల గౌడ సంఘం అధ్యక్షునిగా జి.కృష్ణయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా ఆనంద్ గౌడు, వెంకటయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నరసింహ గౌడ్, కోశాధికారిగా భాస్కర్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా గుంద్రాతి శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారులుగా రవీందర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జీవన్ గౌడ్, మధుసూదన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అక్కి రాఘవేందర్ గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా కే.నరేందర్ గౌడ్, నరేంద్ర గౌడ్, చిన్న అంపన్న గౌడ్, యువజన విభాగం యూత్ ప్రెసిడెంట్ గా పుల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా దిలీప్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామన్ గౌడ్, జాయింట్ సెక్రటరీగా మోహన్ గౌడ్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన మండల కమిటీకి జిల్లా కమిటీ తరపున నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.జిల్లా మీడియా కన్వీనర్ పురేందర్ గౌడ్,వనపర్తి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు బత్తుల వినోద్ గౌడ్, పెబ్బేరు మండలం గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మండల గౌడ సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, వనపర్తి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కాసింగౌడ్, శరత్ గౌడ్, తిరుపతి గౌడ్,శేఖర్ గౌడ్, రవీందర్ గౌడ్, నారాయణ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, రాములు గౌడ్, పరమేశ్ గౌడ్, పెద్ద అంపన్న గౌడ్, కృష్ణయ్య గౌడ్, రామచంద్రయ్య గౌడ్, నాగన్న గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు విస్మరించి రాజకీయ యాత్రలు



**నర్సంపేట, ఆగస్టు 26(నినాదం):**
రైతుల సమస్యలు విస్మరించి కాంగ్రెస్ పార్టీ రాజకీయ యాత్రలు చెందుతున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు. మార్కెట్ ధర కంటే అధిక ధరకు నానో యూరియా అమ్ముతూ రైతులను ఆర్థికంగా దోచుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో రైతులకు 1267 కోట్లు బోనస్, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 262 కోట్ల బోనస్ ఎగవేసి బోగస్ యాత్రలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే కాంగ్రెస్ పార్టీ హంగు,ఆర్భాటాలతో విజయ యాత్రలు చేస్తున్నదన్నారు.ప్రభుత్వం పేరుతో యాత్ర చేయడానికి భయం ఎందుకని, స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ రాజకీయ యాత్రలు చేస్తున్నారన్నారు.యూరియా కొరత పైన కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య ఉన్న లాలూ ఒప్పందం ఏంటని ప్రశ్నించారు.52 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా రైతుల కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రులను, ప్రధానమంత్రిని కానీ పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఎందుకు అడగడం లేదన్నారు.యూరియా జాతీయ సమస్య అయితే పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకునిగా ఉన్న రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదన్నారు.యూరియా కోసం క్యూలైన్లలో నిలబడిన రైతులను అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రులు బిజెపి పార్టీని, కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.క్యూలైన్లలో నిలబడే వేలమంది రైతులు నిజంగా బిఆర్ఎస్ పార్టీ రైతులే అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పార్టీకి డిపాజిట్లు కూడా రావన్నారు.

## రాజకీయ ఉనికి కోసమే పెద్ది ఆరాటం



**నర్సంపేట, ఆగస్టు 26(నినాదం)**
టిఆర్ఎస్ శాశ్వత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యూరియా పై చేసిన ధర్నా తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికేనని మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆరోపించారు. నెక్కొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిలబడి ఒక రైతు చనిపోతే అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సినిమా టాకీస్ లో క్యూ లైన్ లో నిలబడి చనిపోతే సినిమా వాళ్లు బాధ్యులు అవుతారా అని రైతులను హేళన చేసి మాట్లాడన్నారు. బిఆర్ఎస్ మంత్రి అట్టి విష యాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మర్చిపోయిన రైతులు మాత్రం మర్చిపో లేదన్నారు.బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గంలో తన ఉనికిని కోల్పోతున్నానని గ్రహించి ధర్నాలు చేస్తున్నాడన్నారు. రైతుల గురించి మాట్లాడడం తన ఉనికిని కాపాడు కోవడానికేనని, రైతులం దరికీ తెలిసిన విషయమే నన్నారు. యూరియా కొరత అనేది దేశమంతటా ఉన్నదన్నారు. బిజెపి, ఇతర రాష్ట్రాల్లో కూడా కొరత ఉన్న విషయం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి తెలవకపోవడం సిగ్గుచేట న్నారు. యూరియా ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే నని, మన రాష్ట్రంతో పాటు అన్ని రాష్ట్రాలకు అందించాలన్నారు. అది కూడా పెద్దికి తెలియకపోవడం విచారకరమ న్నారు. అభివృద్ధి గురించి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మీద ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎందుకంటే మీకు వచ్చిన సిడిఎఫ్ నిధులను కూడా ఖర్చు చేయని దద్దమ్మ సుదర్శన్ రెడ్డి అన్నారు. చంద్రుగొండ నుండి బంజరు పెల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించి పూర్తి చేసింది కనిపించడం లేదా అన్నారు. ఎమ్మెల్యే దొంతి పత్తిపాక నుండి సాయిడ్డపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించారన్నారు. గత పది సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వని మీరు ఈరోజు అన్ని గ్రామాల్లో ఇంది రమ్మ ఇల్లు కడుతుంటే జీర్ణించుకోలేక డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించడం సిగ్గుచేటన్నారు. పది సంవత్సరాల కాలం లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం దన్నారు. మీరు ఇలానే మాట్లాడితే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మిమ్మల్ని ప్రజలే ఉరికిస్తారని, తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను ప్రకాష్, మండల కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర బోయిన రమేష్, నెక్కొండ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, లైసెట్టి వినయ్, నెక్కొండ తండా కాంగ్రెస్ నాయకులు భానోత్ శ్రీకాంత్, చాగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

## యువత రావాలి మార్పు కావాలని బీజేపీ పార్టీలో చేరిక



**నర్సంపేట, ఆగస్టు 26(నినాదం):**
యువత రావాలి, మార్పు కావాలని పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రానా ప్రతాపరెడ్డి అన్నారు.ఖానాపురం మండలం కొడ్డిమాటు తండాకి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు భూక్యా రాజేందర్, భూక్యా చరణ్,భూక్యా వంశీ, భూక్యా రాహుల్,గుగులోత్ ప్రశాంత్, భూక్యా నవీన్,గుగులోత్ తరుణ్ గార్లు బూత్ అధ్యక్షులు గుగులోత్ సతీష్, గుగులోత్ వెంకన్న ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన రాణా సమక్షంలో బీజేపీ పార్టీలో చేరార.ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నార న్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులుగా చేసి రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానన్నారు.ఈ కార్యక్రమంలో మం డల ఉపాధ్యక్షులు కొడియాల యాకస్వా మి,మండల ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్, బానోత్ అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.


## మహిళల భద్రతకే ఉమెన్ బ్లూకోల్ట్

**- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రూపొందించిన ఉమెన్ బ్లూకోల్ట్‌ను ప్రారంభించడం జరిగిందని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమెన్ బ్లూ కోల్ట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు సిబ్బందికి వాహనాలను అందజేసి జెండా ఊపి స్కూటీ ర్యాలీకి ప్రారంబించారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్, కాటారం పోలీస్ స్టేషన్, షీ టీమ్స్ నుంచి ఎంపికైన మహిళా సిబ్బందికి స్కూటీలు కేటాయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ , భూపాలపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ సంపత్ రావు , కాటారం సబ్-డివిజన్ డీఎస్పీ సూర్యనారాయణ రావు , సిఐలు, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా తిరుపతి



**మహాముత్తారం, ఆగస్టు 26(నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా యామన్‌పల్లి గ్రామానికి చెందిన కలువచర్ల తిరుపతి ఎన్నికయ్యారు. మంగళవారం గ్రామంలో సంఘ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘ ఉపాధ్యక్షులుగా దరిపెల్లి రాజమౌళి, కల్వచర్ల నరేష్, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి దేవేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇస్తారి శంకర్, రమేష్ మండల నాయకులు కాసర్ల రాజ్ కుమార్, కుందారపు శంకర్, కల్యాచర్ల రాజు, మాజీ సర్పంచ్ జిల్లా నాయకులు, మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బులియన్ మర్చంట్ అధ్యక్షుడిగా విజయ్



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 26(నినాదం):**
సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీ లక్ష్మీ బాలాజీ జ్యువెలర్స్ అధినేత అంతటి విజయ్ కుమార్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మన్యం సింహాద్రి, కోశాధికారిగా బీ. మధుసూదన్ లను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ మాట్లాడుతూ జ్యువెలర్స్ యజమానులు, స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గోదావరిలో దూకి వ్యక్తి గల్లంతు



**మహాదేవపూర్ ఆగస్ట్ 26, ( నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన మండిగ బాపు (75)అనే వ్యక్తి మంగళవారం కాళేశ్వరంలోని అంత రాష్ట్ర వంతెన పైనుండి దూకి గల్లంతయిన సంఘటన చోటుచేసుకుంది. కాలేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని తస్సర్ కాలనీకి చెందిన బాపు మానసిక కారణాలవల్ల కాలేశ్వరంలోని అంతరాష్ట్ర వంతెన పై నుండి గోదావరి నదీ ప్రవాహంలో దూకడంతో గల్లంతయినట్లు తెలిపారు. నదీ ప్రవాహం ఎక్కువగా ఉండటంతో గల్లంతయిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## సమస్యల పరిష్కారంపై బీజేపీ ధర్నా



**చింతపల్లి, ఆగస్ట్ 26( నినాదం) :**
మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్ల సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల బిజెపి శాఖ అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమొరాండంను తాసిల్దార్ రమాకాంత్ శర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,జిల్లా కార్యదర్శి ఎరిగి శెట్టి అనిత, సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ, ఎర్ర వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, మోర వెంకటరమణ, నాళ్ల శివకుమార్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, నల్ల సైదులు, బొడ్డు మహేష్,కొడిదల శ్రీనివాస్, గజ్జ అభినవ్, పున్న భీమేష్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ధరఖాస్తుల స్వీకరణ

**చింతపల్లి, ఆగస్టు 26( నినాదం) :**
ండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలల లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం పి సి, బి పి సి, సి ఇ సి, గ్రూపులలో మిగిలి ఉన్న సీట్ల కోసం, స్పాట్ అడ్మిషన్స్ ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ అస్రా తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 28,,29 తేదీలలో ధరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అమ్తుల్ జమాల్ అస్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాల గూడ, (నినాదం) :** మట్టి విగ్రహా లను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం మిర్యాలగూడ శాసనస భ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమము ముఖ్యఅతిథిగా హాజరై హాజరయ్యారు. మాట్లాడుతూ పట్టణములో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా పట్టణ ప్రజలందరూ మట్టి గణ పతులను పూజించాలని తెలిపినారు.. మండపాల వద్ద ధ్వని కాలుష్యం లేకుండా చూడాలని, ప్రతి రోజు పారిశుద్ధ్యము వీధిదీపాలు నిర్వహణ చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించడం జరిగినదీ మరియు పట్టణ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులను నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుటకు సహకరించగలరని కోరినారు. వారి వెంటడి.ఎస్.పి రాజశేఖర్ రాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మేనేజర్,శానిటరీ ఇన్స్పెక్టర్ లు, పర్యావరణ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, మెప్మ సిబ్బంది, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల అవసరం మేరకే యూరియా ఇవ్వాలి

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 26 (నినాదం) :**
జిల్లాలో యూరియా కోసం వచ్చే రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని అదనంగా ఇవ్వడానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా నిల్వ ఎంత ఉంది? రైతులకు ఎంత మేర సరఫరా చేస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎకరానికి కేవలం ఒక బస్తా మాత్రమే ఇవ్వాలని, అది కూడా పట్టాదార్ పాస్ పుస్తకం తనిఖీ చేసిన తర్వాతే ఇవ్వాలని అదనంగా ఇస్తే చర్యలు తప్పవని సూచించారు. రైతులు ఎక్కువమంది వచ్చి లైన్లో ఉంటే వారికి మొదటిసారి ఎంత ఇచ్చారు అనే వివరాలను చెక్ చేయాలని సూచించారు. ఏఈవోలు దగ్గర ఉండి పర్యవేక్షించాలని సూచించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ పిఏసిఎస్ లో యూరియా నిల్వకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేశారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కురుమయ్య, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ



**మిర్యాలగూడ ఆగస్టు 26 (నినాదం):**
వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ను మిర్యాలగూడ డిఎస్పీ రాజ శేఖర్ రాజు తనిఖీ చేశారు. డిఎస్పీకి ఎస్సై లక్ష్మ య్య పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,సిబ్బంది పరేడ్, కిట్ బాక్స్, సిబ్బంది యొక్క స్మాల్ సర్వీస్ బుక్, స్టేషన్ రికార్డులు మరియు కేస్ ఫైళ్లను తనిఖీ చేసి విలువైన సూచనలు ఇచ్చారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని చెప్పి తెలిపారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. మద్యం సేవించి రోడ్లపైకి రాకూడదని ఎటువంటి మత్తు పదార్థాలను వినియోగించారాదని సూచించారు. ఎవరైనా పోలీసుల సూచనలను బ్రేక్ చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల బందోబస్తు విధి విధానాల గురించి మరియు పోలీస్ సిబ్బంది యొక్క ఆరోగ్య సంరక్షణ సమస్యల గురించి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ప్రసాద్, ఎస్సైలు లక్ష్మయ్య , లింగారెడ్డి, సైదులు ఏఎస్ఐ రాములు నాయక్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు,జానకి రాములు, మరియు కానిస్టేబుల్లు పాల్గొన్నారు

## మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

**ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు**

**మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్**



**కోదాడ,ఆగస్టు 26 (నినాదం):**
పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుని పూజిద్దామని మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. కోదాడ పట్టణంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ... వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుతూ నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.మట్టి గణపతినే పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన రంగు రంగుల గణపతి ప్రతిమలు, రసాయన రంగులతో చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని గుర్తుచేశారు. ఐక్యతతో పాటు భక్తిశ్రద్ధలతో నవరాత్రి వేడుకలను జరుపుకోవాలని అన్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నవరాత్రులు జరుపుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధికారులకు సూచించారని ,ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు.

### తాగునీటి సరఫరాపై

# కార్యాచరణ సిద్ధం చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పట్టణంలో చీకటి ప్రదేశం లేకుండా పటిష్ట చర్యలు**



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 26(నినాదం):**
పెద్దపల్లి పట్టణంలో ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో 30 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి రోజు జిల్లా కేంద్రంలో త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని,రోడ్డు పై నల్ల నీరు వృధాగా వదిలే వారికి నీటి కనెక్షన్ తీసివేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణంలో డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలని అన్నారు.రోడ్డుపై ఓపెన్ ట్రాన్స్ఫార్మర్ ఉండకుండా చూడాలని, థర్డ్ వైర్ సమస్య విద్యుత్ శాఖ తో సమన్వయం చేసుకుంటూ నివారించాలని అన్నారు.ప్రతి రోజు 100 శాతం ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని,రెండు నెలల్లో పూర్తి స్థాయిలో తడి చెత్త,పొడి చెత్త,వేరు వేరుగా సేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బహిరంగంగా రోడ్డు పై చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు.కాలువలలో, మెయిన్ రోడ్డు,బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో ప్రతి రోజు పట్టణంలో ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని,వినాయక మండపాల సమీపంలో పరిశుభ్రత పాటించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, ఏ.ఈ.సతీష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలకు డీజే నిషేధం

**వెల్లడించిన ఆర్డిఓ, ఎసిపి**



**మంథని ఆగస్టు 26 (నినాదం):**
గణపతి నవ రాత్రి ఉత్సవాలకు డీజే నిషేధించినట్లు మంథని ఆర్డీవో సురేష్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ లు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రుషికా ఫంక్షన్ హల్ లో మండప నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఏసిపి అన్నారు. మండపాల వద్ద పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేలా డీజేలు పెట్టవద్దని పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు మతాలకతీతంగా పాల్గొని ప్రశాంతంగా నిమజ్జనం అయ్యేలా భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీఐ రాజు, ఎస్సైలు రమేష్, నరేష్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### మట్టి వినాయక విగ్రహాలను వాడుదాం

# పర్యావరణకు చేయూతనిద్దాం

**ఫిజియోథెరపీ డాక్టర్ ఆరే సతీష్**

**గట్టే పల్లిలో మానస్ పటేల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ**





**సుల్తానాబాద్, ఆగస్ట్ 26(నినాదం):**
మట్టి వినాయక విగ్రహాలను వాడుదాం.. పర్యా వరణ పరిరక్షణకు చేయూత నిద్దామని ఫిజియో థెరపీ డాక్టర్ ఆరె సతీష్ గట్టేపల్లి ప్రజలకు, విద్యా ర్థులకు పిలుపు నిచ్చారు. మంగళవారం సుల్తానా బాద్ మండలం గట్టే పల్లి గ్రామంలోని జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల ఆవరణలో డాక్టర్ అరె సతీ ష్, వారి కుమారుడు మానస్ పటేల్ తో కలిసి ఉ చిత మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, సహజ రంగులతో తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను వాడి వాటిని ప్రోత్సహిం చాలని, పర్యావరణ పరిరక్షణ కోసం మన వంతు బాధ్యతగా చేయూతనందించాలని డాక్టర్ ఆరె సతీష్ ప్రజలకు సూచించారు. వినాయక చవితి పండగ విశిష్టతను కాపాడుటకు మనమందరం సమష్టి కృషి చేయాలని అన్నారు. గత పది సం వత్సరాల క్రితం మొదలైన మట్టి వినాయక విగ్రహా లను పంపిణీ, ఒక యజ్ఞంల సొంత ఖర్చులతో ప్రతి సంవత్సరం పంపిణీ కొనసాగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలు వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు వినాయక చవితి శు భాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి అన్నపూర్ణ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం విజేందర్ రెడ్డి, ఉ పాధ్యాయులు రవికుమార్, రవీంద్రావు, సమ్మి రెడ్డి, సత్యనారాయణ, రాజమల్లు, అను పమ, రమాదేవి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి

**మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య**

**చదువుకుందాం రండి**
**చదువు నేర్పుదాం పదండి**
**అనే నినాదంతో...**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 26(నినాదం):**
వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీ ర్చిదిద్దేందుకు కృషి చేయాలి అనిమండల విద్యా ధికారి ఆరేపల్లి రాజయ్య ప్రధానోపాధ్యాయులకు, వి వో ఓలకు సూచించారు.మంగళవారం సుల్తా నాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో నవభారత సాక్షరతఉల్లాస్ మం డల స్థాయి శిక్షణ ఒక్కరోజు కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈశిక్షణలో ప్రతీ గ్రామంలోని ప్రాథమి క, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు గ్రామవి.వో. ఏ.లు పాల్గొ న్నారు. ఈ శిక్షణ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధి కారి హాజరై, మాట్లాడుతూ, చదువుకూదాం-రం డి.. చదువు నేర్పుదాం పదండి నినాదంతో ముం దుకు సాగాలని అన్నారు. అలాగే వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్ర భుత్వం ఉల్లాస్ కార్య క్రమాన్ని అమలు చేసిందని, మండల స్థాయిలో సమిష్టి కృషిచేయాలని అన్నా రు . ఈ కార్యక్రమంలో గర్రెపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంవి. కవిత, డి.పి.ఎం.ఏ. రామకృష్ణ, ఏ.పి ఎం. ఏ కనకయ్య,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ గోల్ డి బల్బీర్ కౌర్, మండల ఆర్పీలు డి.శ్రీనివా సరావు, ఏ. కిషన్ సార్, సి. అర్ పి. జి రామచం ద్రం తదితరులు పాల్గొన్నారు.

### మట్టి గణపతులను పూజిద్దాం....

## పర్యావరణాన్ని రక్షిద్దాం

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**మున్సిపల్ కార్యాలయంలో మట్టి విగ్రహాల పంపిణీ**



**సుల్తానాబాద్, ఆగస్టు 26 (నినాదం):**
మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావర ణాన్ని రక్షిద్దాం అని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పట్టణ ప్రజలకు సూచించారు. మంగళవారం సుల్తానా బాద్ మున్సిపల్ కార్యాల య ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పు రపాలక సంఘం సుల్తానాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి విగ్రహాలను పట్టణ ప్రజలకు పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ప్రజలందరికి సకల శుభాలనిచ్చే విఘ్నేశ్వరు డికి మన పురాణాలు శాస్త్రాల ప్రకారం మట్టి విగ్ర హాలనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో పూజిం చాలని అన్నారు. అలాగే పర్యావరణ సమతుల్యా న్ని కాపాడాలని, ప్రతి కుటుంబం మట్టి వినాయక విగ్రహాలతో పూజ చేయాలని తెలిపారు. వినాయ క విగ్రహాలు పంపిణీ చేసి, పట్టణ ప్రజలకు వినా యక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు మే నేజర్ అలీముద్దీన్, ఏఈ రాజ్ కుమార్,మెప్మా సి ఓ స్వరూప, రాజు, బత్తిని కృష్ణ, రమేష్, మున్సి పల్ సిబ్బంది తో పాటు ఆర్పీలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలో ప్రతిభ చాటిన గురుకుల పాఠశాల విద్యార్థిని

**అభినందించిన ప్రిన్సిపల్ సిహెచ్ గిరిజ**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 26(నినాదం):**
ఎస్ జి ఎఫ్ మండల స్థాయి వాలీబాల్ క్రీడ పోటీ లలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యా ర్థినిలు తమ ప్రతిభను చాటి ప్రథమ స్థానం సాధిం చారు. సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్లో జరుగుతున్న ఎస్ జి ఎఫ్ మండల స్థాయి అండర్ 17 వాలీబాల్ క్రీడ పోటీలలో సుల్తానాబాద్ మండ లం గర్రెపల్లి గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షే మ పాఠశాల విద్యార్థినిలు క్రీడ నైపుణ్యంతో ప్రథ మ స్థానంలో గెలుపొందారు. ప్రథమ స్థానంలో గె లుపొందిన విద్యార్థినిలను పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ గిరిజ, వైస్ ప్రిన్సిపాల్ ఎం మంజుల, సృ జన, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, అం జలి తోపాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభి నందనలు తెలియజేశారు.

### పనుల్లో నిర్లక్ష్యంపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు లేఖ



**మంథని, ఆగస్టు 26 (నినాదం):**
మంథని మున్సిపల్ పరిధిలోని అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని మంథని బిజెపి పట్టణం మాజీ అధ్యక్షుడు, ఆర్టిఐ యాక్టివిస్ట్ ఎడ్ల సదాశివ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిహెచ్ఎంఈడికి మంగళవారం లేఖ రాశారు. మంథని మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులలో భాగంగా జరుగుతున్న అధికారులు కనీస నియమ నిబంధనలు పాటించడం లేదని, వారు ఉపయోగించే వాహనాల మూలంగా ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత వారిదే అని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యుత్ చౌర్యానికి కాంట్రాక్టర్లు పాల్పడుతున్నారని, ప్రభుత్వ నుండి సరైన అనుమతులు తీసుకోకుండా మట్టి రవాణా చేస్తున్నారని తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి



**మంథని ఆగస్టు 26 (నినాదం):**
మంథని గౌడ సంఘం అని చెప్పుకుంటున్న నాయకులు నాపై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని గంగపురికి చెందిన తాటి సమ్మయ్య గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను దొంగ లెటర్ ప్యాడ్ తయారుచేసి ఐడి కార్డులను తొలగించినట్లు ఆరోపణలు చేసిన గౌడ సంఘం నాయకులు వాటిని నిరూపించేందుకు వారి దగ్గర ఆధారాలు ఉంటే చూపించాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా తాము పాసుబుక్కులతో పాటు ఇతర బుక్కులను దాచిపెట్టినట్టు ఆధారాలు ఉంటే బయటపెట్టాలని వారు కోరారు. ఆధారాలు లేని మాటలు మాట్లాడి వ్యక్తులను ఇబ్బందులకు గురి చేయవద్దని వారు పేర్కొన్నారు సంఘానికి నష్టం కలిగే విధంగా చేసిన వారిపై ప్రశ్నిస్తే సంఘ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రకటనలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. మరోసారి తమపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు.

## జాతీయ గణాంకాల అధికారుల సర్వే



**మంథని ఆగస్టు 26 (నినాదం):**
కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణాంక కార్యాలయం కరీంనగర్ బృందం మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారాల ఆర్థిక పరిస్థితిని వాటి పనితీరును తెలుసుకోవడం జరిగిందని వారు తెలిపారు. అసంఘటిత సేవా రంగం, అసంఘటిత భవన నిర్మాణాలపై అయ్యే ఖర్చులు ఆదాయముల సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గణాంక శాఖ కార్యాలయం హెడ్ ఆఫ్ ఆఫీస్ కార్యాలయ అధిపతి శ్రీగోవర్ధన, శ్రీనివాసరావు, ఆకు బత్తిని శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, కొటం శ్రీకాంత్ , బట్టుపల్లి గ్రామ కార్యదర్శి శ్యాంప్రసాద్, బట్టుపల్లి కారోబార్ రమేష్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ జోలికి వెళ్లొద్దు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 26(నినాదం):**
విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లకుండా శ్రద్ధగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని నస్పూర్ ఎస్సై ఉపేందర్ రావు పేర్కొన్నారు. ర్యాగింగ్ పై సీసీసీలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ..ర్యాగింగ్ కు పాల్పడి కేసులో నమోదు అయితే మంచి భవిష్యత్తును కోల్పోతారని పేర్కొన్నారు. తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెదగాల న్నారు. ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి , డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

### 30న పూలాజీ బాబా

## జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్,ఆగస్టు 26 ( నినాదం):**
జిల్లాలో ఈ నెల 30న పూలాజీ బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి ఈ నెల 30వ తేదీన జిల్లాలోని జైనూర్ మండలం పట్నాపూర్ లో గల పూలాజీ బాబా సంస్థాన్ లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన పాట్నాపూర్ లో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ పూలాజీ బాబా జయంతి వేడుకలను అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. వేడుకలకు వచ్చే భక్తులకు, ప్రముఖులకు, వాహనాల పార్కింగ్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, వాహనాలు ఒకే వరుసలో వెళ్లే విధంగా పోలీస్ శాఖ అధికారులు రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని తెలిపారు. పార్కింగ్ స్థలంలో గుంతలు, రహదారులపై గుంతలు లేకుండా మొరం పోసి మరమ్మత్తు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని తెలిపారు. నిరంతర విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు అమర్చాలని, జాతరలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం, మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, ఆసిఫాబాద్, ఉట్నూర్, ఆదిలాబాద్ డిపోల నుండి ఆర్.టి.సి. బస్సులు నడిపేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతరలో భక్తులు అనారోగ్యానికి గురికాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందితో కూడిన వైద్య శిబిరాలు నిర్వహించి భక్తులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. భోజన వసతి వద్ద ఎలాంటి గందరగోళ పరిస్థితులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని, ప్రముఖుల కొరకు భారీ కేట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. జయంతి వేడుకలను అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులాజి బాబా తనయుడుఇంగళ్ళే కేశవ్ రావు జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్, సంస్థాన్ అధ్యక్షులు ఇంగ్లే కేశవరావు, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషరావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, మిషన్ భగీరథ ఈ ఈ సిద్ధిక్, ఆసిఫాబాద్ సి ఐ వరప్రసాద్, సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

### బాధితుల ఫిర్యాదులపై

## తక్షణమే స్పందించాలి

**గోదావరిఖని ఏసిపి ఎం రమేష్**




**మంథని ఆగస్టు 26( నినాదం):**
బాధితులు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అధికారులకు సూచించారు. మంగళవారం మంథని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. అనంతరం తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్, విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు తీసుకోవలసిన బాధ్యత అందరిపై ఉంది అని పేర్కొన్నారు. ఆయన వెంట మంథని ఎస్ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## అద్భుతం.. యువకుడికి కొత్త జీవితం ఇచ్చిన యశోద ఆసుపత్రి

**అరుదైన శస్త్ర చికిత్స**



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 26(నినాదం) :**
హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో క్లిష్టమైన సయాటిక్ నరాల శస్త్ర చికిత్స విజయవంతం అయ్యిందని అసిస్టెంట్ మేనేజర్ (మార్కెటింగ్) పాలకుర్తి నవీన్ కుమార్ తెలిపారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ కు చెందిన 24 ఏళ్ల శ్రీ పవన్ కుమార్ రోడ్డు ప్రమాదానికి గురైన పేషెంట్ తొమ్మిది నెలలుగా ఎటువంటి మెరుగుదల లేకుండా నిరంతరంగా వివిధ లక్షణాలతో బాధ పడుతూ ఉన్నాడు. తీవ్రమైన న్యూరోపతిక్ నొప్పి కారణంగా అతను కూర్చో లేకపోయాడు. మరియు కష్టంగా అడుగులు వేస్తూ నడవాల్సి వచ్చింది. ఇది అతని దైనందిన జీవితాన్ని గణనీయంగా ప్రభావితం చేసింది. పేషెంట్ కు నిరంతర నొప్పి, సంచలనం కోల్పోవడం, ఫుట్ డ్రాప్ మరియు టెండో ఆచిల్లెస్ స్నాయువు యొక్క తీవ్రమైన సంకోచంతో బాధ పడుతున్నాడు. సర్జరీ పూర్తయిన తర్వాత కొన్ని నెలలపాటు ఫిజియోథెరపీ అందించినప్పటికి అతని పరిస్థితి మెరుగుపడలేదు. క్షుణ్ణంగా పరీక్షలు చేసిన తర్వాత, ప్లాస్టిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్స విభాగం మార్చి 22, 2025న సంక్లిష్టమైన సయాటిక్ నరాల న్యూరోలిసిస్ మరియు టెండోఅచిల్లెస్ లెంగ్తే నింగ్ సర్జరీని నిర్వహించింది. శస్త్రచికిత్స సమయంలో, గత శస్త్రచికిత్స ఇంప్లాంట్ల చుట్టూ ఉన్న మచ్చ కణజాలంలో సయాటిక్ నరం చిక్కుకున్నట్లు వైద్యులు కనుగొన్నారు. నాడిని జాగ్రత్తగా విడుదల చేసి, న్యూరోలైసిస్ చేసి, వైద్యంను ప్రోత్సహించడానికి హైడ్రోకార్టిసోన్ ఇచ్చారు. అదనంగా, పాదం యొక్క డోర్సిఫ్లెక్షన్ను పునరుద్ధరించడా నికి టెండో అచిల్లెస్ స్నాయువు యొక్క ప్లాస్టి లెంగ్తెనింగ్ నిర్వహిం చబడింది. శస్త్రచికిత్స తర్వాత, రోగికి గణనీయంగా స్పర్శ తెలి యడం మరియు పాదాల పనితీరు మెరుగుపడింది. దీంతో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైనది. గత 30 సంవత్స రాల గా యశోద హాస్పిటల్ లు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నాలుగు బ్రాంచ్ లు(సికింద్రాబాద్, సోమాజిగూడ, మలక్ పేట్, హైటెక్ సిటీ) 4000 పడకలు కలిగి ఉన్న అద్భుతంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.

# ప్రజలకోసం ప్రభుత్వాన్ని నిలదీస్తాం

**అసలు ఓటుదొంగలు ఇందిరా కుటుంబమే**

**గృహ నిర్బంధంపై భగ్గుమన్న బిజెపి నేతలు**



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 26 (నినాదం):**
ఇందిరా కుటుంబమే ఈదేశంలో అసలు ఓటుదొంగలని,వారి నియంత పాలనలోనే పోలింగు బూతుల ఆక్రమణ,రిగ్గింగు జరిగాయని భారతీయ జనతా పార్టీ నేతలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రైతు సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తహశీల్దారుకు వినతిపత్రం సమర్పించడానికి వెళుతున్న బి.జె.పి నాయకులను మంగళవారం పోలీసు లు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్ర ిష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో గృహ నిర్బంధం చేశారు.ప్రభుత్వ నిర్బంధ చర్యలపై బి.జె.పి నేతలు భగ్గుమన్నారు.ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ మాజీ పార్లమెంటు కన్వీనర్ ఠాకూర్ రాంసింగ్ మాట్లాడుతూ,బిజెపి పేరువింటేనే కాంగ్రెస్ నాయకుల వెన్నులో వణుకుపుడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దెనెక్కేముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రోజుకో కొత్త నాటకాన్ని మొదలుపెడుతూ తెలంగాణా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, రైతుభరోసా ఎటుపోయాయని రాంసింగ్ ప్రశ్నించారు. రైతుల సంక్షేమమై ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని తేల్చిచెప్పారు.ఓట్ చోరీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు దొంగ ఓట్లతోనే సాధ్యమైందా అని నిలదీశారు. పసలేని ఆరోపణలు చేస్తూ ప్రజల్లో కాంగ్రెస్ నాయకులు చులకన అవుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఏమనుకుంటున్నారోనని చూసుకోకుండా నోటికివచ్చినట్లు మాట్లాడటం కాంగ్రెస్ నేతల అవివేకానికి నిదర్శనమని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రజాపోరాటాలు భాజాపాకు కొత్తకాదని,పోలీసుల నిర్బంధంతో తమను ఆపలేరని, భవిష్యత్తులో సైతం ప్రజలపక్షాన పోరాడడానికి కాషాయ సైనికులు సిద్దంగా ఉన్నారని రాంసింగ్ స్పష్టం చేశారు. ఆయనతో పాటు బి.జె.పి నాయకులు కడారి అశోక్ రావు,జంగ చక్రధరరెడ్డి,పల్లె సదానందం, ఎర్రోళ్ల సమ్మయ్య,ఎల్లంపల్లి శ్రీనివాసరావు, చిలివేరి ఓదెలు,మౌటం నర్సింగం, అక్కెపల్లి క్రాంతికుమార్, తూడి రవీందర్,ఎండి పహీం,కొమిరిశెట్టి రమేష్, సోడాబాబు,సతీష్,రేవెళ్లి సందీప్, బటేష్,తిరుపతి, లక్ష్మినారాయణ, పర్శ శంకర్,బండ కరుణాకర్, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీకాంత్, పయ్యావుల శ్రీనివాస్, సదానందం, కొమ్ము తిరుపతి,జిట్టి రాజు, వెంకటకృష్ణ, హర్ష తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి



**అల్వాల్, ఆగస్టు 26 (నినాదం న్యూస్):** సీజనల్ వ్యాధులను నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి వైద్యాధికాలకు సూచించారు. మంగళవారం అల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి, ల్యాబరేటరీ, లేబర్ గదిని, మందుల నిల్వలను, ఆసుపత్రికి సంబంధించిన పలు రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఇమ్యూనిజేషన్ ప్రక్రియను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నందున ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాల అందించేందుకుప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలాగే రోగులు అందిస్తున్న మందులను వాడేవిదంగా ఆశా వర్కర్లు ఎప్పటికప్పుడుపర్యవేక్షిస్తూ, వాటిపై అవగహన కల్పించాలని తెలిపారు. ఫీవర్ సర్వే నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకుంటూ, ఫీవర్ సర్వేను వేగవంతంగా నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని, ఆసుపత్రి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వైద్యాధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని కలెక్టర్ ఆదేశించారు. వివిధ విభాగాలకు చెందిన మందులను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకుంటూ కాలం చెల్లిన మందులను వినియోగించకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులతోపాటు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరి, డా. శైలజ, డిప్యూటి తహశీల్దార్ వృధ్వీ, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

### సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

### సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఆగస్టు 26(నినాదం):** ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ఎవరైనా సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రిల నిర్వాహకులకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.ఎన్.డి.టి చట్టం"పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర మార్గాలు, లిఫ్టులు ఉన్నచోట అదనపు మెట్ల మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. 10 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉంటే ఐసీసీ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రైవేటు అంబులెన్సులను వారి ఆసుపత్రుల్లోనే నిలుపుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిలిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ శాఖకు చెల్లించాల్సిన ఆస్తి పనులను విధిగా చెల్లించాలని అన్నారు. సిజేరియన్ కాన్పులలో కరీంనగర్ ముందుండడం బాధాకరమైన విషయమని అన్నారు. అనవసరంగా సిజేరియన్లు చేయకూడదని, సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీలకు ప్రయత్నించాలని సూచించారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి వెలుగు చూస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సాధారణ డెలివరీలలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 శాతం డెలివరీలు పెరిగాయని తెలిపారు. ప్రతినెలా ఆన్లైన్లో సమర్పించాల్సిన ఓపి, ఐపి తదితర నివేదికలను 5వ తేదీ లోపు సమర్పించాలని అన్నారు. అన్ని ప్రైవేట్ హాస్పత్రిలోనూ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభించే మందుల వివరాలు డిస్ప్లే చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్, ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు, వైద్యులు పాల్గొన్నారు.

# సైక్లింగ్ ర్యాలీకి గవర్నర్‌కు ఆహ్వానం



**హైదరాబాద్,(నినాదం):** జాతీయ క్రీడ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆగస్టు 31న ఆదివారం నిర్వహించే సైక్లింగ్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావలసిందిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్‌వర్మని తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవిలు విజ్ఞప్తి చేశారు. ఈరోజు రాజ్‌భవన్‌లో ఆయనను కలిసి, "ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమంలో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు గవర్నర్‌కు వివరించారు. ఆగస్టు 31న ఉదయం 7గంటలకు గచ్చిబౌలి స్టేడియం మెయిన్ గేట్ వద్ద ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. సానుకూలంగా స్పందించిన గవర్నర్ కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు.







# రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు : మంత్రి పొన్నం



**హుస్నాబాద్, ఆగస్టు 26 (నినాదం):** రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినా యక చవితి పర్వదినాన ప్రతి ఒక్కరి జీవి తంలో విఘ్నాలు తొలగి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రయత్నించారు. వినాయక ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు మండపాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ విషయంలో ప్రమా దాలు జరగకుండా భక్తులు జాగ్రత్తగా ఉం డాలని సూచించారు. నగరంలో వినాయక ఉత్సవాల నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకు సాగాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.

---

# నయా ట్రెండ్... వైష్ణవి బోటిక్స్..




## క్వాలిటీగా ఎంబ్రాయిడరీ వర్క్స్

### నగరాలకు ధీటుగా ఫ్యాబ్రిక్స్

శాస్త్ర సాంకేతిక నైపుణ్యం పెరుగుతున్న కొద్దీ ప్రస్తుత సమాజంలో రోజురోజుకు కొత్త ట్రెండ్స్ వస్తూ మహిళలను విశేషంగాఆకట్టుకుంటున్నాయి. ఏ ఇంటిలో ఏ శుభకార్యాలు జరిగిన దానికి తగిన విధంగా నూతన ఒరవడి సృష్టిస్తూ కొత్త కొత్త డిజైన్ల కోసం ఎదురుచూస్తూ ఉన్న అందరికీ అందుబాటు ధరలో ఉండే విధంగా నాణ్యమైన కళను అందిస్తూ వారి కలలను సాకారం చేస్తుంది వైష్ణవి బోటిక్స్. పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాల్లో వెలిసిన జమ్మికుంట పట్టణంలోని వైష్ణవి బోటిక్స్‌పై నినాదం అందిస్తున్న ప్రత్యేక కథనం.

– జమ్మికుంట, (నినాదం)






ధనిక పేద తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన ధరలతో కొత్త డిజైన్లతో మగ్గం వర్క్స్ తో పాటు ఎంబ్రాయిడరీ వర్క్స్ అందిస్తూ మహిళల అభిమానాన్ని దోచుకుంటుంది వైష్ణవి బోటిక్స్. సామాన్యమైన రైతు కుటుంబం నుండి వచ్చిన వైష్ణవిరెడ్డి జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ లోటస్ డయాగ్నస్టిక్స్ సెంటర్‌కు ఎదురుగా వైష్ణవి బోటిక్ షాపు నిర్వహించడంతోపాటు వీణవంక రోడ్డులో మరొక బ్రాంచ్ ఏర్పాటు చేసి మహిళలకు తక్కువ సమయంలోనే కొత్తరకమైన డిజైన్లు అందిస్తూ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో వైష్ణవిరెడ్డి 60 లక్షల రూపాయల వ్యయంతో అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేసి తనతోపాటు 20 మందికి ఉపాధిని కల్పించుట నేటి మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. నగరాలలో వేల కొద్ది రూపాయలను వెచ్చించి బ్లౌజులపై, చీరలపై డిజైన్లు వేసుకునేందుకు వెళ్తున్న తరుణంలో జమ్మికుంట పట్టణంలో కేవలం వందల రూపాయలలోనే అత్యుత్తమమైన డిజైన్లను అందిస్తూ మహిళల మనసులు దోచుకుంటుంది. అంతేకాకుండా చిన్నపిల్లలకు తోపాటు మహిళలకు నచ్చే విధంగా చీరలపై మగ్గం వర్క్స్ లేదా ఎంబ్రాయిడరీ వర్క్ చేసి తక్కువ ధరలకే అందించడం వైష్ణవి బోటిక్ యొక్క ప్రత్యేకత. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మగ్గం వర్క్ షాపులకు దీటుగా అత్యాధునికమైన మిషనులను ఏర్పాటు చేసి వాటితో అందమైన డిజైన్లను రూపొందించి వారి కళాతృష్ణను చాటుకుంటున్నారు వైష్ణవి బోటిక్ యజమాన్యం. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 300 రూపాయల నుండి మొదలుకొని 12 వేల రూపాయల విలువ చేసే వరకు ఎంబ్రాయిడరీ వర్క్‌తోపాటు చిన్నపిల్లలకు కావలసిన ఫ్రాక్స్ సైతం అందుబాటులో ఉన్నాయి.

### అందుబాటులో సేవలు..

**నిర్వాహకురాలు వైష్ణవి రెడ్డి.**

జమ్మికుంట పట్టణంలోని మహిళల తో పాటు గ్రామాలలోని ప్రజలకు అవసరమైన వివిధ రకాల మగ్గం వర్క్ తో పాటు డిజైన్స్ అందించేందుకు వైష్ణవి బోటిక్ అందుబాటులో ఉందని వైష్ణవి రెడ్డి తెలిపారు. సాధించాలనే పట్టుదల ఉంటే ఎంతటి కష్టంతో కూడిన పనినైనా ఇష్టపడి పని చేస్తే ఫలితాలు వస్తాయని తన భర్త హరిప్రసాద్ రెడ్డి సహకారంతో వ్యాపారాన్ని చేయడంతో పాటు నన్ను నమ్ముకున్న సిబ్బందికి అండగా ఉండేందుకు అతి తక్కువ ఖర్చుతో బోటిక్ సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వివిధ రకాల కలర్లు డిజైన్లతో కూడిన వస్త్రాలు తమ బోటిక్స్ లో లభిస్తాయని మహిళలు దుస్తుల కోసం పట్టణాలకు వెళ్లకుండా మా బోటిక్స్ ను ఒకసారి సందర్శించి నాణ్యమైన డిజైన్లను స్వంతం చేసుకోవాలని ఆమె కోరారు.





---

NINADAM CINEMA



# మిరాయ్ సినిమా మరో వారం వాయిదా

హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నా రు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.

# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్



అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నాన్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్లు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ-డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787